ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**శుక్రవారము, ఆగస్టు 29, 2008**

**ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 4**

**సర్వధారి నామ సంవత్సర శ్రావణ బ. 14.**

**FRIDAY, THE 29th AUGUST, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.4**

**7 BHADRA, 1930 SE**

* * * * *


శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## శుక్రవారము, ఆగస్టు 29, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశం :
   ఖమ్మం జిల్లాలోని పాలెం వాగు ప్రాజెక్టుకు పడిన గండి గురించి.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు.

5. ప్రకటన :
   శాసన సభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లుల గురించి.

6. లఘు చర్చ :
   పాఠశాల విద్య ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ చర్యల గురించి.
   (కొనసాగింపు)

7. అనుబంధము.

* * * * *

ఉ.**10.00am**

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్**

**2008, ఆగస్టు 29వ తేదీ, శుక్రవారం**

(సభ ఉదయం 10.00 గం.లకు సమావేశమయింది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం లో ఉన్నారు. )

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మేము ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. సర్పంచ్‌లు వారి సమస్యలను తెలియజేయడానికి నిన్న 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్.ఎల్.సి. గారితో కలసి అసెంబ్లీ వైపు వస్తుండగా, పోలీసులు విజృంభించి లాఠీఛార్జీ చేయడం జరిగింది. హోం మంత్రి గారిచే సంబంధిత విషయమై ఒక స్టేట్‌మెంట్ ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మత్స్యకారుల విషయమై మేము కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. కోస్టల్ కారిడార్స్ పైన ఇతర సమస్యలపైన చర్చించాలని అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇచ్చాము.

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్ :అధ్యక్షా, నిన్న మా సర్పంచులు వారి సమస్యలను తెలియజేసేందుకు ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

(అంతరాయం)

శ్రీ ఆర్. వెంకట్రామరెడ్డి : మా సర్పంచ్‌లు అంటారేమిటి. మా పార్టీ వారు కూడా ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : మీరు చొక్కాలు చింపుకొని ఏదో చేస్తు, పబ్లిసిటీ కోసం కార్యక్రమాలు చేసుకొని ఇక్కడ సభని స్టాల్ చేస్తే ఎట్లా ? నిన్న ముఖ్యమంత్రి గార్ని కలిశారు. మీరు మీ నాయకుడు వ్రాసిన 'మనసులోమాట' పుస్తకం ఒకసారి చదువుకోండి.

(మైక్ లేకుండా మాట్లాడారు)(అంతరాయం)

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్ :అధ్యక్షా, ముఖ్యమంత్రి గార్ని సభకు వచ్చి సమాధానం చెప్పమనండి. ముఖ్యమంత్రి గారేమి చేశారో సభకు వచ్చి సమాధానం చెప్పమనండి. మా బాధని ఇక్కడ ప్రస్తావించనీయండం లేదు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సార్ వారి (పొంగులేటి సుధాకరరెడ్డి ) రౌడీయిజం అరికడతారా?

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి నారాయణరావు, ముండ్ల వెంకట శివారెడ్డి, శ్రీమతి మసాల పద్మజ పోడియం దగ్గర నిలబడ్డారు.)

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రతి శాసనమండలి సభ్యునిపై 'రౌడీయిజం' చేస్తారా? ఏమిటండీ ఇది. ఆయన రౌడీయిజాన్ని అరికడతారా? లేదా? మమ్మల్ని రక్షిస్తారా ? లేదా. ఏ శాసనమండలి సభ్యునికి రక్షణ లేదు.

(అంతరాయం)

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఒక సభ్యుణ్ణి ఉద్ధేశించి 'రౌడీయిజం' అని అనరాదు కదా.

(అంతరాయం)

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి నారాయణరావు, ముండ్ల వెంకట శివారెడ్డి, శ్రీమతి మసాల పద్మజ పోడియం దగ్గర నుండి వారి వారి స్థానాలకు వెళ్లారు.)

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు 'కాంగ్రేస్‌పార్టీ తొత్తులా' ప్రవర్తిస్తున్నారు.

శ్రీ బి. మోహనరెడ్డి : నేను కూడా శాసనమండలి సభ్యుణ్ణి. మీరు కాంగ్రేస్‌పార్టీ తొత్తులా అంటారే మిటి?

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఇక్కడ శాసన మండలి సభ్యులెవరికి రక్షణ లేని విధంగా ఉంది. గౌరవ సభ్యులు రోజూ రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. నిన్న సీతారాములు మాట్లాడుతుంటే డేరోగెటరీగా మాట్లా డారు. నిన్న ఆయన బాధలు ఆయన చెప్పుకొంటున్నారు. మేము నేడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మేము చెప్పేది వినాలి. మేము మాట్లాడుతుంటే, వారు ఆ విధంగా ఇంటర్‌ఫియర్ కావడం సరైన విధానం కాదు. దేనికైనా పద్ధతి ఉంటుంది. అలా కాకుండా నేను ఏమి మాట్లాడినా నాపైన రన్నింగ్ కామెంటరీ చేస్తే ఎట్లా?

MR. CHAIRMAN: I already told Rajendra Babu that this question will come on First September. I have already told that.

శ్రీ దాడి వీరభద్రరావు : మాకు తగిన రక్షణ కల్పిస్తారా లేదా చెప్పండి. every time మీ ఛేంబర్‌కి గౌరవసభ్యులని పిలిపించి, వారితో మాట్లాడి తగిన రక్షణ మాకు కల్పించాలి. ఇక్కడ వారు ప్రతి పర్యాయం రన్నింగ్ కామెంట్‌రీ చేయడం, మమ్మల్ని బెదిరించే వ్యవహారం చేస్తున్నారు. రేపు మేము బయటకు వెళ్లిన తరు వాత ఏమి చేస్తారో తెలియదు.

MR.CHAIRMAN: I will talk to him.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు నా క్యారెక్టర్‌ని అశాసినేట్ చేశారు. మొత్తం సభలో, రాష్ట్ర మొత్తానికి wrong message పంపిస్తున్నారు. నా పైన ఎక్కడా ఒక్క కేసు కూడా లేదు. రాజేంద్ర ప్రసాద్‌కి ఉన్న మాదిరిగా పోలీసు స్టేషన్స్‌లో కేసులు లేవు. సెక్షన్ 420 కేసులు ఆయనపై ఉన్నాయి. I will prove all the cases. సొంత అక్క, బావలు కేసు పెట్టారు.

MR. CHAIRMAN : Nothing will go on record.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ తొత్తు అని వారు అన్నారు. దాన్ని రికార్డుల నుండి తీసి వేయాలి. నేను కాంగ్రేస్ పార్టీ సపోర్టర్‌ని. ఆ విధంగా మాట్లాడే హక్కు ఆయనకు లేదు. మీరు తొలగిస్తున్నట్లు చెప్పకపోతే నేను వెల్ లో వచ్చి కూర్చుంటాను.

ఉ.10.10

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్ : మోహన రెడ్డి గారూ , ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, కాంగ్రెసు పార్టీకి నేను సపోర్టరును. వారు కాంగ్రెసు తొత్తు అని అన్నారు. దానిని తీసి వేయాలి. లేకపోతే నేను ఒప్పుకోను. ఆ విధంగా మాట్లాడే హక్కు ఆయనకు లేదు. ఆయన మాట్లాడింది చాలా పొరపాటు. దానిని ఆయనను ఒప్పుకోమనండి. ఆయన అలా మాట్లాడ కూడదు.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: మోహన రెడ్డి గారూ , అందరూ ఏ పార్టీలో వున్నా, దే ఆర్ సపోర్టర్సు ఆఫ్ గవర్నమెంట్. మంచిదే , మీరు చెబుతున్నది నిజమే. (అంతరాయం) నో క్రాస్ డిస్కషన్.

### నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు- వాగ్రూప సమాధానాలు

### REGULARISATION OF SERVICES OF CRTs. IN ASHRAM SCHOOLS

**Qn.No.31(1590)**

**MR. CHAIRMAN : Question No. 1590 (31) is postponed at the request of the Member.**

### దీపం పథకం క్రింద గ్యాసు కనెక్షన్‌లు

**ప్రశ్న .32 . (1581)**

శ్రీ కసుకుల జనార్దన రెడ్డి: గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్యాసు కనెక్షన్లను వాస్తవంగా నిరుపేదలైన లబ్ధిదారులకు మంజూరు చేయకుండా, బహిరంగ మార్కెటులో విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతంలో దీపం పథకం కింద మంజూరు చేసిన గ్యాసు కనెక్షన్ల మొత్తం సంఖ్య ఎంత?

ఇ) అధికార్లు గ్యాసు కనెక్షన్ల కేటాయింపులో ప్రజా ప్రతినిధులకు ప్రమేయం కల్పించడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌ. ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి(శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి): అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియజేసేది ,

అ) లేదండీ.

ఆ) సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతంలో దీపం పథకం కింద 24,059 ఎల్పిజి కనెక్షన్లను మంజూరు చేయడమయింది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఇక్కడ ఆన్సర్‌లో 24 వేల కనెక్షన్సు దీపం పథకం కింద శాక్షన్ చేయడం జరిగిందని ఇచ్చారు. మంత్రి గారు అది వారి వద్ద సంఖ్య పొరపాటు పడ్డదో ఏమో తెలియదు నాకు తెలిసిన రైట్ ఇన్ఫర్మేషను అక్కడ 1700 కనెక్షన్సు మాత్రమే ఇచ్చారు ఒకటి.

రెండవది ఇప్పుడు రెండవ ప్రశ్నకు సమాధానం వారు ఇచ్చారు. కాని మా వద్ద ఈ కనెక్షన్సుకు సంబంధించి లిస్టు వున్నది. అందులో ఈ కనెక్షన్సు ఇచ్చిన దానికి సంబంధించి , ఇది శాంక్షను చేసిన దానికి సంబంధించి , లబ్ధిదారులకు సంబంధించి వివరాలు వున్నాయి. ఇది చాలా ఇంపార్టెంటు అంశం. ఇది మహిళలకు సంబంధించింది. ఇక్కడ కొన్ని సందర్భాలలో ఒకరి ఫొటోతో అప్లికేషన్ పెడితే ఆ ఫొటో తీసి ఇంకోరి ఫొటో పెట్టి వేరే వాళ్లకు ఇవ్వడం జరిగిందని మాకు సమాచారం రావడం జరిగింది. ఆ విధంగా వేరే వారికి యిచ్చింది వాస్తవమేనా? మా దగ్గర ఈ విధమైన కార్డు కూడా వుంది తమకు చూపిస్తాను.

మూడవది కనెక్షన్సు మంజూరు చేశామని ఏదైతే తమరు చెబుతున్నారో , మరి ఆ ఎలాట్‌మెంట్ అన్నది డైరెక్టుగా లబ్ధిదారులకు ఇస్తున్నారా? లేదా వేరే ఎవరైనా మధ్యవర్తుల ద్వారా ఇస్తున్నారా అన్నది మాకు తెలియాలి. ఎందుకంటే, నీళ్లు శాంక్షన్ చేసింది, లబ్ధిదారులు పొందింది సంఖ్య చాలా ఫరక్ వుంది. వందలపైన సంఖ్య వుంటే మా వద్ద 50 లేక 60 మంది లబ్ధిదారులకు మాత్రమే కనెక్షన్ వచ్చింది. దాని రికార్డు కూడా మా వద్ద వుంది.

మరో విషయం పేద ప్రజలకు ఈ దీపం పథకం కింద ఏదైతే కనెక్షను ఇస్తున్నారో దీనిని గురించి కూడా చూడాలి, దానికి కూడా డీలర్ల వద్దకు పోతే వారు రూ. 1700 డబ్బులు వసూలు చేస్తున్నారు. మరి డబ్బులు కట్టి తీసుకోవాలా, లేక ఉచితంగా తీసుకోవాలా? ప్రభుత్వం ఏ విధంగా చేస్తున్నది అన్న విషయాలు మాకు తెలియడం లేదు. కాబట్టి మీ ద్వారా సమాధానం కావాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కునుకుల జనార్ధన రెడ్డి గారు మాట్లాడుతూ, మధ్యవర్తులు అనే విషయం సభ దృష్టికి తీసుకు రావడం జరిగింది. అలాంటి మధ్యవర్తులు అనేటువంటి విధానం ఎక్కడా లేదు. డీలర్సు ఎవరు అయినా ఈ రూ. 1700 తీసుకుంటున్నారని, సభ్యులు ఎవరి దృష్టికి వచ్చినా , వారు దానిని నా దృష్టికి తీసుకు వచ్చినట్లైతే ఖచ్చితంగా అలాంటి వారి మీద కఠినమైన యాక్షను తీసుకోవడానికి మా డిపార్టుమెంటు సిద్ధంగా వుంది.

మరొక విషయం, గౌరవ సభ్యులందరికీ తెలియజేసేది, ఈ రాష్ట్రంలో 1999 లో మహిళలను దృష్టిలో పెట్టుకుని ఈ దీపం పథకం అనే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఈ పథకం ద్వారా 38 లక్షల 91 వేల 921 ఎల్‌పిజి కనెక్షన్సు మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకం కింద రూ. 312 కోట్ల మంజూరు చేయడం, విడుదల చేయడం జరిగింది. ఐఓసిఎల్‌కు రూ 112 కోట్లు, హెచ్‌పిసిఎల్ కు రూ. 128 కోట్లు, డిపిసికి రూ. 70 కోట్లు ఐపిపికి రూ. కోటీ 15 లక్షలు మంజూరు చేయడం జరిగింది. 1990-2004 సంవత్సరం వరకూ రూ.266 కోట్లు, తేది. 1-4-2000 వరకూ ఇప్పటి వరకూ రూ. 46 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 33 లక్షల 73 వేల 729 మందికి హెచ్‌పి కనెక్షన్సు ఆల్ రెడీ జారీ చేయడం జరిగింది. ఐఓసిలు 1223 లక్షలు, హెచ్‌పిసిలు 1374 లక్షలు ఇపిసిలు 765 లక్షలు కనెక్షన్సు మంజూరు చేయడం జరిగింది.

1990 నుంచి 13-03-2004 వరకూ 26 లక్షల 79 వేల 150 మందికి గ్యాసు కనెక్షను ఇవ్వడం జరిగింది. తేది 1-04-2004 నుంచి 6 లక్షల 94 వేల 574 ఎల్‌పిజి కనెక్షన్సు ఆల్‌రెడీ ఇవ్వడం జరిగింది. 2008-09 లో 35 వేల 740 ఎల్‌పిజి కనెక్షన్లు ఇవ్వడానికి, ఆయిల్ కంపెనీ వారితో మాట్లాడిన తర్వాత మరొక 75 వేలు వారు ఇవ్వడానికి సుముఖత వ్యక్త పరచారు. అంటే ఈ సంవత్సరం లక్ష చిల్లర కనెక్షన్సు ఇవ్వబడతాయి. ఇంకా ఐఓబిసిఎల్ వారు 17,261, హెచ్‌పిసిఎల్ 8,871, బిపిసిఎల్ 9,006 . 5 లక్షల 18 వేల దీపం కనెక్షన్సు జారీచేయవలసి వుంది. సంబంధిత ఆయిల్ కంపెనీలతో ఈ మధ్య ఒక ప్రత్యేక మైన సమావేశంలో చర్చ చేయడం జరిగింది. త్వరలోనే ఫేజ్‌డ్ మేనర్‌తో ఇవన్నీ రిలీజ్ చేయడానికి వారంగీకరించారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ గ్యాస్ డీలర్సు చాలా అక్రమాలకు పాల్పడవచ్చు. ఇటువంటి డీలర్సుపై ప్రభుత్వానికి ఏమైనా అజమాయిషీ ఉందా? ఉంటే ఇటువంటి డీలర్సు ఎంత మంది మీద చర్య తీసుకున్నారు? ఆ విషయాన్ని తమరి ద్వారా అడుగుతున్నాను. ఇక్కడ దీపం కనెక్షన్సు ప్రభుత్వ పరంగా వస్తున్నాయి, ఎదో వెనుకా ముందూ ఇస్తున్నారు. ప్రెయివేటు వారు ఎవరైనా దరఖాస్తు చేస్తే వారికి ఇచ్చేటువంటి విధివిధానాలు ఏమిటి? సీనియారిటీ మీద అడిగితే కూడా ఒక్కొక్కరికి నాలుగు నెలలు, ఐదు నెలలు అయినా డీలర్సు ఇవ్వడం లేదు. అసలు అడిగిన వారిని లెక్క చేయడం లేదు. నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఈ అంశాన్ని క్లియర్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డాక్టర్ శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, గ్యాసు సిలిండర్సు బ్లాక్ మార్కెట్‌లో బాగా అమ్ముతున్నారు. మరి దీనిని నిరోధించడానికి , నివారించడానికి ప్రభుత్వ పరమైన చర్యలు ఏమైనా తీసుకున్నారా? తీసుకుంటే ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? తెలుప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి: అధ్యక్షా, గ్యాస్ బుకింగ్ అన్నది 21 రోజులకు ఒకసారి అని అందరికీ తెలిసిన విషయమే. కాని డ్వాక్రా గ్రూప్ మహిళలకు కాలపరిమితి ఏదో పెంచారని అది ఎక్కువ అయిందని మా దృష్టికి వచ్చింది. దేనివల్ల, ఒక వేళ వాళ్లకు కూడా ఈ 21 రోజులకే బుక్ చేసుకునే అవకాశం ఇచ్చే దాని గురించి మంత్రి గారు ఆలోచిస్తారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

మరొక విషయం అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఈ గ్యాస్ నిమిత్తం రూ. 50 పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం వారు దానిని తగ్గించే విషయం ఆలోచించారు. అయితే, అంతకంటే ముందు ఈ 50 రూపాయలు కట్టిన వారికి దానిని తిరిగి వెనుకకు ఇచ్చే ప్రపోసల్ ఏదయినా వుందాని మీ ద్వారా అడుగుతున్నాను. ఆ విషయమై మంత్రి గారి దృష్టికి వచ్చిందా అని తమ ద్వారా వారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని నేను అడుగుతున్నాను. వారు చెప్పిన సమాధానం నాకు అర్థం కాలేదు. వారు ఏదైతే కనెక్షన్సు మంజూరు చేశామంటున్నారో దానిలో అవకతవకలు జరిగాయి. కాదని మంత్రి గారు చెబుతున్నారు. శ్రీమతి స్వరూప రాణి, వైఫ్ ఆఫ్ గోవింద రాజులు , ఇందిరమ్మ నగర్, సీరియల్ నెంబర్ 191 లిస్టు నెంబరు 3, మాదగ్గర లిస్టు కూడా వుంది. ఆ విధంగా ఒక 10 కనెక్షన్సు ఒక దగ్గర వున్నాయి. ఇదీ కాకుండా ఈ స్కీం మహిళలకు ఏదైతే చేస్తున్నారో, అది కరెక్టు అయిన ఇన్ఫర్మేషన్ మాకు దొరకడం లేదు. ఇది గవర్నమెంటు ఫ్రీగా ఇస్తున్నదా? లేక మనం కొనుక్కోవడమా అన్నది తెలియడం లేదు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఖాళీ గ్యాస్ ఫిలింగ్‌కు డబ్బులు ఇవ్వాలి. దీపం పథకం కింద మొత్తం ఇవి అన్నీ ప్రభుత్వం ఫ్రీ గా ఇస్తున్నదని వారు అంటున్నారు.

ఉ.10.20

కాని మంత్రిగారు చెప్పిన ప్రకారంగా, లిస్ట్ ఇచ్చిన ప్రకారంగా ఏమి లేదు. దానికి దీనికి పొంతన లేదు. ఆ ప్రకారంగా వారు ఒక్కసారి చూసుకుంటే, ఈ లిస్ట్ వారికి కూడా నేను ఇస్తాను. ప్రభుత్వం అదే లిస్ట్ మాకు ఇచ్చింది. మేము దాని మీదనే మాట్లాడుతున్నాము. అయినా, ఈ స్కీము ప్రక్క దారి పట్టి, ఇన్ని ఆవకతవకలు జరుగుతున్నాయి. ఫ్రీగా ఇస్తున్నారు గనుక దానికి సమాచారం కరెక్ట్‌గా ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట క్రిష్ణారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కె.జనార్ధన్ రెడ్డి గారు ప్రశ్న వేసినప్పుడే ఎంతో వినమ్రతతో వివరణాత్మకంగా, విపులంగా సమాధానం చెప్పాను. అయినా కూడా సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములుగారు అడిగిన దానికి సమాధానంగా, ఈరోజు రాష్ట్రం నలుమూలలా తరచుగా ఇన్స్‌పెక్షన్సు జిల్లాలలో చేస్తున్నాము. శ్రీకాకుళం జిల్లాలో 168, విజయనగరం జిల్లాలో 235, విశాఖపట్నం జిల్లాలో 512, తూర్పు గోదావరి జిల్లాలో 351, పశ్చిమ గోదావరి జిల్లాలో 124, క్రిష్ణా జిల్లాలో 1,096, గుంటూరు జిల్లా అంటే నా సొంత జిల్లాలో 380, నెల్లూరు జిల్లాలో 327, కర్నూలు జిల్లాలో 23, అనంతపురం జిల్లాలో 22, కడప జిల్లాలో 412, చిత్తూరు జిల్లాలో 680, రంగారెడ్డి జిల్లాలో 230, హైదరాబాద్ సిటీలో 937, మెదక్ జిల్లాలో 179, మహబూబ్ నగర్ జిల్లాలో 151, నల్గొండ జిల్లాలో 473, వరంగల్ జిల్లాలో 25, ఖమ్మం జిల్లాలో 136, కరీంనగర్ జిల్లాలో 290, ఆదిలాబాద్ జిల్లాలో 564, వెరసి 7,315 ఇన్స్‌పెక్షన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా మొత్తం కేసులు 6,533 బుక్ చేయడం జరిగింది. రీఫిల్సు 16,357 సీజర్ చేయడం జరిగింది. Value of the Property రూ.65,67,163. Persons Convicted ఇప్పటివరకు ఏమి జరగలేదు. ఇది జరిగిన వాస్తవం.

మిస్టర్ ఛైర్మన్ః Guidelines for Selection గురించి సభ్యులు శ్రీ చేరుపల్లి శీతారాములు గారు, శ్రీమతి పుల్లా పద్మావతి గారు అడిగారు. దాని గురించి చెప్పండి.

SRI KASU KRISHNA REDDY: The deposit amount is fixed at Rs.1,400/- for each connection which is free. With regard to release of Gas connections, the beneficiary has to bear the expenditure towards Stove, Rubber Tube and other expenditure. The Cost of Stove depending upon the ISI Mark Single burner or double burner of her choice Rs.30 towards rubber tube of ISI Mark and Rs.20 towards administrative charges of the dealer and cost of the Gas installed at the time of taking the Gas connection, and also for refilling the Gas, whenever Gas is exhausted. This is the situation.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఇది ఎవరూ కూడా పాటించడం లేదు, ఎవరూ ఇవ్వడం లేదు.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డిః ఈ గైడ్‌లైన్స్‌ను పాటించని డీలర్లు ఎవరైనా ఉంటే, అలాంటి వారి పేర్లు మాకు ఇవ్వండి. కచ్చితంగా వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అస్పష్టంగా కాకుండా, స్పష్టంగా ఫలానా డీలరు, ఫలానా ప్రాంతంలో, ఫలానా జిల్లాలో అని మా దృష్టికి తీసుకు రండి కచ్చితంగా వారి మీద చర్యలు తీసుకుంటాం. ఏమైనప్పటికీ, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని, మళ్లా జాయింట్ కలెక్టర్లకు తగిన సూచనలిచ్చి కఠినంగా వారి మీద చర్యలు తీసుకోమని ఆదేశాలిస్తాం.

శ్రీ కె.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, కనెక్షన్ ఇచ్చేముందు ఒక ప్రొఫార్మా లాగా ఇచ్చి, మీకు ఇవన్నీ వర్తిస్తాయంటే - ఆ పేద ప్రజలు చదుకోనివాళ్లు, స్లమ్ ఏరియాలలో ఉంటారు, వారికి ఏమీ తెలియదు. మధ్యవర్తి చెబితే వారి

మాటమీద డీలర్ దగ్గరకు పోయి, ఆ డీలర్ ఎంతంటే అంత ఇస్తారు. కారణం, వారికి గ్యాస్ వచ్చేది కష్టంగా ఉంది కాబట్టి. ఈ మధ్య గౌరవ ఎమ్మెల్సీలు కూడా అంటున్నారు, మాకు కూడా గ్యాస్ కనెక్షన్ ఇంతవరకు రాలేదని. కాని దాని జోలికి నేను పోను. నేను ఒక్కటే చెబుతున్నాను అధ్యక్షా, చదువురాని పేద ప్రజలు చాలా మంది మురికివాడలలో ఉన్నారు. మనం వాళ్లకు దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నాము. గనుక మనం ఒక ఉత్తరం ద్వారా వాళ్లకు ఒక ప్రొఫార్మా ఇచ్చినట్లయితే, వాళ్లకు మేలు చేసిన వాళ్లం అవుతామని తమరి ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః జనార్ధన్ రెడ్డి గారు మీరు మంచి సూచన లిచ్చారు.

**పంజాగుట్ట ప్రభుత్వోన్నత పాఠశాలకు వసతి**

ప్రశ్న నెం. (33) 1823
శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి,

గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పంజాగుట్ట వద్ద నిమ్స్‌ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఖాళీ చేయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఏదైనా ప్రత్యామ్నాయ వసతిని కల్పించారా?
ఇ) లేనట్లయితే, ఆ పిల్లలు మధ్యలో పాఠశాల మానివేయకుండా ఉండడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ సి.దామోదర రాజనరసింహా )

అ) అవునండీ. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు క్రింద నిమ్స్ విస్తరణ కోసం ఎర్రమంజిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు ఎర్రమంజిల్ కాలనీలోని అన్ని ప్రభుత్వ క్వార్టర్లను నిమ్స్‌కు ప్రభుత్వం కేటాయించింది. ఎర్రమంజిల్ కాలనీలోని నిమ్స్‌కు ఆనుకొని ఈ పాఠశాల ఉంది.
ఆ) ఈ పాఠశాల ప్రస్తుతం అదే ఆవరణలో కొనసాగుతున్నది. ప్రభుత్వ ఎస్టేటు శాఖ అదే ప్రాంతంలో పాఠశాల కోసం దాదాపు 1500 చదరపు గజాల ప్రత్యామ్నాయ స్థలాన్ని సమకూర్చడానికి అంగీకరించింది. అక్కడ పాఠశాల కొత్త భవనాన్ని నిర్మించడమవుతుంది.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాల పిడబ్లుడి బిల్డింగ్‌లోనే ఉంది. హాస్పటల్ కోసమని చెప్పి, పాఠశాలను మూసివేసి ఖాళీ చేయమని చెప్పడం అనేది, విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి రాకుండానే జరిగిందని మాకున్న అభిప్రాయం. అది విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి ముందుగానే వచ్చిందా? వచ్చివుంటే ఇప్పుడు ఈ ప్రశ్న ఉత్పన్నమయ్యేది కాదని ఒక అభిప్రాయం. రెండవది, విద్యాశాఖ మంత్రిగారు హైదరాబాద్‌లో ఉన్న పాఠశాలలను గురించి, అధికారుల నుండి సరైన సమాచారం తీసుకున్నారా? అని మంత్రిగారిని నేను

ప్రశ్నిస్తున్నాను. రెండవది, పత్రికలలో వచ్చిన దానిని తమరి దృష్టికి తెస్తున్నానని అనుకోవద్దు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ, టీచర్లు తక్కువ. దీని గురించి మంత్రిగారు ఏమి నిర్ణయం తీసుకున్నారో, గతములో అనేక పర్యాయములు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అట్లాగే రాజీవ్ గాంధీ నగర్‌లో ఉన్న పాఠశాలకు వాటర్ సప్లై కోసం బోర్ ఉంది. ఆ బోర్‌ని పాఠశాలకు వాడుకోకుండా స్మశానానికి వాడుకునేదానికి పర్మిషన్ ఇచ్చారు. అట్లాగే, ఎల్‌బి నగర్‌లో ఉన్న స్కూల్‌కి డోర్స్ లేకపోవడం వలన, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నారు. దయచేసి విద్యాశాఖ మంత్రి గారు వీటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచాలనే సంకల్పంతోటి, విద్యాశాఖ మంత్రిగారు ప్రత్యేకంగా ఎమ్మెల్సీలతోటి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో పాఠశాలలకు కావలసిన నీరు మరుగుదొడ్ల సౌకర్యాలను మెరుగుపరచాలని, వారే స్పష్టంగా అధికారులను ఆదేశించారు. ఆదేశించి నాలుగు మాసాలు గడిచినా, ఇంతవరకూ.. ఒక్కటి కూడా అమలుకాలేదు. ప్రత్యేకంగా, ముఖ్యమంత్రిగారి నివాసానికి మూడు అడుగుల దూరంలో ఉన్న పంజాగుట్ట పాఠశాలను రోడ్డు వైడెనింగ్ విషయంలో మొత్తం పాఠశాలను పగలగొట్టారు. ఆ పాఠశాలలో 400 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ పాఠశాలను నేను కూడా సందర్శించాను. ఆ పాఠశాలలో మూత్రశాలకు సంబంధించి డ్రైనేజీ కూలి పోవడం వలన, మొత్తం పాఠశాల దుర్గంధంతో ఉంది. ఆ పాఠశాలను మంత్రిగారు కూడా ఒకసారి సందర్శించాలి. ఆ పరిస్థితులలో పిల్లలు ఏవిధంగా చదువుకోగలరు? రెండు షిఫ్టులలో స్కూలు నడుస్తుంది. ప్రైమరీ స్కూళ్లలో ఉండే విద్యార్థులైతే, అసలు తరగతి గదులలో కూర్చునే ప్రసక్తే లేదు. ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నీటి వసతి లేక పోవడం వల్ల, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాబట్టి, పాఠశాల స్థితిగతులు మెరుగుపరచడానికి గతంలో మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇప్పటికైనా మీరు మరొకమారు సమావేశం ఏర్పాటు చేసి, తప్పనిసరిగా పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచాలని కోరుతున్నాను . ఇప్పటికీ హైదరాబాద్ నగరంలో ఎవరికీ కూడా ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం లేదు. మన పిల్లలను మనం ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం లేదు. గనుక తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.దామోదర రాజనరసింహ: అధ్యక్షా, ప్రశ్న ఎర్రమంజిల్ కాలనీలో ఉన్న స్కూల్‌కి సంబంధించింది. ఆ స్కూల్‌ను షిఫ్ట్ చేస్తామా? లేదా? షిఫ్ట్ చేస్తే ఆల్టర్‌నేట్ సైట్ ఉన్నదా? స్కూల్ బిల్డింగ్ ఉన్నదా? అన్నది ప్రశ్న. కాని తరువాత జంటనగరాలు, రాజీవ్ నగర్, ఎల్‌బి నగర్, బోరు, మౌలిక సౌకర్యాలు, మరుగు దొడ్లు ఇవన్నీ కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు.

ఉ . 10.30

గౌరవ సభ్యులు సుబ్బారెడ్డి గారు, సుధాకర్ రెడ్డి గారు వారి యొక్క ఆవేదన అర్థం చేసుకుంటున్నాను . మరుగు దొడ్ల నిర్మాణమే కాని, త్రాగు నీటి వ్యవస్థనే కాని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. కొద్ది కొద్దిగా చర్యలు తీసుకున్నాం గాని సంపూర్ణంగా చర్యలు తీసుకోలేదు, చర్యలు తీసుకోవాలి . దానికి సంబంధించి ఇంకొక సమావేశం ఏర్పాటు చేస్తాను .

ఇకపోతే పంజాగుట్టలో ఉన్న స్కూల్స్‌కు సంబంధించి గౌరవ సభ్యులు తెలియజేశారు, దానికి సంబంధించి కూడా తగు చర్యలు తీసుకుంటాం . ఇక టీచర్స్ ఉన్నారు పిల్లల సంఖ్య లేదు, పిల్లల సంఖ్య ఉన్నా టీచర్లు లేరు అనే అంశాన్ని సుబ్బారెడ్డి గారు సభ దృష్టికి తీసుకు వచ్చారు. గతంలో జంట నగరాలకు సంబంధించి ప్రక్షాళన చేశాం . ఎక్కడెక్కడైతే అర కిలో మీటరు, కిలో మీటరు లేదా మ్యాగ్జిమం రెండు కిలో మీటర్ల పరిధిలో యు.పి స్కూల్సే కాని ఆరు ఏడు తరగతి స్కూల్సే కాని విలీనం చేస్తూ హైస్కూల్స్‌కు shift చేస్తూ ఒక నిర్ణయం తీసుకోబడింది . ఇంకెక్కడైనా పొరపాట్లు ఉన్నా, లోటు ఉన్నా గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మా ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు . వారిని అడిగిందేమిటంటే ఎక్కువ మంది పిల్లలు, తక్కువ మంది టీచర్లు, తక్కువ మంది పిల్లలు ఎక్కువ మంది టీచర్లు దీని మీద ప్రభుత్వమే రేషనలైజేషన్ ఉత్తర్వులు ఇచ్చారు . టీచర్ల రేషనలైజేషన్ అడుగుతున్నానే తప్ప పాఠశాలను shift చేయమనేది అయితే ఇంకొక aspectలో వస్తాను . మీరు ఇచ్చినటువంటి సక్సెస్ పాఠశాల సందర్భంగా ఆరు ఏడు తరగతులను మెర్జ్ చేయడం, స్కూల్ బిల్డింగు లేని పరిస్థితులలో పక్క స్కూళ్లలో కలపడం అది వేరే విషయం . నేను particular గా టీచర్స్ విషయంగా పిల్లలు ఉన్నచోటికి తగినంత మంది ఉపాధ్యాయులను తీసుకుపోవడానికి rationalisation aspect లో మీరు చర్యలు ఏమైనా చేపడుతున్నారా?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను పంజాగుట్ట పాఠశాలలో టీచర్లు పది గంటల నుంచి ఆరు గంటల వరకు ఉంటారు . వారికి డ్రైనేజీ విషయంలో డ్రైనేజీ లైన్ కట్ చేయడం వల్ల డ్రైనేజీ నీరు స్టాగ్‌నేట్ కావడం వల్ల దుర్వాసన వెలువడుతుంది, దానివల్ల అక్కడ పని చేస్తున్న టీచర్లు కాని విద్యార్థులు కాని చాలా అవస్థలకు గురి అవుతున్నారు. కాలనీ వాసులకేమో డ్రైనేజీ ఉంటుంది మరి పాఠశాలకు మాత్రం డ్రైనేజీ ఉండకపోవడం అనేది ఎట్లా? కాబట్టి దాని గురించి బాగు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? నేను ఇది వరకే హైదరాబాదు మంత్రి అయిన ముఖేష్ గౌడు గారికి దీని మీద ప్రాతినిధ్యం ఇచ్చాను . మునిసిపల్ అధికారులను పిలిపించండి, టాయిలెట్స్ నిర్మాణం జరిపించండి, నీటి సౌకర్యం కూడా కల్పించమని కోరాను . టీచర్లందరూ ఆవేదన పొందుతున్నారు, పిల్లలందరు కూడా బజారున పడుతున్నారు . ఆడపిల్లలు ఎక్కడికో వెళ్లి toilet చేయాలనేది వాళ్లు నిలదీస్తున్నారు . నువ్వు శాసన పరిషత్ సభ్యునిగా ఎన్నికయ్యావు, ఏం చేస్తున్నారు సార్ అని మమ్మల్ని నిలదీస్తే దానికి సమాధానమే లేదు . కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను కనీసం temporary గానైనా టాయిలెట్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదా లేదా అన్నది స్పష్టం చేయవలసిందిగా విజ్ఞప్తి .

శ్రీ దామోదర్ సి.రాజనరసింహః అధ్యక్షా, గతంలో పోయిన సంవత్సరం కూడా గౌరవ సభ్యులందరికీ తెలుసు, ఈ రంగంలో సుబ్బారెడ్డి గారు, సుధాకర్ రెడ్డిగారు నిష్ణాతులు, స్కూల్స్‌లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి, ఏయే ఇబ్బందులు ఉన్నాయి ముఖ్యంగా మౌలిక సదుపాయాల గురించి చాలా ఇబ్బందులు ఉన్నాయి కాని గతంలో పోయిన సంవత్సరం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, జంట నగరాలకు సంబంధించి టాయిలెట్స్ మెయింటెనెన్సు సువిధకు ఇవ్వడం జరిగింది . ప్రత్యేకంగా పంజాగుట్ట స్కూల్‌కు సంబంధించి వచ్చే పదిహేను రోజులలో డ్రైనేజీ వ్యవస్థనే కాని త్రాగునీటి వ్యవస్థనే కాని ఇవన్నీ కూడా ఏర్పాటు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఇక సుబ్బారెడ్డిగారు rationalisation గురించి చెప్పారు అది ఏమిటంటే పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంది, టీచర్ల కొరత ఉంది అన్నారు, ఇది వాస్తవమైన విషయమే, ఎక్కడా తప్పించుకునే

అవకాశం లేదు . టీచర్ల కొరత ఉన్నది దానికి సంబంధించి త్వరలోనే D.S.C పిలుస్తున్నాం అధ్యక్షా. D.S.C ని పిలిచిన తర్వాత ఎక్కడైతే పోస్టులు సాంక్షన్ ఉన్నాయో లేదా అవసరం ఉన్నాయో, లేదా సాంక్షన్ కావాలో ఇవన్ని కూడా పరిశీలించి భర్తీ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

**వారంట్లను అమలు చేయుట**

ప్రశ్న నెం . 34 (1542) శ్రీ కందుల లక్ష్మి దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో వేలాది వారెంట్ల అమలు పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, జిల్లా వారీగా పెండింగులో వున్న వారెంట్ల సంఖ్య ఎంత?
ఇ) ఆ వారెంట్లను వెంటనే అమలు పరిచేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌ. హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి )

అ ) అవునండీ
ఆ ) జిల్లా వారీ వివరాలను దిగువ పేర్కొనడమయింది

2008, జులై వరకు ఎన్‌బిడబ్ల్యుఎస్ అమలు పెండింగు

| వరుస సంఖ్య | జిల్లా | |
|---|---|---|
| 1 | హైదరాబాదు నగరం | 2307 |
| 2 | సైబరాబాదు | 1149 |
| 3 | రంగారెడ్డి | 355 |
| 4 | మహబూబ్‌నగర్ | 1032 |
| 5 | నల్గొండ | 423 |
| 6 | నిజామాబాద్ | 726 |
| 7 | మెదక్ | 378 |
| 8 | వరంగల్ | 296 |
| 9 | ఖమ్మం | 569 |
| 10 | కరీంనగర్ | 5518 |
| 11 | ఆదిలాబాద్ | 2061 |
| 12 | కర్నూలు | 430 |

| | | |
|---|---|---|
| 13 | కడప | 405 |
| 14 | అనంతపురం | 703 |
| 15 | చిత్తూరు | 433 |
| 16 | గుంటూరు | 824 |
| 17 | నెల్లూరు | 490 |
| 18 | ప్రకాశం | 649 |
| 19 | పశ్చిమగోదావరి | 693 |
| 20 | తూర్పుగోదావరి | 1060 |
| 21 | కృష్ణా | 158 |
| 22 | విజయవాడ నగరం | 744 |
| 23 | విశాఖ నగరం | 460 |
| 24 | విశాఖ రూరల్ | 102 |
| 25 | విజయనగరం | 208 |
| 26 | శ్రీకాకుళం | 248 |
| 27 | ఆర్.పి. విజయవాడ | 101 |
| 28 | ఆర్.పి. గుంతకల్ | 24 |
| 29 | ఆర్ . పి . సికిందరాబాదు | 53 |
| | | 22,599 |

ఇ ) 1. వారెంట్లను తక్షణమే అమలు పరచవలసిందిగా పర్యవేక్షక అధికారులందరినీ ప్రత్యేకంగా ఆదేశిరడమయింది . ఇందుకోసం, రాష్ట్రానికి అడిషనల్ డి.జి.పి., సిఐడి పర్యవేక్షక అధికారిగా ఉన్నారు .

2. పెండింగులో వున్న వారెంట్ల అమలు కోసం పోలీసు స్టేషను స్థాయిలో, డివిజను స్థాయిలో, జిల్లా/ కమిషనరేటు స్థాయిలో స్పెషల్ పార్టీలను ఏర్పాటు చేయడమయింది .
3. యూనిట్ అధికార్లందరితో నెలవారీ నేర విషయాలపై సమావేశాలలో వారెంట్ల అమలు విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమయింది .
4. సంచలన, దీర్ఘకాలంపాటు పెండింగులో వున్న వారెంట్ల గురించి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం చేయడమయింది . సిఆర్‌పిసిలోని 82, 83 విభాగాల క్రింద అధికార ప్రకటనను జారీ చేయడం ద్వారా వాటిపై ప్రొసీడింగులను కూడా ప్రారంబంచడమయింది .
5. పోలీసులు కృషి చేస్తున్నప్పటికీ వారెంట్లు దీర్ఘకాలంపాటు అమలు కానపుడు పూచీ దార్లపై న్యాయపరమైన చర్య ప్రారంబంచడమయింది .
6. సి ఐఎస్ (క్రిమినల్ ఇంటెలిజెన్స్ సిస్టం ) అని పిలిచే ఒక వెబ్ ఆధార అప్లికేషనును ఇపుడు ప్రచారం చేయడమయింది . పోలీసు స్టేషను స్థాయిలో అందుబాటులో వున్న ఇంటర్నెట్‌లో సుమారు 40,000 మంది నేరస్థుల వివరాలను ఉంచడమయింది .

   అంతర్ పోలీసు స్టేషను, అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర వారెంట్ల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం కోసం ఈ నేరస్థులపై పెండింగులో వున్న వారెంట్లను ఇంటర్నెట్‌లో చేర్చడానికి కృషి చేయడం జరుగుతున్నది .

ఈ విధంగా ఇప్పుడు నేను మీకు తెలియజేసిన విదంగా వారెంట్లు అమలు చేయడానికి డిపార్టుమెంటు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ కందుల లక్ష్మి దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, హోం శాఖామాత్యుల వారు వివరణ ఇచ్చినప్పటికి కూడా వారు చెప్పిన అంశాలన్ని కూడా కేవలం సిద్దాంత పరంగానే కనబడుతున్నాయే తప్ప క్షేత్ర స్థాయిలోకి వచ్చే సరికి అవేమీ అమలు జరుగని విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్షా . ముఖ్యంగా ఎవరైతే స్టేషన్ బెయిల్ తీసుకుని బయటికి వెల్తారో వారి దగ్గర నుంచి సరైనటువంటి వివరాలు తీసుకోకుండా వారిని పంపించేయడం వల్ల వారు యధేచ్చగా సమాజంలో తిరుగుతూ అకృత్యాలకు పాల్పడుతున్న సంఘటన వాస్తవం అధ్యక్షా . అదే విధంగా మొత్తం కేసులలో వారెంట్లు జారీ చేసినవి ఇవ్వాళ 25,000 లకు పైబడి ఉన్నాయి. ఇందులో చాలా మంది the nexus between the police and the local anti social elements is the main reason behind this అనేటటువంటి మాట కూడా బయట బాగా వినబడుతుంది . వీటిపై మనం స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోకపోయినట్లైతే వీళ్లందరు కూడా బయట ల్యాండ్ సెటిల్‌మెంట్లు ఇంకా ఇతరత్రా సెటిల్‌మెంట్లు చేస్తూ వాళ్ల మీద వారెంట్లు ఉన్నప్పటికి కూడా యధేచ్చగా వాళ్ల అకృత్యాలన్ని కూడా కొనసాగించేటటువంటి అవకాశం కనబడుతుంది, కాబట్టి దీని మీద ప్రత్యేకమైన కార్యక్రమం చేపట్టాలని తమరి ద్వారా విన్నవించుకుంటున్నాను అధ్యక్షా .

శ్రీ టి.వి.జి.క్రిష్ణారెడ్డిః అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గార్కి తెలియజేసుకునే విషయం ఏమిటంటే జామిందార్ల మీద చర్యలు తీసుకోవచ్చు, వారెంట్లు ఇచ్చినప్పుడు వాళ్లను బెయిల్ మీద పంపించేటప్పుడే జామిందార్ల యొక్క హామీతోనే వాళ్లను పంపిస్తారు . ఇప్పటి వరకు ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు? (2) జామిందార్లు వారెంట్లు ఇష్యూ అయిన వాళ్లు, పోలీసు వాళ్లు they are hand in glove అనేది అంతటా వినబడుతున్నటువంటి విషయం వాస్తవమేనా? ఆ విషయం వాస్తవం కాకపోయినట్లైతే పోలీసు వారికి వారెంట్లను అమలు చేయడం అనేది సాధ్యమైనటువంటి పనా? సుసాధ్యమైనటువంటి పనా? అసాధ్యమైన పని ఏం కాదు. రోజూ వాళ్లు టెలికాన్ఫరెన్సు ద్వారానో వీడియో కాన్ఫరెన్సు ద్వారానో అన్నింటి గురించి మాట్లాడుకుంటారు . మరి ఈ విషయం ఎందుకు చర్చకు రావడం లేదు . ఈ సంఖ్య ఎన్ని రోజులలో తగ్గుతుందో మంత్రిగారు చెప్పగలరా?

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, మొత్తం 22,599 వారెంట్లు పెండింగులో ఉన్నాయని చెప్పారు . ఇందులో ఒక కరీంనగర్ జిల్లాలోనే 5,518 ఉన్నాయి . 5,518 అంటే నేరాల యొక్క స్వభావం మేం అనుకునేది ఏమిటంటే సాధారణంగా ఉద్యమాలు చేసే కేసులు, కరడు గట్టిన నేరస్థులకు సంబంధించిన కేసులు అన్నీ ఇందులోనే మిలితమై ఉన్నాయి . అసలు ఏ స్వభావం కలిగినవి ఎన్ని ఉన్నాయి? సాధారణంగా పేదవాళ్లకు సంబంధించినవి చిన్న చిన్న వారెంట్లన్నీ పోలీసులు పట్టుకొస్తారు, దానికి ఏం ఇబ్బంది లేదు . అసలు దొరకని వాళ్లు, వారెంట్లు సబ్‌మిట్ చేయకుండా ఉండే కేసులన్ని పలుకుబడి కలిగినవారు, గట్టి నేరస్థులు అదే విధంగా అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనేవాళ్లు ఇట్లాంటి వారే తప్పించుకుని తిరుగుతున్నారు అధ్యక్షా .

ఉ. 10.40

ఈ మధ్యన పత్రికల్లో వచ్చిన వార్తలను, ఫోటోలను చూశాం. పెద్ద, పెద్ద నేరాలు చేసినటువంటి వారు డి.జి.పి., ఐ.జి.ల దగ్గర కూర్చొని మాట్లాడుతున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చేదాక పట్టుకునే పరిస్థితి లేదు.

భూకబ్జాదారులు గాని, నేరస్తులు గాని ఇతర నేర ప్రవృత్తి కల్గినటువంటివారు. ఇట్లాంటి వాళ్ల విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది, ఇన్ని వేల కేసులు పెండింగ్‌లో వుండడానికి గల కారణాలేమిటి? నేర స్వభావాన్ని కూడా చెప్పినట్లయితే ప్రజలకు అర్థమవడానికి అవకాశం వుంటుంది. మొదట మాకర్థమైతే,మేము ప్రజలకు చెప్పగలం. ఈ విషయాలపై కూడా మంత్రిగారు వివరణ ఇవ్వవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, నేరాలు పెరగడానికి కారణం టి.వి. ఛానల్స్‌లో వస్తున్నటువంటి కొన్ని క్రైమ్ స్టోరీలు అని చెప్పి కొంత ముద్దాయిలు ఇటీవల కొన్ని పత్రికల్లో స్టేట్‌మెంట్లు కూడా ఇచ్చారు. పోలీసుల సమక్షంలోనే వాళ్లు పత్రికా ప్రకటనలు చేయడం జరిగింది. గతంలో కూడా రెండు, మూడు సార్లు దీన్ని చర్చించి హోం మంత్రిగారితో సభలో మాట్లాడడం కూడా జరిగింది. అన్ని ఛానల్స్‌లో కూడా ప్రతి రోజు క్రైమ్ స్టోరీస్ వస్తున్నాయి . జరిగినటువంటి కథనాలనే వారు చూపుతున్నారు . ఇది వాస్తవం కాదు అని చెబుతూనే వాస్తవ కథలనే వేరేవిగా మనుషులను పెట్టి వారిని మరింత ఎగ్జాజరేట్ చేసి, చిత్రీకరించి ప్రజలను భయభ్రాంతులను చేసేలాగా, తరువాత నేర ప్రవృత్తిని యువకుల్లో కల్గించేవిధంగా స్టోరీస్ చూపడం జరుగుతుంది. దీనిపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నటువంటి విషయాన్ని గతంలో మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ ఛానల్స్‌పై పిలిపించి చట్టపరంగా చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. దానిపై వారు ఏ విధమైనటువంటి చర్య తీసుకున్నారు? ఇంతవరకు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఆ ఛానల్స్‌పై నిషేధం విధిస్తారా? నిషేధించకపోయినట్లయితే మాత్రం సరైనటువంటి వాతావరణం రాష్ట్రంలో ఏర్పడే పరిస్థితి వుండదు. వినోదం కోసం ఏర్పాటుచేయబడినటువంటి టి.వి. ఛానల్స్‌లో ఈ విధమైన నేరప్రవృత్తిని అలవాటు చేసేటటువంటి స్టోరీస్‌ను చూపించేటటువంటిది intentionalగా చేసే దుర్మార్గమైన చర్య. క్రైమ్స్‌ను పెంచే చర్య అది. కాబట్టి దానిని అరికట్టడానికి మంత్రి గారు ఏమి చర్య తీసుకుంటారో తెలియజేయవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరూ అడిగినటువంటి విషయాలకు సంబంధించినటువంటి జవాబు. రాష్ట్రంలో నేర సంబంధంతో కూడి నమోదైన కేసులను తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేసిందనడానికి ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. 2006 సంవత్సరంలో 38,000 వారెంట్లు పెండింగులో వుండేవి. అటువంటివి ఈరోజు 2,500లకు తగ్గినాయంటే, ఇది డిపార్టుమెంటు చేస్తున్నటువంటి కృషి ఫలితమని చెప్పి సభ్యులు గమనించవల్సిందిగా నేను కోరుతున్నాను. అంతేగాకుండా ఈ జాప్యానికి కారణాలతో పాటు, వీటిని అమలు చేయాల్సినటువంటి అవసరాన్ని గురించి గౌరవ సభ్యులు తెలియజేసినారు. అందుకోసమే ఈ విషయాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా సి.ఐ.డి.లో ఒక అడిషనల్ డి.జి.ని పర్యవేక్షకాధికారిగా నియమించి ప్రతి నెల మానిటరింగ్ చేస్తూ వారెంట్లు వారందరికి అందేటట్లుగా తెలియజేయడానికి ఏర్పాటు జరుగుతుంది. అదే విధంగా పూచీదారుల పైన చర్య తీసుకోవాలని నా జవాబులోనే వుంది అంటే ఈ సూరిటీస్ వాళ్లపైన చర్య తీసుకోవాలని చెప్పి already డిపార్టుమెంటు ఆదేశాలు జారీ చేసింది. అందుకు అనుగుణంగా ఎంత మంది పైన చర్యలు చేపట్టిందనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులు అడిగారు. ఆ సమాచారం immediateగా చెప్పడానికి నా వద్ద దానికి సంబంధించినటువంటి వివరాలు లేవు. ఆ తరువాత కరీంనగర్ జిల్లాలో ఎక్కువ కేసులు నమోదైనటువంటి విషయం మీకు తెలియపరచినటువంటి దాంట్లో వున్నాయి. అందులో సుమారు 5,500 కేసులకు గాను, 3,600 కేసులు ఆ ప్రాంతంలో అంతకు ముందు అజ్ఞాతంలో వుండి, మావోయిస్ట్ ఉద్యమంలో వున్న వారిపై నమోదైన కేసులని, ఆ స్వభావం గల కేసులే ఎక్కువగా వున్నాయని తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఇదే తరహా కేసులు ఆదిలాబాద్ జిల్లాలోనూ నమోదైనాయి. ఇంక హైదరాబాద్

మరియు సైబరాబాద్‌ల విషయానికొస్తే ఒక కోటి కేసుల దాకా నమోదైనాయనేది మీ అందరికి తెలిసిన విషయమే. ముఖ్యంగా చిరునామాలు సరిగ్గాలేవనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులు తెలియజేసినారు. అది వాస్తవమే. కేసు నమోదు సమయంలో ఇచ్చిన చిరునామాలో నేరం చేసిన వ్యక్తులు దొరకకపోవడం కూడా అందుకు కారణమౌతుంది. అందుకని వారందజేసినటువంటి చిరునామాలో అప్పటికి అక్కడ వుండి, తదుపరి వుండకపోవడం జరుగుతుంది. అందులో mostly, accident cases వున్నాయి. అంతర్ రాష్ట్రాల నుండి రవాణా సౌకర్యం వున్నటువంటి స్థలాల్లో లారీలు, బస్సుల వల్ల జరిగే ప్రమాదాలకు గురైనప్పుడు నమోదైన కేసుల విషయంలో అటువంటప్పుడు డ్రైవర్స్ వద్ద వున్నటువంటి డ్రైవింగ్ లైసెన్సులో వున్న చిరునామా ఆధారంగా కేసులను నమోదు చేయడం జరుగుతోంది. దాని తరువాత విచారణకు ఆ అడ్రస్సుకు వెళ్లిన సమయంలో వ్యక్తి దొరకనటువంటి పరిస్థితి. అయినప్పటికి కూడా చాలా pursue చేస్తున్నాం. pursue చేస్తున్న కారణంగానే 38,000కేసులున్న సంఖ్యను 22,000కు తగ్గించేందుకు కృషి జరిగింది. దీంతో పాటు ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం కూడా ఒక ఆదేశం ప్రభుత్వానికి జారీ చేసింది. వారెంట్సును సక్రమంగా అమలు చేసి కోర్టుముందు నేరస్తులను తీసుకురావాలని ఆదేశించింది. హైకోర్టు కూడా ప్రతి నెల, రెండు నెలలకొకసారి మానిటరింగ్ చేస్తుంది. అందుకనే ప్రభుత్వం సంఖ్యను తగ్గించడంతో పాటు మీరందరు ఆందోళన చెందినట్లుగా లేక మీరందరూ సూచించినట్లుగా వారెంట్లను సక్రమంగా అమలు చేయడానికి కృషిచేయడం జరుగుతుంది. కానీ గౌరవ సభ్యులు ఒకరు డిపార్టుమెంటులోని కొంత మంది అధికారులు వారితో కుమ్మక్కైనట్టుగా మాట్లాడారు. అది వాస్తవం కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, గాలిలో కాల్పులు కాల్చినటువంటి ఒక ప్రజా ప్రతినిది, డి.జి.పి. దగ్గర కూర్చొన్నాడని సాక్షి దినపత్రికలో వచ్చింది. దానిపైన ఏమైనా చర్య తీసుకున్నారా చెప్పవల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానా రెడ్డి: సభ్యులు చెప్పే విషయం వాస్తవం కాదు. కానీ అటువంటి కుమ్మక్కు అనేటటువంటిది ఏ అధికారి వల్లనైనా జరిగితే, మీవద్ద వున్న సమాచారాన్ని నాకిచ్చినట్లయితే నేను వెంటనే అతనిపైన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సాక్షి దినపత్రికలో వచ్చింది సార్.

శ్రీ కె.జానా రెడ్డి: దినపత్రికల్లో చాలా కథనాలు వస్తుంటాయి. అధ్యక్షా, గౌరవ సభ్యులకు మీ ద్వారా నేను తెలియపర్చడమే కాకుండా, అడ్వకేటుగా మీరు కూడా తెలియజేయండి. నేరస్తుడు కూడా జడ్జి ముందుకు వచ్చి అతని వాదనను, అతని యొక్క బాధలను గురించి వినిపించడానికి అవకాశం వుందా లేదా ఒక సారి గౌరవ సభ్యులకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ ఆ వ్యక్తి punishmentకు అర్హుడైతే, తప్పని సరిగా చర్య గైకొనబడుతుంది. కానీ ఎవరైనా తగువు పెట్టుకున్నటువంటి వ్యక్తి యూనిట్ ఆఫీసర్ దగ్గరకు నేను పొరపాటు చేయలేదనో, ఆ సమయంలో అక్కడ లేననో లేక నా పరిస్థితి ఈ విధంగా ఉందని చెప్పుకోవడంలో ఏమి అభ్యంతరం లేదు. ఇది cognizable అవునా, కాదా, వెంటనే అరెస్టు చేయాలా, లేదా అనేటటువంటిది యూనిట్ ఆఫీసర్ నిర్ణయించుకోవల్సి వుంటుంది అదే విధంగా చర్య తీసుకోవాల్సినటువంటి పరిస్థితి అతనికి వుంటుంది. He has to take a decision for arrest., whether it is a fact or not. అందుచేత ఏది ఏమైనప్పటికి తప్పని సరిగా చర్య తీసుకుంటారని చెప్పి తెలియజేస్తూ, అదే విధంగా గౌరవ

సభ్యులు నేర ప్రవృత్తిని కల్గించే విధంగా ఇటు టి.వి. ఛానల్స్‌లో, పత్రికల్లో వస్తున్న కథనాలపై డిపార్టుమెంటు చర్య తీసుకోవాలని కోరారు. అందుకు చట్టం వున్నది. ఆ చట్ట పరిధిలో కలెక్టరుతో పాటు మరియు ఇతర అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది. గతంలో కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు నేను అధికారులకు చర్య తీసుకోవడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే టి.వి. ఛానల్స్‌ను వెంటనే రద్దు చేసే అధికారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా లేదా అనే విషయాన్ని ఆలోచించాల్సి వుంటుంది. ఏది ఏమైనా వారెంట్లు సక్రమంగా అమలుచేసే విషయంలో ప్రభుత్వం తప్పని సరిగా చర్యలు తీసుకుంటుంది. ఇందులో ఏదైనా లోపం అధికారుల వలన జరిగినట్లయితే చర్య తీసుకుంటుంది. గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను దృష్టిలో పెట్టుకుని తప్పని సరిగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.50

## కేంద్ర జౌళి శాఖ సిఫారసులు

ప్రశ్న నెం.35(1407)

శ్రీ చేరుపల్లి సీతారాములు:

గౌరవనీయులైన గనులు, భూగర్భ, చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కేంద్ర జౌళి శాఖ చేసిన సిఫారసులను అమలుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;
ఆ) నూలు, అద్దకాలు, కెమికల్స్‌పై సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;
ఇ) చేనేతకారులకు సరఫరా చేయడానికి నూలు బ్యాంకులను ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

### గనులు, భూగర్భ, చేనేత, జౌళి శాఖ మంత్రి ( శ్రీమతి పి. సబిత)

అ) ఆ శాఖకు సిఫారసు లేవీ అందనందున, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఆ) అవునండీ
ఇ) ఎన్‌హెచ్‌డిసి నుండి గాని లేదా ఆప్కోకు చెందిన ప్రస్తుతం ఉన్న నూలు డిపోల నుండి గాని సంఘాలు నూలును కొనుగోలు చేసుకోవచ్చును. కావున, ప్రత్యేకంగా నూలు బ్యాంకులను ఏర్పాటు చేసే అవసరం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : కేంద్ర ప్రభుత్వం నుంచి సిఫారసులు మాకు ఏమీ లేవని మంత్రి గారు సమాధానం చెబుతున్నారు అధ్యక్షా. నేను ఒక విషయం చెబుతున్నాను. చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్‌షెడ్ స్కీము ఒకటి సెంట్రల్ గవర్నమెంటు ప్రవేశపెట్టింది. ఒక చేనేత కార్మికుడికి రూ.40 వేలు ఇవ్వాలని. ఈ ప్రభుత్వం ఆ డబ్బులను ఇందిరమ్మ స్కీముకు జమ చేసి, ఇప్పుడు as it is గా రూ.25 వేలకు ఇల్లిచ్చేస్తాము. చేనేత కార్మికులకు అదనంగా ఇవ్వము అంటున్నారు. మరి ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమా కాదా మంత్రి గారు సమాధానం చెప్పాలి. అదే విధంగా ఈ మిల్లులు హాంక్‌యార్న్ ఇవ్వాలి.

అది కేంద్ర ప్రభుత్వ నిబంధన. కాని మిల్లులు హాంక్‌యార్న్ ఇవ్వడం లేదు. చేనేత వారికి ఆ నూలు దొర కడం లేదు. నూలు, రంగులు, కెమికల్సు ధర విపరీతంగా పెరిగిపోయింది. ఇదివరకు ఈ ప్రభుత్వమే 76 నెం. జీవో ఇష్యూ చేసింది. రంగులు, నూలు, రసాయనాల పైన 20% సబ్సిడీ ఇస్తామని ఒక జీవో ఇచ్చారు. ఆ జీవో కూడా అమలు జరిగే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు జరగవు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు జరగవు. ఎన్‌హెచ్‌డిసి అని నూలు డిపోలకు సంబంధించింది ఉంది. దానిలో నూలు దొరకడం లేదు. మొదలు డబ్బు కడితే రెండు మూడు నెలలకు నూలు ఇస్తున్నారు. అసలు నూలే లేని, సరుకులే లేని దుకాణాలు పెట్టారు. దీని వల్ల చేనేత కార్మికులకు ఏం ప్రయోజనం కలుగుతుంది?

ఇంకొకటి ఏమిటంటే, ఇప్పుడు ఇస్తున్న చేనేతకు సంబంధించిన అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్కీమ్సే. రాష్ట్ర ప్రభుత్వం యాడింగ్ అంతే. ఇన్సూరెన్సు స్కీమ్సు గాని, లేదా వేరే స్కీమ్సు గాని, ఎన్‌హెచ్‌డిసి స్కీము గాని. ఏ స్కీము అయినా లింక్ ఎత్తేసి, పొత్తు కలిపినట్లు 20 పైసలో, 30 పైసలో కలపడం, దానిని అమలు చేయకుండా ఉండటం. ఇది కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అతిక్రమించడం కాదా? స్పష్టంగా చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 1080 కోఆపరేటివ్ సొసైటీస్ పని చేస్తున్నాయి. సొసైటీలు వెయ్యికి పైగా ఉన్నప్పటికీ వాటిలో యాక్టివ్‌గా ట్రాన్సాక్షన్ చేస్తున్నవి 200 లేక 300 కంటే ఎక్కువ ఉండవు. వాటిల్లో కూడా మెంబర్సుతో ప్రాక్టికల్‌గా సంబంధాలు పెట్టుకుని చేసేవి 25-30 కంటే ఎక్కువ ఉండవు. Out of 1100 ఇవి మాత్రమే ఈ రాష్ట్రంలో సక్రమంగా పని చేస్తున్నాయి. ఆప్కో ద్వారా, ఎన్‌హెచ్‌డిసిల ద్వారా లోన్సు ఇవ్వడం జరుగుతోంది. కేవలం సొసైటీలకు మాత్రమే ఈ అవ కాశం కల్పించబడుతోంది. ఆర్డినరీ ప్రజలకు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల ద్వారా మనం అనేక రుణాలు మంజూరు చేస్తున్నాం. అనేకమంది చేనేత కార్మికులు క్రెడిట్ కార్డుల ద్వారా, బ్యాంకుల ద్వారా లబ్ధి పొందుతున్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో. వారందరూ కూడా స్వంతంగా వెళ్లి నూలు కొనుక్కునే అవకాశం, వారికి కూడా సబ్సిడీ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను. గత సమావేశంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లేబర్ డిపార్టుమెంటులో లేబర్‌వెల్ఫేర్ ఫండు స్కీము పెట్టి బీడీ కార్మికులు, మైన్స్ కార్మికులు, ఐరన్‌ఓర్ కార్మికులు, సినిమా వర్కర్సుకు ఉన్నట్లు ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ వంటివి చేనేత కార్మికులకు కూడా ఒక వెల్ఫేర్ ఫండ్ క్రియేట్ చేసి, దాని ద్వారా వెల్ఫేర్ మెజర్స్ టేకప్ చేస్తే బాగుంటుందని కోరడం జరిగింది. నేను ఒక మోడల్ స్కీము తయారు చేసి ఇచ్చాను. దానిని ఎగ్జామిన్ చేయమని డైరెక్టర్ ఆఫ్ హేండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ మంత్రి గారికి చెప్పడం జరిగింది. దానిని ఎగ్జామిన్ చేశారా?

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, మొట్టమొదటగా హౌసింగ్ గురించి అడిగేరు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినపుడు ఒక నెంబర్ మాత్రమే ఇచ్చారు. కాని ఇందిరమ్మ పథకంలో టోటల్‌గా వీవర్సు ప్రతి ఒక్కరికి ఇస్తూ, ప్రత్యేకించి చేనేత కార్మికులకు సంబంధించి షెడ్ వేసుకోడానికి రూ.15 వేలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఇది ఎక్కడైనా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అనౌన్సు చేయడం జరిగింది. వీవర్సుకి ఇందిరమ్మ ఇల్లుతో బాటు వర్క్‌షెడ్ వేసుకోడానికి అదనంగా రూ.15 వేలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హాంక్‌యార్న్

ఇప్పటివరకూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే అమలు చేస్తున్నాము. ఆ ఘనత రాజ శేఖర రెడ్డి గారికే దక్కుతుంది. యార్న్ పైన 10% సబ్సిడీ, పావలా వడ్డీకి రుణాలు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ బాగా చేస్తోందని, ఈ రెండు స్కీమ్సు గురించి కేంద్ర ప్రభుత్వం మిగతా రాష్ట్రాలకు లెటర్సు రాయడం జరిగింది. యార్న్ పైన సబ్సిడీ అనేది గౌరవ సభ్యులు ఇం దాకా మాట్లాడుతూ అప్లయి చేస్తే, డిపోలలో లేదని అన్నారు. సరఫరా చేయడంలో జాప్యం జరుగుతోందని చెబు తున్నారు. అటువంటి జాప్యం జరగకుండా చూస్తాం అధ్యక్షా. ప్రతి సంవత్సరం అనుకున్న దాని కంటే ఎక్కువే వీవర్సు ఇక్కడ నుంచి కొనుగోలు చేయడం జరుగుతోంది. 2004-05 లో రూ.27 కోట్ల విలువైన యార్న్ కొనుగోలు చేస్తే, 2005-06 లో రూ.28 కోట్లు, 2006-07లో రూ. 36 కోట్లు, 2007-08లో రూ.48 కోట్ల యార్న్ కొనుగోలు చేయడం జరిగింది. వాళ్లు కోరుకున్న మేరకు జాప్యం జరగకుండా సరఫరా జరి గేలా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తూ, ముఖ్యంగా 10% సబ్సిడీకి రూ.7 కోట్లు బడ్జెటులో పెట్టుకోవడం జరిగింది సబ్సిడీ ఇవ్వడానికి. సభ్యులు రాధాకృష్ణయ్య గారు చెప్పినట్లు సహకారం రంగంలో వారికే ఇచ్చి, సహకారేతర రంగంలోని వారికి ఇవ్వకపోతే ఇబ్బంది వస్తుంది కాబట్టి, వారికి కూడా ఇవ్వాలని చెప్పారు. ఈ ప్రభుత్వం దానిని కూడా ఆలోచించి ముఖ్యమంత్రి గారు సహకారేతర రంగంలో వారికి కూడా ఇవ్వడం కొరకు అర్హులైన వారికి గుర్తింపు కార్డు లివ్వాలని ఆల్‌రెడీ ఏ.డి.లకు చెప్పడం జరిగింది. ఇంచుమించి ఒక లక్షా యాభై వేల మందికి ఇమీడియెట్‌గా ఇండివిడ్యువల్‌గా కార్డులిచ్చి, దీనిని వర్తింపచేయాలని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఎన్‌హెచ్‌డిసి నుంచి 68 యార్న్ డిపోస్, ఆప్కో నుంచి 11 నూలు డిపోల ద్వారా సర ఫరా చేస్తున్నాము. డిమాండు ఎక్కువ ఉంటే ఆప్కో ద్వారా కూడా నూలు డిపోలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అధ్యక్షా.

శ్రీ బి. రాధాకృష్ణయ్య (మైకు లేదు) : ఆల్‌రెడీ ఐడెంటిటీ కార్డులు ఇష్యూ చేశారు. ఎన్‌హెచ్ డిసి లో గాని, ఇతర డిపోలలో గాని ఇచ్చిన ఐడెంటిటీ కార్డులతో వెడితే సబ్సిడీ మీద నూలు ఇచ్చే అవకాశం ఉండాలి.

శ్రీమతి పి. సబిత : సహకారేతర రంగాలలో ఉన్న వారికి ఏప్రిల్ మొదటి తేదీ నుంచి అమలు చేయమని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాం అధ్యక్షా. సహకార రంగంలో ఉన్నవారికి జనవరి ఫస్టు నుంచి ఇస్తు న్నాము. రూ.2 కోట్లు రిలీజ్ చేశాము. 150 సంఘాలు ఇప్పటికే సబ్సిడీ బెనిఫిట్ పొందడం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు హౌస్ కం వర్క్‌షెడ్ గురించి చెప్పారు. రూ.40 వేలు ఒక చేనేత కార్మికుని ఇంటికి. దానిని మార్చివేసి ఇందిరమ్మ ఇళ్లు అంటున్నారు. మరి ఇంది రమ్మ ఇల్లు రూ.25 వేల నుంచి రూ.31 వేలు చిల్లర అయింది. మళ్లీ రూ.10 వేలు, రూ.10 వేలు ఇట్లా పెంచుతున్నారు. ఇంకా ఇస్తామని అంటున్నారు. సుమారు రూ.50 వేలు అయింది ప్రభుత్వ పరంగా. అప్పు గాని, సబ్సిడీ గాని ఇతరత్రా గాని. అది కూడా చాలదని చర్చ జరుగుతోంది. పెంచాల్సిన అవసరం ఉంది.

ఉ. 11 .00

ఈ రకమైన పెరుగుదల చేనేత కార్మికులకు వర్తించాలా లేదా ? 25 వేల ఇండ్లు ఉన్నపుడు చేనేత కార్మికులకు 40 ఇచ్చారు . ఇందిరమ్మ ఇండ్లు పెరిగినపుడు చేనేత కార్మికలకు కూడా పెంచాలా వద్దా ? పెరగనపుడు చేనేత కార్మికు ఇండ్లు ఎట్లా కట్టుకుంటారు . ఇందిరమ్మ గృహాలకు ప్రభుత్వం ఏ విధంగా అదనపు సహకారం అందిస్తుందో ఈ చేనేత కార్మికులు 40 వేలకు కూడా దానిని లింకప్ చేయాల్సిన అవసరం ఉంది . ఈ విషయం మంత్రిగారు క్లారిఫై చేయాలని తమరిద్వారా కోరుతున్నాను . ఇక మినిమం వేజెస్‌కు సంబంధించి. ఆరుమాసాల క్రితం నుండి ఇప్పటివరకు ధరలు విప రీతంగా పెరిగాయి . కూలీలకు గిట్టుబాటు ధర రావడంలేదు . దారిద్ర్యంతో ఆకలిచావులు, ఆత్మహ త్యలకు వీరు గురౌతున్నారు . అయిదు సంవత్సరాల క్రిందట ఎంత కూలి ఉందో ఇప్పు కూడా అదే ఉంది . చేనేత కార్మికులను కూడా ఉపాధి హామీ క్రింద చేర్చితే బాగుంటుంది, ఎనిమిది గంటలు పనిచేస్తే రు . 25లు వస్తుంది . అందువలన ఈ స్కీము వారికి కూడా వర్తింపజేయాలని కోరుతున్నాను . ఎన్ టి రామారావుగారు పెట్టిన జనతా వస్త్రాలు మళ్లీ పెడితే ముసలివారికి కూడా కూలి దొరుకుతుంది . ఉపయోగపడుతుంది . దీని విషయంలో ఆలోచించండి .

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న అడగండి . సమాచారం మొత్తం చెబితే ఎట్లా ?

శ్రీ బి . రాధాకృష్ణః అధ్యక్షా, రు . 15 వేలు వర్క్‌షెడ్ కొరకు ఇస్తున్నారు . రూల్స్ ప్రకారం ఆల్ రడీ ఇండ్లు నిర్మాణం అయిపోయిన తరువాత ఇచ్చేకంటే, లబ్ధిదారుడు చేనేత కార్మికుడయితె దానిని నిర్ధారించుకుని ముందే రు . 15 వేలు ఇస్తే వర్క్‌షెడ్ ఎటాచ్‌డ్‌గా కట్టుకోడానికి అవకాశం ఉండి నిర్మాణవ్యయం అతనికి ఆదా అవుతుంది . కాబట్టి శాంక్షనింగ్ సమయంలోనే ఇటువంటి చర్యలు చేపడితే చేనేత కార్మికుడికి వెసులుబాటు కలుగుతుంది కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా ఆర్డర్స్ ఇస్తే బాగుంటుంది .

మిస్టర్ ఛైర్మన్ ః మీరు క్వశ్చన్‌కు సంబంధించి అడగండి . కానీ You are making a regular debate. It is not a short discussion. Please take your seat. Suggestions are always welcome.

శ్రీమతి పి . సబిత ః అధ్యక్షా , ఇందిరమ్మ హౌసింగ్‌కు సంబంధించి గౌరవసభ్యులు చెప్పినట్లు బ్రిడ్జిలోన్ వరకు రు . 50వేలు అవుతుంది . దానికి అదనంగా రు . 15 వేలు ఇస్తున్నాము . అన్ని ఇండ్లకు పెంచాలన్నపుడు వీటికి కూడా పెంచితే బాగుంటుందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లి నపుడు రు . 50 ప్లస్ రు . 15 వేలు ఇస్తే షెడ్ వేసుకోడానికి సరిపోతుందని దానిని గ్రాంటుగా ఇచ్చారు . అప్పుకాదు . ఇది ప్రభుత్వమే భరిస్తుంది . వీవర్స్‌ను ముందే గుర్తించి చేయాలని గౌరవస భ్యులు అన్నారు . మొదటి ఫేజులో ఇది జరగలేదు కానీ రెండు మూడు ఫేజులలో జిల్లా కలక్టర్లంద రికి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము . చేనేత కార్మికులు ఉన్నపుడు 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తు న్నాము . గ్రామాలలో ప్రతిచోట కూడా ఇది ప్రత్యేకదృష్టితో చూడడం జరిగింది . షెడ్‌కు సంబంధించి అదనంగా రు . 15000 ఇవ్వడం ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయంగా తెలియజేస్తున్నాను . ఇంది

రమ్మ ఇండ్లకు ఫ్యూచర్‌లో పెంచితే దీనికి కూడా తప్పకుండా పెంచడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

**హైదరాబాదులోని పాణినీయ సంస్కృత విద్యాలయానికి కేటాయించిన భూమి దుర్వినియోగం**

ప్రశ్న నెం . 36 (1496)

శ్రీ బి . కమలాకర రావు

గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ హైదరాబాదు, దిల్‌సుక్ నగర్‌లోని రు . 100 కోట్ల విలువగల 10 ఎకరాల భూమిని హైదరాబాదులో వేదాలు సంస్కృతం ప్రచారం చేయడానికి పాణినీయ సంస్కృత విద్యాలయానికి ఇచ్చిన విషయం వాస్తవమేనా ?

ఆ ఆ విద్యాలయం సదరు భూమిని ఇతర ప్రయోజనాల కోసం వినియోగిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ నిఘాశాఖ ఈ విషయమై విచారణ నిర్వహించి భూమిని వెనుకకు తీసుకోవలసిందని ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయం కూడా వాస్తవమేనా ?

ఈ అయితే, దీనిపై తీసుకున్న చర్య ఏమిటి ?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

అ సరూర్‌నగర్ మండలం, గడ్డి అన్నారం గ్రామం సర్వే నెం . 103లోని 10 ఎకరాల 13 గుంటల భూమిని 1974 లో, 1983లో ప్రభుత్వం పాణినీయ సంస్కృత కళాశాల ట్రస్టు పేరిట ఉచితంగా కేటాయించింది . ఈ కేటాయింపు భూమిశిస్తు చెల్లించడానికి, ఈ భూమి విలువలను ప్రభుత్వ విరాళంగా పరిగణించడానికి లోబడి వుంటుంది . ఈ భూమి ఏ ప్రయోజనం నిమిత్తం కేటాయించడమయిందో అట్టి ప్రయోజనానికి భూమిని వారికి అప్పగించిన తేదీ నుండి 5 సంవత్సరాల లోపల వినియోగించుకోవాలన్న షరతుకు , భూమి నివియోగ ప్రణాళికను సంబంధింత పరిపాలనా శాఖలో ప్రభుత్వ ఆమోదం పొందాలన్న షరతుకు లోబడి వుంటుంది .

ఆ లేదండీ .

ఇ, ఈ నిఘా, అమలు శాఖ పాణినీయ సంస్కృత కళాశాల ట్రస్టు పనితీరుపై విచారణను నిర్వహించి, ట్రస్టు ఆశయాలు, డీడ్, భూమిని ఉచితంగా కేటాయించిన షరతుల విషయమై ఎప్పటికప్పుడు జారీచేసిన ఉత్తరువులను సమీక్షించవలసిందని, ట్రస్టు మేనేజిమెంటు నుండి మార్కెటు ధరను వసూలుచేయడానికి చర్య ప్రారంభించవలసిందని సిఫారసు చేసింది . తదనుసారంగా, రంగారెడి జిల్లా, సరూర్‌నగర్ మండలం, గడ్డి అన్నారం గ్రామం సర్వే నెం . 103 లోని 8 ఎకరాల విస్తీర్ణం 2 ఎకరాల 13 గుంట్ల విస్తీర్ణాలు గల ప్రభుత్వభూమిని పాణినీయ సంస్కృత కళాశాల ట్రస్టు పేరిట చేసిన కేటాయింపును

ప్రభుత్వం సమీక్షించి, 1975, ఆంధ్రప్రదేశ్ ( తెలంగాణా ప్రాంతం ) రాష్ట్రభూమి కేటాయింపు, శిస్తు నియమావళిలోని 6 వ నియమం క్రింద షరతుకు లోబడి 9 .7. 2008 తేదీగల రెవిన్యూ ( అసైన్ -5 ) శాఖ జివో ఎంఎస్ నెం . 848 లోని ఇతర మామూలు షరతులకు లోబడి ఎకరా ఒక్కింటికి రు . 1 .50 లక్షల ధరను వసూలు చేసేందుకోసం ఉత్తరువులు జారీచేసింది .

శ్రీ బి . కమలాకర రావు : అధ్యక్షా, పాణినీయ సంస్కృత విద్యాలయం అనే సంస్థను 1974లో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సంస్కృతం, వేదాలను ఉచితంగా ప్రచారం చేయడానికి ఒక సంస్థను పెడుతున్నాము . దానికి ఒక 10 ఎకరాలు భూమి కావాలని గవర్నమెంట్‌ను అర్థించితే , మంచి కారణాల కోరకు, వేదాలను ప్రచారం చేయడానికి మంచి ఉద్దేశ్యంతో వచ్చారు కనుక గవర్నమెంట్ ఇచ్చింది . కాలానుగుణంగా ఆ ల్యాండ్ వారి చేతుల్లోనే ఉంది . దానికి ఉపయోగం జరగలేదు . గవర్నమెంట్ వచ్చింది పోయింది . ఈ మధ్య ల్యాండ్ ధరలు పెరిగాయి కనుక 10 ఎకరాలు ధర అక్కడ దిల్‌సుఖ్ నగర్‌లో 100 ఎకరాలు అయింది . The land has been given by the Ministry of Revenue for the propogation of Vedas & Sanscrit. But now it is misused. I am putting a supplementary. It is an age old story. The Government might not have the records The point is that for what purpose the land is given, it is not being used for that purpose properly. Instead of spreading Vedas and Sanscrit Language, the Institution like B.Ed College, M.Ed. College, Law College and such colleges have come up in that place, not propagating the Vedas and Sanscrit. The land has been given by the Ministry of Revenue., and it is given to a Trust. The Revenue Department says that it is not the prerogative of this Revenue Department to oversee whether the land is being properly used, it is Administrative Department and it comes under the Ministry of Endowments. The land is not being used for the purpose for which the Government has given, but it is misused.

ఉ.11.10

CHAIRMAN : Please give a separate notice. I will agree.

SRI B.KAMALAKER RAO : Yes.

CHAIRMAN ; Yes. Postponed.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: పోస్ట్‌పోన్ అయితే మళ్లీ కష్టం

( అంతరాయం )

SRI PUVVADA NAGESHWARA RAO: It has become House property. హౌజ్ ప్రాపర్టీ అయిన తరువాత తమరి అనుమతితో ఎవరయినా క్వశ్చన్ సప్లిమెంటరీలో అడగవచ్చు.

MR.CHAIRMAN: I am not allowing. Till 11.00 a.m. I have allowed. Now matters under Rule 311 are there.

శ్రీ సిహెచ్. సీతారాములు: ఇది ముఖ్యమయినది, కాబట్టి అడుగుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఒక సంవత్సరం అయింది. ఇది మొదటిసారి కాదు. చెప్పాలంటే ఇంకా ప్రశ్నలు ఉన్నాయి. కమలాకర్‌రావుగారు ఇంట్రడ్యూజ్ నుండి చెబుతున్నారు. అపోలో ఆసుపత్రికి ముడిపెడుతున్నారు. Let us distribute the time to others also. You allow others also to speak. Now I will allow the Minister to answer. Everybody want their pleasure not the pleasure of the House.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః 1974లో సాంస్కృతిక కళాశాల ట్రస్ట్ పేరుతో ఉచితంగా కేటాయించడం జరిగింది. సబ్‌సీక్వెంట్‌గా ఇదే సంస్థ మరొక అప్లికేషన్ పెడితే మరొక 2 ఎకరాల 13 గుంటలు 1983లో ఆ ప్రభుత్వం మళ్లీ కేటాయించింది. అప్పటికే 10 ఎకరాల చిల్లర భూమి అయింది. మళ్లీ 2002లో ఈ భూమి కుదువ పెట్టుకోవడానికి ఈ సంస్థ అప్లై చేసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. 2002లో ఉత్తర్వు నెంః391 క్రింద కుదువ పెట్టుకునే అవకాశం కల్పించడం జరిగింది. అంతేకాకుండా, ఈ ట్రస్ట్‌ని పేరు మార్చుకోవడానికి కూడా ఆ ఉత్తర్వులో అనుమతి ఇవ్వడం జరిగింది. ఒకప్పుడు పెట్టిన సాంస్కృతిక కళాశాల పేరును సాంస్కృతిక విద్యను కొనసాగిస్తూనే పాననీయ సాంస్క్రుట్ కాలేజ్ ట్రస్ట్‌గా మార్చుకోవడానికి జీ.ఓ.నెంః209 కింద ప్రభుత్వం 2002లో పర్మిషన్ ఇచ్చింది. మెడికల్ కాలేజ్‌కి అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ విధంగా చూస్తే, సిబిఎస్ఇ., హైస్కూల్, కాలేజ్ ఎడ్యుకేషన్ హాస్పటల్‌తోబాటు ఒకటి డెంటల్ కాలేజ్ హాస్పటల్ ఫెసిలిటితోబాటు ప్లే గ్రౌండ్ 2 ఎకరాల చిల్లర మొత్తం 10 ఎకరాలు యుటిలైజ్ చేసుకున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు ఒకసారి ఈ కళాశాల మీద కంప్లయింట్ ఇస్తే వారు మొత్తం స్టడి చేసి ప్రబుత్వానికి ఒక నివేదిక ఇచ్చారు. నివేదిక సారాంశం ఏమిటంటే, ఒరిజినల్‌గా ఇచ్చింది, కొంచెం డీవియేట్ అయ్యారని ఉచితంగా ఇచ్చింది ఉన్నదానికి, డబ్బు కలెక్ట్ చేయాలని వారు ఒక రిపోర్ట్ ఇస్తే వీరు పరిశీలించి కొంత అమౌంట్ కలెక్ట్ చేస్తూ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 1974లో ఇచ్చింది. ఇప్పటికి కూడా ఆ కళాశాల చెబుతున్నది ఏమంటే, సిబిఎస్ఇ.,లో ఉంటే, సంస్కృతాన్ని సబ్జక్ట్‌గా పెట్టి ప్రమోట్ చేస్తున్నాము, కొనసాగిస్తున్నాము అని. ప్రభుత్వం అనేక సంస్థలకు ఇచ్చినట్లు ఇటీవల చూస్తున్నారు. చాలా కళాశాలలకు భూములు ఇచ్చాము. బిట్స్ పిలానికి రు.1.50 లక్షల చొప్పున 200 ఎకరాలు ఇవ్వడం జరిగింది జార్జియా టెక్నాలజి యూనివర్సిటి, అమెరికాకు చెందినది, కొత్తూరులో రు.1.50 లక్ష ఎకరం చొప్పున 150 ఎకరాలు, టాటా ఇన్‌స్ట్యూట్ ఆఫ్ సోషియో ఎకనామిక్ స్టడీస్‌కి ఎకరం రు.1.50 లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. అదే విధంగా, ఎకరం రు.1.50 లక్షల చొప్పున ఆ భూమికి డబ్బు కలెక్ట్ చేసి విజిలెన్స్ నివేదిక ఆ విధంగా ఇవ్వడం జరిగింది. అదే విధమైన కండీషన్స్ అప్లై అవుతాయి. ఎడ్యుకేషనల్ ఇన్‌స్ట్యూషన్స్ నడుపుకోవలసి ఉంటుంది. ఇతరత్రా పర్పస్ డీవియేట్ చేసుకోవడానికి అవకాశం లేదు.

SRI B. KAMALAKER RAO:- Sir, the land was given for a particular purpose but that purpose is not served. It is given to the Apollo Hospital. When we contacted, they said that there was an agreement between the Dist. Collector, Hyderabad and the Apollo Hospital. My specific question is whether it is a fact that 10 acres of land at Dilsukhnagar was given to Samskrita Vidyalaya for the propagation Vedas and Sanskrit. It is relevant to mention here that the land is not being used by the said Vidyalaya. The Vigilance Department has conducted an enquiry into it and recommended to the Government to take back the land. An extent of Ac. 2.13 gts. of land was allotted to Panineeya Sanskrit College Trust for collection of value with usual conditions…..

MR.CHAIRMAN : I am not allowing further discussion. If you want, put a supplementary.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: దీనిలో కండీషన్స్ లేవు. ల్యాండ్ యుటిలైజేషన్ పర్టికులర్‌గా ఎడ్యుకేషనల్ ఇన్స్‌ట్యూషన్స్‌అని ఉత్తర్వు చెబుతోంది. అక్కడున్న ఎం.ఆర్.ఓ., వారి అజమాయిషీ ఉంటుంది. ట్రస్ట్ యాక్టివిటీస్‌ని ట్రస్ట్ సరిగ్గా చేస్తున్నదా, లేదాఅని యాన్యువల్‌గా వారి ట్రస్ట్‌లన్నీ ఆడిట్ చేసేది ఎండోమెంట్స్‌లో ఉంది.చారిటబుల్ ట్రస్ట్‌లన్నీ వారు చూసుకుంటారు. భూమి వినియోగానికి సంబంధించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అన్నీ చేస్తూ ఉంటుంది. అవసరమయిన కేటాయింపులు క్యాన్సిల్ చేస్తూ ఉంటుంది. హెచ్చరిస్తూ ఉంటుంది, ఇవన్నీ భూమికి సంబంధించి ఉపయోగంలో మార్పులు వస్తే సదరు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ బాధ్యత తీసుకుంటుంది.

(అంతరాయం)

SRI M. MANIK RAO : Sir, when I was the Minister for Municipal Administration, it was Rs.35/- per Sq.Yd.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా,...

మిస్టర్ ఛైర్మన్ : ఆయన మీకన్నా ముందే అడిగారు. మీరయితే ఎప్పుడుపడితే అప్పుడే లేస్తారు. పెద్దవారు సీనియర్ మెంబర్ మీరు. పెద్దవారికీ చెప్పాలా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఏ పర్పస్ కోసం భూమిని ప్రభుత్వం నుండి తీసుకున్నారో, ఆ పర్పస్ వారు నెరవేర్చలేదని బయటపడుతోంది. మంత్రిగారి సమాధానం ద్వారా తెలిసింది. ఈ వాయిలేషన్ వచ్చిన తరువాత మనం ఎందుకు క్యాన్సిల్ చేయకూడదు, ఎందుకు మరొక పర్పస్ కోసం వినియోగించకూడదు? ఎవరు ఇన్‌ఫ్లుయన్షియల్ పర్సనో చూడాలి. రెస్పాన్సిబుల్ అయిన వారు ఎంక్వయిరిలో తెలియదా? ప్రభుత్వం కంట్రోల్ చేయవచ్చు.
రు.1.50 లక్షల వరకూ ఇచ్చామనే ధోరణ సరైనది కాదు. దయచేసి సవరిస్తారా, వెనకకు తీసుకోవడానికి ఆలోచిస్తారా? ఇచ్చిన పర్పస్ నెరవేర్చనివారిని సరి చేయడానికి ఇది ఒక మార్గము.

శ్రీ ఎం. మాణిక్‌రావు: 1970లో , it was Rs. 35/- per Sq. Yard. But now it is one lakh rupees per square yard.

మిస్టర్ ఛైర్మన్: ఈ ప్రశ్నకి సంబంధం లేదు.

శ్రీ ఎం .మాణిక్‌రావు: అగ్రిమెంట్ క్లియర్‌గా ఉంది . అందుకే చెప్పాను .

శ్రీ ధర్మాన ప్రసాదరావు: నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ డీవియేట్ అయ్యారని అన్నారు. టైమ్ టు టైమ్ ప్రభుత్వం 1970లో అలాట్ చేసిన తరువాత 1987లో కొంత ల్యాండ్ అలాట్ చేసింది. 2002 డెంటల్ కాలేజ్ ప్రారంభం చేయడానికి అనుమతి ఇచ్చింది. ఎడ్యుకేషన్ ట్రస్ట్ కింద దానిని మార్చారు. అందుకోసం డీవియేట్ అయ్యారని చెప్పడానికి దీనిలో ఎక్కడా లేదు. ఎన్.ఆర్.ఐ. విద్యార్థుల నుండి డబ్బు కలెక్ట్ చేసుకోవడానికి 2002లో అనుమతి ఇచ్చారు. ప్రతీ సందర్భంలో ప్రభుత్వం నుండి అనుమతి తీసుకుంటూనే ప్రారంభం చేస్తున్నారు.

ఉ.11.20

## ఎ.పి.పి.ఎస్.సి.నియామకాలలో రిజర్వేషన్ నియమం

ప్రశ్న నెం.37 (1707)
సర్వశ్రీ బొమ్మిడి నారాయణ రావు, మల్లుల లక్ష్మీనారాయణ, దాడి వీరభద్రరావు

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) గ్రూపు-1 మెయిన్ పరీక్షలకు అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించని విషయం వాస్తవమేనా ?

ఆ) అభ్యర్థుల ఎంపికలు రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా వున్నాయని హై కోర్టు అభిప్రాయపడిన విషయం వాస్తవమేనా?

ఇ) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను గ్రూప్-2 తదితర సర్వీసుల వ్రాత పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేయడంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు పరుస్తున్నదా?

ఈ) అభ్యర్థులను ఎంపిక చేయడంలో అనుసరిస్తున్న రిజర్వేషను వ్యవస్థ నియమావళి వివరాలను సభా సమక్షంలో వుంచుతారా?

<u>ముఖ్యమంత్రి గారి తరఫున హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)</u>

అ) లేదండి.

ఆ) హై కోర్టు వేర్వేరు అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ఈ విషయంలో ఒక ప్రత్యేక అనుమతి అభ్యర్థన (ఎస్.ఎల్.పి) ను దాఖలు చేయడమయింది.

ఇ) అవునండీ

ఈ) ప్రాథమిక పరీక్ష నుండి అభ్యర్థులను ఎంపిక చేయడానికి 1984లో ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకొని జారీ చేసిన 31.12.1997 తేదీగల ప్రధాన పరిపాలన (సర్వీసులు.ఎ) శాఖ జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.570 ప్రతిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, సబార్డినేట్ సర్వీసు నియమావళిలోని 22,22(ఎ) నియమం ప్రతిని సభా సమక్షంలో ఉంచడమయింది. **(అనుబంధం)**

★★★

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: అధ్యక్షా, ఇటీవలి కాలంలో Group I, Group II ఉద్యోగ నియామకాల్లో రూలాఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని వివిధ పత్రికల్లో రావడం జరిగింది. అటువంటిది లేదని, ముఖ్యమంత్రి గారి సమాధానాన్ని హోం శాఖ మంత్రి గారి ద్వారా విన్నాము. ఇది వాస్తవమైతే హైకోర్టు తీర్పుని, రిజర్వేషన్స్‌ని పాటించాలన్నప్పుడు సుప్రీం కోర్టుకి ఎందుకు వెళ్లాల్సి వచ్చింది. సుప్రీం కోర్టుకి వెళితే, రాష్ట్ర ప్రభుత్వం హై కోర్టుని ఉల్లంఘించినట్లు కాదా అని అడుగుతున్నాను.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : అధ్యక్షా, కేంద్రంలో యు..పి.పి.ఎస్.సి.కి ప్రిలిమినరి, మెయిన్స్ ఇంటర్వ్యూల్లో రూలాఫ్ రిజర్వేషన్స్‌ని కేంద్రంలో అమలు చేస్తుండేవారు. రాష్ట్రంలో హై కోర్టు రిజర్వేషన్స్‌ని అబ్జర్వ్ చేయాలని తీర్పు ఇచ్చినప్పటికి ఈ రాష్ట్ర సర్వీస్ కమీషన్ ఛైర్మన్ గారు సుప్రీం కోర్టుకి వెళ్లడ మన్నది ఈ ప్రభుత్వమే ఆయన వెనక ఉండి, బి.సి.లకు చాలా అన్యాయం చేసే విధంగా, బి.సి.లను అణగదొక్కే విధంగా నడిపిస్తోందనే అభిప్రాయం అందరిలో కలుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, కేంద్రంలో అమలు చేస్తున్న విధంగానే రాష్ట్రంలో ప్రిలిమినరీ పరీక్షల్లో రూలాఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకొంటారని అడుగుతున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ స్థాయిలోనే రిజర్వేషన్స్ ఉన్నాయి. భవిష్యత్తులో కోర్టుకి వెళ్లడం వంటి సమస్యలు రాకుండా ఉండే విధంగా మన రాష్ట్రంలో కూడా ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ స్థాయిలోనే రిజర్వేషన్స్ పెట్టే అవకాశం ఉందా, లేదా? ఈ రూలాఫ్ రిజర్వేషన్ వల్ల మహిళలకు అన్యాయం జరిగింది. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. 196 పోస్టులకు 55 మంది అభ్యర్థులను పిలిచారు. 1:14 రేషియోలో మహిళలు రావడం జరిగింది. అంటే 57 పోస్టులకు గాను 2550 మంది మహిళలు గ్రూప్ వన్ మెయిన్ పరీక్షలు వ్రాయాల్సి ఉండగా, కేవలం 824 మందినే అర్హులుగా ప్రకటించారు. రూలాఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల ఈ ఎగ్జామినేషన్స్ వ్రాయడానికి సుమారు రెండు వేల మంది మహిళలు ఎలిజిబిలిటీ కోల్పోయారు. దీనిబట్టి మనం మహిళలకు న్యాయం చేస్తున్నట్లా? లేదా? ఆలో చించాలి. మహిళా కోటా 1 : 15 ప్రకారం ఎగ్జామినేషన్స్‌ని కండక్ట్ చేయాలని కోరుతున్నాను. రూలాఫ్ రిజరే షన్ లేకపోవడం వల్ల, బి.సి.ల్లో 1:125 నిష్పత్తిలో పిలిచారు. ఒక పోస్టుకి 125 మంది వస్తుంటే కాంపిటీషన్ ఎంత తీవ్రంగా ఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను. ఖచ్చితంగా హై కోర్టు నిర్ణయం ప్రకారం రూలాఫ్ రిజర్వేషన్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ సర్వీస్ కమీషన్ (ఎ.పి.పి.ఎస్.సి.) కాన్‌స్టిట్యూషనల్ బాడి. గ్రూప్ 1, ప్రిలిమినరీ ఎగ్జామ్స్ కండక్ట్ చేసినప్పుడు, మెయిన్స్‌కి క్వాలిఫై చేయడానికి certain ratio ఖచ్చి తంగా పాటించాలి. ఆ రేషియోలో as per the U.P.S.C. guide lines, Supreme Court guidelines for SC,ST,BC certain ratio should be allowed during the main examination. ఇక్కడేమి జరి గిందంటే, ఎస్.సి స్టూడెంట్స్‌ని ఆ రేషియో 1:15 లేకుండా ప్రిలిమినరీ స్టేజ్‌లో కట్ చేసి, ఉద్యోగాలకు అర్హులు కాకుండా చేసిన విధానం APPSC ద్వారా జరుగుతోంది. నేను వెళ్లి ఛైర్మన్, ఏ.పి.పి.ఎస్.సి. శ్రీ వెంకట్రామిరెడ్డి గారితో మాట్లాడితే, లేదండి, అంటూ,1984లో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ గురించి చెప్పారు. He has not followed the UPSC guidelines. So, candidates from SC, ST and BC category who were supposed to be qualified were not qualified. So, justice was denied to them. ఎస్.సి.,

ఎస్.టి. బి.సి. లందర్నీ మెయిన్స్‌కి క్వాలిఫై చేయకుండా చేస్తే, విద్యార్థులు రోడ్డున పడితే, ముఖ్యమంత్రి గార్ని మిస్‌లీడ్ చేసి అటార్నీ జనరల్ ఒపీనియన్ తీసుకొంటున్నామని చెప్పడం జరిగింది. సుప్రీం కోర్టుకు వెళుతు న్నట్లు కూడా అన్నారు. సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం జరిగింది. సుప్రీం కోర్టు వర్డిక్ట్ ఇచ్చిన తరువాత, మళ్లీ వీరందరికి ఎగ్జామినేషన్ పెట్టగలరా? అభ్యర్థులను మానసికంగా ఎందుకు వేదించదలచుకొన్నారని ప్రశ్నిస్తున్నాను. ఎస్.సి. ఎస్.టి అభ్యర్థులను ఉద్యోగాలకు అలౌ చేయకుండా చేసే అధికారం ఎ.పి.పి.ఎస్.కి. లేదని తెలియజేస్తున్నాను. మంత్రి గారు ఆ విద్యార్థులందర్నీ అలౌ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, అప్పాయింట్‌మెంట్స్‌లో, రిక్రూట్‌మెంట్‌లో ఎస్.సి. ఎస్.టి. మరియు బి..సి. రిజర్వేషన్స్‌కి తూచా తప్పకుండా పాటిస్తున్నాము. అందులో సందేహం లేదు. ఆ తరువాత, ఈ రూలాఫ్ లా పాటించే విషయంలోనూ, జరిగిన అవకతవకల విషయంలోనూ, బి.సి. లకు అన్యాయం జరుగుతున్నదన్న విష యాల విషయానికి వస్తే, మొన్న జరిగిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియని ఒకసారి గమనిస్తే, బి.సి. 'ఎ' వారు 50% ప్రిలిమినరీకి అటెండ్ కావాల్సింది, 89% అటెండ్ అయ్యారు. అంటే ఆ 50% తీసుకోవడంలో వారు వచ్చారు. బి.సి. 'బి' వారు ఒక పోస్టుకి 50 మంది ప్రిలిమినరీ పరీక్ష వ్రాయాల్సి ఉండగా, 148 మంది పరీక్ష వ్రాశారు. బి.సి. 'డి' వారు ఒక పోస్టుకి 158 మంది వ్రాశారు. బి.సి. 'సి' వారు 35 మంది. వారు 50% కంటే తక్కువ మంది వ్రాశారు. వారు ఆ క్వాలిఫికేషన్‌లో రాలేదు. ఆ లాట్‌లో రాలేదు.

(అంతరాయం)

ఇందులో ఏ అన్యాయం జరిగినా ప్రభుత్వం రీ కరెక్ట్ చేయడానికి, కోర్టు యొక్క తీర్పు కి అనుసరించి ఉండడం జరుగుతుంది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : మీరు రిజర్వేషన్స్ పాటించారు. సెలక్షన్ ఆఫ్ క్యాండిడేట్స్ విషయంలో ప్రిలిమినరీ పరీక్షలో ఈ ప్రొవిజన్ వేరే రాష్ట్రాల మాదిరిగా ఉందా, లేదా? రిజర్వేషన్ పాటించడం లేదని అనడం లేదు. ప్రిలిమినరీ ఎగ్జామినేషన్స్‌లో కర్నాటక మాదిరిగా ఇక్కడ రిజర్వేషన్స్ పాటించే అవకాశం ఉందా?

శ్రీ కె. జానారెడ్డి :ఈ విషయంలో కుడా, మీరు ఎస్.సి. ఎస్.టి. రిజర్వేషన్స్ విషయంలో అనుసరిస్తున్న, విధానమేమైనా లోపభూయిష్టంగా ఉందా, లేక కావాలని అనుసరిస్తున్నారా, ఇప్పుడు చేపట్టాల్సిన చర్యల విషయా లను తెలియజేయాలని కోరారు. ఆ విషయాలు ఇప్పుడు తెలియజేస్తాను.1984వ సంవత్సరంలో ప్రిలిమినరీ ఎగ్జామ్‌కి ఒక రేషియో ప్రకారం కమ్యూనిటీ వైజ్‌గా పిలవడమన్నది ఆనవాయితిగా వస్తున్నది. 1984వరకు అలాగే పిలిచారు. అప్పట్లో కొంత మంది స్టూడెంట్స్ కోర్టుకి వెళ్లడం వల్ల 1984లో court held that Preliminary Examination should be held irrespective of caste or backwardness of candidates appearing for the examination because all of them are appearing for posts in an open competition. The procedure adopted by the Service Commission for appointment to the Main Examination is illegal and voilative of Articles 14 and 16 of the Constitution."

(అంతరాయం)

ఉ.11.30

Let me clarify. దీనిని 1984 లో రాజ్యాంగ విరుద్ధంగా చేస్తున్నారు అనేటువంటి దానిపై ఒక జడ్జిమెంట్ ఇచ్చారు. దీనిని అనుసరించి దీన్ని ఫాలో చేసేందుకు మరొక అబ్జర్వేషన్ చేశారు. అంతకు ముందు

కమ్యూనిటీ కింద తీసుకునే వారు కాదు కాబట్టి ఇప్పుడు , ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ కమ్యూనిటీ తీసుకోవలసిందిగా తెలిపారు. ఈ పద్ధతిని ప్రవేశపెట్టమని చెప్పినప్పటి నుంచి దానిని ప్రవేశపెట్టడం జరిగింది. అయినా, తర్వాత పూర్వపు పద్ధతే కావాలని కొంత మంది కాండిడేట్స్ ట్రిబ్యునల్‌కు పోవడం జరిగింది. కాని ట్రిబ్యునల్ హైకోర్టు చెప్పినట్లుగా చేయవలసిందిగా తీర్పు చెప్పడం జరిగింది. ఈ విధంగా చెప్పినప్పటికీ ట్రిబ్యునల్ కోర్టు చెప్పిన దానిపై మళ్లీ కొందరు డివిజన్ బెంచ్‌కు పోవడం జరిగింది. అయితే అక్కడ మిగతా దంతా కరెక్టేగాని, ఈ ఇర్రెస్పెక్టివ్ అన్నది అనుసరించవలసిన అవసరం లేదని చెప్పారు.

అయితే, ఈ 1984 తీర్పులో ఏముందంటే, లోయెస్ట్ మార్క్స్ అంటే ప్రతి కాస్ట్‌లో 50 శాతం మార్క్స్ తీసుకుంటే , ఒక కాస్ట్‌లో 50 శాతం కంటే తక్కువ కటాఫ్ మార్క్స్ 35 శాతం వస్తే , అంటే లోయెస్ట్ 35 శాతం వస్తే దానినే మొత్తం మీద అందరికీ అనుసరించాలని చెప్పడం జరిగింది. ఎందుకంటే వీరంతా ఓపెన్ కాంపిటేషన్‌కు పోవలసి వుంటారు. రిజర్వేషన్‌లో రావచ్చు, ఓపెన్ కాంపిటీషన్‌లో రావచ్చును, కాని ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ ర్యాంకింగ్‌కు సంబంధించింది కాదు. అది కేవలం స్క్రీనింగ్‌కు సంబంధించింది.

ఈ స్క్రీనింగ్ చేయడంలో మళ్లీ మెయిన్‌కు పోవడంలో ఎవరైనా సెలెక్టు కావచ్చు. అయినప్పుడు ఆ ఎస్‌సి, ఎస్‌టి లను 35 పర్సెంట్‌కే మెయిన్సుకు ఎలవ్ చేస్తే , ఇతర కాండిడేట్సును కూడా ఎలవ్ చేయాల్సిన అవసరం వుందని ఆ జడ్జిమెంట్‌లో వచ్చింది. ఆ పరిస్థితులలో 1:50 అంటే 200 పోస్టులకు ఇప్పుడు పిలవడం జరిగింది. అంటే ఇంచుమించు 10 వేల మందిని పిలవాలి. కాని ఆ విధానాన్ని అవలంభిస్తే సుమారు ఒక లక్షమంది దాకా పిలవాల్సిన పరిస్థితి వుంటుంది. ఈ లక్ష మందిని మళ్లీ స్క్రీనింగ్ చేయాలంటే దాదాపు సంవత్సరం, సంవత్సరంన్నర సమయం పడుతుంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాం. ఆల్‌రెడీ ఇప్పుడు కొంత మందిని ఎగ్జామినేషన్సుకు పిలవడం జరిగింది, మొన్న 7 వ తారీకు నుంచి వారికి ఎగ్జామినేషన్సు జరుగుతూనే వున్నాయి.

అయితే, మొన్న ఒకటో తారీకున మేం సుప్రీం కోర్టుకు ఎందుకు పోవలసి వచ్చింది అంటే, ఈ పరిస్థితిని అధిగమించాలంటే, 1984లో వచ్చిన జడ్జిమెంట్ అబ్జర్వేషన్‌ను ఏంచేయాలి? లేదా ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటును ఏ విధంగా అమలు చేయాలి? అలాగే, ఈ రెండింటి మధ్య వచ్చిన భేదానికి సంబంధించిన అంశాలపై మాకు క్లారిటీ ఇవ్వవలసిందిగా సుప్రీం కోర్టుకు పోవడం జరిగింది. అయితే, సుప్రీం కోర్టు అప్పుడు ఏం జడ్జిమెంట్ ఇచ్చింది అంటే కోర్టుకు వచ్చినటువంటి వారిని వెంటనే ఎగ్జామినేషన్‌కు ఎలవ్ చేస్తూ, ఫలితాలను మాత్రం విడుదల చేయకుండా వుంచమని చెప్పడం జరిగింది. ఆ విధంగా మేం వారిని పరీక్షలకు ఎలవ్ చేయడం జరిగింది. రేపు సుప్రీం కోర్టు ఏ నిర్ణయం చేస్తే దానిని తప్పకుండా అమలు చేస్తామనికూడా తమకు తెలియజేస్తున్నాము.

ఇంకొకటి ఏ విధంగా అయినా ఎస్‌సి, ఎస్‌టి లేక ఇతర బిసి కోటాలో ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో తక్కువ వుండి కోటాలో మెయిన్స్‌లో రాలేకపోతే , సీట్లు ఖాళీగా వుండిపోతే వాటిని తప్పనిసరిగా బ్యాక్‌లాగ్‌గా పెట్టి లిమిటెడ్ పరీక్షకు వారిని పిలవడానికి ప్రయత్నం చేస్తాము. ఎట్టి పరిస్థితుల్లో ఆ పోస్టులలో ఓసిని గాని మరొకరిని గాని భర్తీ చేయడం జరగదు. కాబట్టి ఎవరి వాటా వారికి తగ్గదు అనే విషయాన్ని అందరూ గమనించాలి. అది సుప్రీం కోర్టు ముందు వుంది. ఇప్పుడు ఉన్నటువంటి పోస్టులకు సరిపడినంత మంది హరిజనులు , గిరిజనులు కూడా పరీక్షలకు వచ్చారు. సుప్రీంకోర్టు నుంచి క్లారిటీ వచ్చిన తర్వాతనే , అది

చెప్పిన విధంగాను, లేదా ప్రభుత్వ విధి విధానాన్ని పాటించేందుకు ఈ ప్రభుత్వం పారదర్శకంగా వున్నదని తెలియజేస్తున్నాను. సుప్రీంకోర్టు తీర్పుకు , నిర్ణయానికి తగినట్లుగానే అమలు చేయడం ఈ ప్రభుత్వం చేస్తుందని , ఆ విధి విధానాలనే పాటించడం జరుగుతుందని ఈ విషయాన్ని గమనించవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

**రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల సక్రమ వ్యవస్థీకరణ**

ప్రశ్న నెం . 38(1396)

శ్రీ బి. చెంగల్ రాయుడు: గౌరవనీయులైన దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎన్ని వున్నాయి?

ఆ) గత రెండు సంవత్సరాలలో సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా వచ్చిన ఆదాయమెంత?

ఇ) రాష్ట్రంలోని సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల హేతుబద్ధీకరణకు ఏదైన ప్రతిపాదన ఉందా?

**దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖ మంత్రి ( శ్రీ జె. రత్నాకర రావు ):**

అ) రాష్ట్రంలోని 432 సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు వున్నాయి.

ఆ) 2006–07 లో రూ. 3184.34 కోట్లు, 2007–08 లో రూ. 381.97 కోట్లు.

ఇ) రాష్ట్రంలో మునుపు 387 సబ్– రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండేవి. అనేక సందర్భాలలో సబ్– రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి పూర్వపు తాలూకా ప్రాంతాల ఆధారంగా ఉండేది. పెరుగుతున్న పని భారం, అందుబాటు సౌలభ్యం ఆధారంగా కొన్ని సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విభజిస్తూ, 1–10–2007 తేదీన, ప్రభుత్వం 45 నూతన సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేశాము.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రి గారు 2006–07 లో రూ. 3184.34 కోట్లు, 2007–08 లో రూ. 381.97 కోట్లు ఇచ్చారు. ఇది గ్రామ పంచాయితీలకు, మండల ప్రజా పరిషత్తులకు, జిల్లా ప్రజా పరిషత్తులకు ఏ ప్రపోర్షనేట్‌లో పంపిణీ చేశారు? రెండవది ఎర్స్ట్ వైర్ తాలూకాలలో సబ్–రిజిస్ట్రార్ ఆఫీసులను పెట్టారు. కోడూరు , కడప జిల్లాలో ఎర్ట్స్ వైర్ తాలూకాయే, కాని అక్కడ సబ్–రిజిస్ట్రార్ ఆఫీసు పెట్టలేదు. పెట్టే అవకాశాలు ఏవైనా వున్నాయా?

శ్రీ జె. రత్నాకర రావు : అధ్యక్షా, రెజిస్ట్రేషన్ కార్యాలయాలు ఏవైతే వున్నాయో వాటికి గతంలో కన్నా 45 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పెంచామండీ. అలాగే, 10 రెజిస్ట్రేషన్ కార్యాలయాలను పెంచాము. పెద్ద తాలూకాలలో ఉన్నటువంటివే కాకుండా అదనంగా ఇప్పుడు పని భారం పెరిగింది. ఇదివరకు వున్నటువంటి పరిస్థితిలో గ్రామీణ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎవరూ వచ్చే వారు కాదు. కాని ఈ రోజు

భూముల ధరలు విపరీతంగా పెరగడం మూలంగా ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చి తమ భూములను రిజిస్టరు చేయించుకుంటున్నారు. కాబట్టి, ఈ రోజు అక్కడ పని భారం బాగా పెరిగింది. కాబట్టి కార్యాలయాలను అదనంగా ఇస్తున్నాం. మరి గ్రామ పంచాయితీలకు, మునిసిపాలిటీలకు సంబంధించి ప్రశ్నలో వారు అడగలేదు కాబట్టి , ఆ విషయం నా వద్దలేదు.

మొత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు 432, ప్రభుత్వ భవనాలలో వున్న కార్యాలయాలు 148, ప్రైయివేటు భవనాలలో వున్న కార్యాలయాలు 284. ప్రభుత్వ భవనాలు కొత్తవి నిర్మాణంలో వున్నవి 10 . అలాగే ట్రాన్స్ఫర్ డ్యూటీ అన్నది వసూలు చేయబడుతుంది. అది లోకల్ బాడీలకు ఇవ్వడం జరుగుతుంది. రేషియో ఎంత అనేది కూడా మీరు అడిగిన ప్రశ్నలో లేదు. ఆ విషయాలను నేను తెలుసుకుని తమకు ఇన్ఫర్మేషన్ను పంపిస్తాను. మరో విషయం మీరు మరో సబ్ రిజిస్ట్రారు కార్యాలయం కావాలని అడిగారు, అక్కడ వున్న పని భారాన్ని బట్టి , ఆ వివరాలు తెలుసుకుని అవసరం అయితే అక్కడ ఆ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం.

ఉ.11.40

**బియ్యం ధరల పెరుగుదల**

ప్రశ్న నెం.(39) 1668

సర్వ శ్రీ దాడి వీరభద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, మల్లుల లక్ష్మీనారాయణ

గౌరవ నీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మార్కెట్లో బియ్యం ధర పెరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) రైతుల పేరున వ్యాపారవేత్తలు ఇతర రాష్ట్రాలకి బియ్యం ఎగుమతి చేసిన కారణంగా బియ్యం ధర పెరిగిందా?

ఇ) మిల్లర్లు కోరిన విధంగా జిల్లాల మధ్య పర్మిట్ వ్యవస్థ తొలగించినప్పటికీ ధరల పెరుగుదలకు కారణాలేమిటి?

ఈ) ధరలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డి)

అ) అవునండీ.

ఆ) ఇ)ఈ) వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసన పరిషత్తు ప్రశ్న నెం.1688 (ఆ),(ఇ),(ఈ) అంశాల క్లాజ్ (ఆ)కు సమాధానంగా వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

**బియ్యం ధర పెరుగుదలకు గల కారణాలు**

i) వరి కనీస మద్దతు ధర (ఎంఎస్పి) పెరుగుదల

ii) పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల కారణంగా రవాణ ఛార్జీల పెరుగుదల, ద్రవ్యోల్బణం, ప్రక్క రాష్ట్రాలు,
దేశాల నుండి డిమాండ్ మొదలగునవి.

iii) ఇతర రాష్ట్రాలకు ధాన్యం తరలింపు.

iv) బియ్యం మిల్లర్లు, వ్యాపారుల ద్వారా లెవీ లేని బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడం.

**బియ్యం ధరల పెరుగుదల నియంత్రణ**

i) ఆమోద యోగ్యమైన ధరలకుమార్కెట్లో సరిపడ బియ్యం నిల్వలు ఉండాలనే క్రమంలో, రాష్ట్రం లోపల,రాష్ట్రం వెలుపల 2:1 దామాషాలో మిల్లర్ల ద్వారా లెవీ లేని బియ్యం విక్రయాన్ని క్రమబద్ధీకరించడం.

ii) స్టాకు పరిమితుల క్రమబద్ధీకరణ క్రమంలో బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, నూనెలు వంటనూనె విత్తనాలకు సంబంధించి 2008, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ సరకుల డీలర్ల (లైసెన్సింగ్, నిల్వలు, క్రమబద్ధీకరణ) ఉత్తరవులను జారీ చేయడమయ్యింది.

iii) ఒక్క రైస్ మిల్లర్ నుంచి ఇంకొక్క రైస్ మిల్లర్కు: ఒక వ్యాపారి నుండి మరో వ్యాపారికి, బియ్యం విషయంలో పన్ను
మినహాయంపు అర్హత బదిలీ చేయడానికి మిల్లర్లు అనుమతించబడరు.

iv) లెవీ లేని బియ్యాన్ని వినియోగించడానికి రిలీజ్ సర్టిఫికెట్ కన్సైనీ పేరును మిల్లర్లు తప్పనిసరిగా సూచించవలెను.

v) రైస్ మిల్లర్లు, వ్యాపారులు, ఎగుమతిదారులు భారీ స్థాయిలో స్టాకులను నిల్వ ఉంచకుండా, తమ సొంత లేదా
అద్దె ఎఎంసి గోడౌన్లలో నిల్వ చేసిన వరి, బియ్యం స్టాకు స్థితిని తనిఖీ చేయడం.

vi) 1984, ఆంధ్రప్రదేశ్ బియ్యం సేకరణ (లెవీ) ఉత్తరువులలోని నియమాలను ఉల్లంఘించకుండా, సేకరణ విధానం ప్రకారంగా ఖచ్చితంగా లెవీ లేని బియ్యాన్ని వినియోగించేందుకు రాష్ట్రంలో విక్రయానికి లభ్యంగా ఉన్న
బియ్యాన్ని తెలుసుకొనడం కోసం, రాష్ట్రం లోపల, వెలుపల, లెవీ లేని ఉచిత బియ్యం వినియోగాన్ని పర్యవేక్షించడం.

vii) వరి, బియ్యం, ఇతర అత్యవసర సరకుల అనధికార తరలింపులను నియంత్రించేందుకు, రాష్ట్రంలోని సరిహద్దుల
చెక్పోస్ట్లను పటిష్టపరచడం.

viii) ఇతర రాష్ట్రాలకు బియ్యం నిల్వల తరలింపు పై ఖచ్చితమైన నిఘాను ఉంచడం.

ix) రైస్ మిల్లర్లు, వర్తకుల పై తనిఖీలను నిర్వహించి, 1984 ఎపిఆర్పి (ఎల్) ఉత్తరువులోని నిబంధనలను ఉల్లంఘించినట్లయితే, ధాన్యం బియ్యం, నూకలను జప్తు చేయడమవుతున్నది.

x) రైతు బజార్లు, మిల్ పాయింట్స్ ద్వారా 25 కిలోల వరిల వరకు కిలో ఒక్కింటికి రూ.14/-, రూ.16/-ల వంతున విక్రయించడం అన్ని జిల్లాలలో జాయింట్ కలెక్టర్లు సూచించిన విధంగా రైతు బజార్లు, కౌంటర్ల ద్వారా,
తెల్ల, గులాబీ కార్డు వారికి ప్రతి కార్డుకి 5 కిలోల చొప్పున సోనా మసూరి, బిపిటి రకాల బియ్యాన్ని కిలో

ఒక్కింటికి రూ.18/-ల వంతున విక్రయంచడమవుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, బియ్యం మార్కెట్‌లో ఒక్కసారిగా లారీకి లక్ష రూపాయలు పెరిగి, మార్కెట్ రేట్‌లో బియ్యం ధర కేజీ రూ.30 అమ్మేటటువంటి పరిస్థితి వచ్చింది. దీని కొరకు ప్రభుత్వం విజిలెన్స్ దాడులను పెంచడం అభినందనియం. అయితే, విజిలెన్స్ దాడులలో ఎంత బియ్యాన్ని, ఎంత ధాన్యాన్ని సీజ్ చేశారు? సీజ్ చేసిన దానిని ప్రజా పంపిణీ నిమిత్తం తరలించారా? లేదా? లేదా ఏమిచేశారు? తరువాత మిల్లర్స్ లెవీ క్రింద ఇవ్వాల్సిన ధాన్యాన్ని, బియ్యాన్ని వారు ఎఫ్.సి.ఐకి ఇవ్వగా, మిగిలిన దానిని ఓపెన్ మార్కెట్‌లో అమ్ముకోవచ్చు అనే నిబంధన ఉది. కాని, దానిని దుర్వినియోగం చేస్తూ, లెవీ కూడా ఇవ్వకుండా, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తరలిస్తున్న పరిస్థితులలో, దానిని అరికట్టడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? అలాగే రైతుల పేర్లతో ఇతర ప్రాంతాలకి, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే విధానం ఉంది. దానిని అడ్డంగా పెట్టుకొని మిల్లర్స్ పై ప్రాంతాలకు తరలించడం వల్లే, ఈ రేట్లు రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన విషయం వాస్తమేనా? ఆ విధంగా ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు, బియ్యాన్ని గాని ధాన్యాన్ని గాని, పప్పులు ఉప్పులు గాని తరలించకుండా ఏవిధమైన కఠినమైన చర్యలు మీరు తీసుకోబోతున్నారు?

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డిః అధ్యక్షా, ఇప్పటివరకు రాష్ట్రంలో 2.2 లక్షల మెట్రిక్ టన్నుల రైస్ అండ్ ప్యాడీని సీజ్ చేయడం జరిగింది. ఇది సుమారు రూ.333 కోట్ల ఖరీదు అవుతుంది. అతేకాకుండా, ఈ మధ్య విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ మార్కెట్ జరుగుతున్నదానిని, గోడౌన్స్‌లో మిల్లర్స్ ఎక్కువగా దాచి ఉంచిన దానిని వెలికితీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఏవిధమైన తాత్సారము లేదు. కఠినంగా వ్యవహరిస్తున్నాము. ఏ మిల్లర్నూ ఉపేక్షించేది లేదు. కచ్చితంగా ప్రతి మిల్లరూ కూడా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 75.25 ప్రకారం లెవీ బియ్యం ఇచ్చిన తరువాతనే, రాష్ట్రంలో 2ః1 ప్రకారం అమ్మవలసిన పరిస్థిత ఉన్నది. ఇవ్వాళ బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్రం కొన్ని నియంత్రణ చర్యలు తీసుకుంది. ఒకటి, ఆమోదయోగ్యమైన ధరలకు మార్కెట్‌లో సరిపడా బియ్యం నిల్వలు ఉండాలనే క్రమంలో రాష్ట్రం లోపల, వెలుపల 2ః1 దామాషాలో మిల్లర్ల ద్వారా లెవీ లేని బియ్యాన్ని విక్రయించడం క్రమబద్ధం చేయడం జరిగింది. దీనివల్ల ధరలు తరుగుదల ప్రారంభమైయ్యింది. స్టాక్ పరిమితులను క్రమబద్ధీకరించే క్రమంలో బియ్యం, గోదుమలు, పప్పు దినుసులు, వంట నూనెలు, విత్తనాలకు సంబధించి 2008 ఆంధ్రప్రదేశ్ సరుకుల డీలర్ల లైసెన్స్ నిల్వల ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఈవిధమైన చట్టాన్ని కూడా తీసుకు రావడం జరిగింది.

అంతేకాకుండా, ఒక రైస్ మిల్లర్ నుంచి మరొక రైస్ మిల్లర్‌కు, ఒక వ్యాపారి నుంచి మరొక వ్యాపారికి, బియ్యం విషయంలో పన్ను మినహాయింపు అర్హత బదిలీ చేయడానికి మిల్లర్లు అనుమతించబడరు. అదేవిధంగా, లెవీ లేని బియ్యాన్ని వినియోగించడానికి రిలీజ్ సర్టిఫికెట్‌లో కన్‌సైనీ పేరును, మిల్లరు తప్పనిసరిగా సూచించవలెనని కూడా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా, రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులు, ఎగుమతి దారులు, భారీ స్థాయిలో స్టాకును నిల్వ ఉంచకుండా, తమ సొంత లేదా అద్దె ఎ.ఎం.సి గొడౌన్లలో నిల్వ చేసిన వరి, బియ్యం స్టాక్ స్థితిని తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల వల్ల ధరల పై ప్రభావం చూపి, ధరలు తగ్గుముఖం పట్టినాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1984 బియ్యం సేకరణ (లెవీ) ఉత్తర్వులలోని నియమాలను ఉల్లంఘించకుండా, సేకరణ విధానం ప్రకారం ఖచ్చితంగా లెవీ లేని బియ్యాన్ని వినియోగించుకునేందుకు రాష్ట్రంలో విక్రయానికి లభ్యంగా ఉన్న బియ్యాన్ని తెలుసుకోవడం కోసం, రాష్ట్రం లోపల, వెలుపల లెవీ లేని ఉచిత బియ్యం వినియోగించడం పర్యవేక్షించడం జరిగింది. వరి, బియ్యం, ఇతర అత్యవసర సరుకుల అనధికారిక

తరలింపులు నియంత్రించేందుకు, రాష్ట్రంలోని సరిహద్దుల చెక్ పోస్ట్‌లను కూడా పటిష్టపరచడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు బియ్యం నిల్వల తరలింపు పై ఖచ్చితమైన నిఘాను ఉంచడం జరిగింది. రైస్ మిల్లర్లు, వర్తకుల పై తనిఖీలను నిర్వహించి, 1984 ఎపిఆర్‌పి(ఎల్) ఉత్తరువులోని నిబంధనలను ఉల్లంఘించినట్లయితే, ధాన్యం బియ్యం, నూకలను జప్తు చేయడమవుతున్నది.

రైతు బజార్లలో కొంత వెసులుబాటు కలిగించాలని, రాష్ట్రంలో గౌ.ముఖ్యమంత్రిగారు ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, వారి సూచనలను తీసుకొని, తద్వారా రాష్ట్ర మొత్తం మీద కొంత వెసులుబాటు కలిగించాలని, సుమారు 992 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. దానిని వివరణాత్మకంగా మీకు తెలియజేస్తాను. శ్రీకాకుళంలో 51 కౌంటర్లు ఓపెన్ చేయడం జరిగింది. ఈ కౌంటర్లలో సూపర్ ఫైన్ 39.95 క్విటాలు, గ్రే డ్-ఎ 354, 14 క్వింటాలు, కామన్ 179, వెరసి 618 క్వింటాలను ఇప్పటివరకు పంపిణీచేయడం జరిగింది. అదేవిధంగా, విజయనగరంలో 91 స్టాల్స్ ఓపెన్ చేసాము. గ్రేడ్-ఎ 1,118 క్వింటాలు, కామన్ 1,262 క్వింటాలు వెరసి 2,080 క్వింటాలు పంపిణీ చేయడం జరిగింది. విశాఖపట్నంలో 119 స్టాల్స్ ఓపెన్ చేయడం జరిగింది. 387 సూపర్ ఫైన్, 918 గ్రేడ్-ఎ, 10 వేల క్వింటాలు కామన్, వెరసి 11,315 క్వింటాలు పంపిణీ చేయడం జరిగింది. తూర్పు గోదావరిలో 129 కౌంటర్స్ ఓపెన్ చేస్తే, 10,010 సూపర్ ఫైన్, 23 గ్రేడ్-ఎ, 35 వెరసి ఈ విధంగా రాష్ట్ర నలుమూలలా 992 కౌంటర్లు ఓపెన్ చేస్తే, ఇప్పటివరకు 10,117 సూపర్ ఫైన్, 1,182 గ్రేడ్-ఎ, 16,567 వెరసి 35,552 క్వింటాలు పంపిణీ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఏవరైనా సూచిస్తే, ఇంకా కొన్ని కౌంటర్లు ఓపెన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, కౌంటర్లు ఓపెన్ చేసేదానికంటే, already there are depots. చౌకధరల దుకాణాలున్నాయి, ఆ డిపోలలోనే అదనముగా ఈ కౌంటర్లను ఓపెన్ చేస్తే, ప్రజలందరికీ ఉపయోగంగా ఉంటుంది. ఏ వార్డ్‌కి ఆ వార్డు, ఏ గ్రామానికి ఆ గ్రామం ఉపయోగపడేలా ఉంటుంది. ఎక్కడికో వేరే కౌంటర్ల దగ్గరకు వెళ్లే పిరిస్థితి ఉండకుండా, ప్రజలకు కన్వీనియంట్‌గా ఉంటుంది. రెండవది, సీజ్ చేసిన దానిని వినియోగించారా లేదా? వినియోగించనట్లయితే ఏమి చేశారు? అనేది మంత్రిగారి సమాధానంలో చెప్పలేదు. తరువాత ఇతర రాష్ట్రాలకు ఇంకా తరలి వెళ్లుతున్నాయి. చెక్ పోస్ట్‌ల దగ్గర కూడా దుర్వినియోగం జరుగుతుంది, అవినీతి జరుగుతుంది. కాబట్టి, వాటిని అరికట్టడానికి ఇంకా, ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు. ప్రస్తుతం ఉన్న చర్యలు చాలవని తెలియపరుస్తున్నాను.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియపరిచేది. ఈ సీజ్ చేసిన బియ్యంలో ఒక్క నూక కూడా పాలుపోకుండా, మొత్తాన్ని పి.డి.యస్‌లోకి తీసుకొచ్చి, పేద వర్గాల వారికి పంపిణీ చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అదేవిధంగా, ఇంకా ప్రతి రైస్ మిల్లర్ దగ్గర ఇన్స్‌పెక్షన్ జరిపించి, ఎంత ప్యాడీ ఇంకా వాళ్ల దగ్గర ఉన్నదనేది కూడా సేకరిస్తున్నాం. సుమారు 38 లక్షల ప్యాడీ వారి వద్ద availability ఉందనే సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. తగిన నిర్ణయం త్వరలో తీసుకొని, తగిన చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా, గౌరవ సభ్యులు సూచనలను ఖచ్చితంగా ఎగ్జామిన్ చేస్తాము. మన రాష్ట్రానికి దగ్గరగా ఉన్న రాష్ట్రాలలో కూడా ఆహార సమస్య ఎక్కువగా ఉంది కాబట్టి, ఆ రాష్ట్రాలలో ఉన్న పేద ప్రజలకు కూడా ఆహార భద్రత కల్పించే ఉద్దేశంతో అక్కడఉన్న వారి కోరిక మేరకు, అక్కడక్కడ కొన్ని లారీలు వెళ్లుతున్నాయిని సభ్యులు చెబుతున్నారు. అలాంటిది ఏమైనా కచ్చితమైన ఆధారం సభ్యుల దగ్గర ఉంటే

తెలియపర్చండి. వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటాం. At the same time, the Government is taking all the necessary steps to distribute the seized food grains through Public Distribution System (PDS). Surprise inspections and raids will be continued. Further, in this connection, I request all the Hon'ble Members of this august House that if any information with regard to black-marketing or hoarding of food grains is brought to the notice of the Government, we will definitely take action and that nobody will be spared however big they are.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఒక్క నూక కూడా పోకుండా చేస్తున్నారంట.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డి: మేము కాపలా కాస్తున్నాం. మీరూ కూడా మాకు సహకరించండి.

శ్రీ డి.రాజేశ్వర్ రావు: అధ్యక్షా, స్వర్ణ మసూరి, కర్నూల్ రైస్, బాపట్ల రైస్ ఇంకా రైతుల దగ్గర కొన్ని వందల వేల టన్నుల ప్యాడీ ఇప్పటికీ నిల్వ ఉన్నది. కాబట్టి, దానిని వారి నుండి కొనుగోలుచేసిన మిల్లర్స్, మిల్లింగ్ చేయడం లేదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు బి.చంగల్రాయుడు గారు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కాబట్టి, రైతుల దగ్గర ఉన్న ప్యాడీని ప్రత్యేకంగా కొనుగోలు చేసి, మిల్లింగ్ చేసి, అమ్మినట్లయితే, సాధారణ ప్రజానీకానికి తక్కువ రేటుకు దొరికే అవకాశం ఉంది. నార్త్ ఇండియాలో బాసుమతి రైస్, ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల, అక్కడ రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్స్‌పోర్ట్ చేయకుండా బ్యాన్ ఉండడం వల్ల, రైతులు చాలా నష్టపోతున్నారు. గత సంవత్సరం, సూపర్ ఫైన్ ప్యాడీ క్వింటా రూ.1200/- ఉంది. ఈ సంవత్సరం క్వింటా రూ.800/- ఉంది. కాబట్టి, క్వింటాకి రూ.400/- రైతులు నష్టపోతున్నారు. రైతులను ఆదుకునే ప్రభుత్వం కాబట్టి, ఎక్స్‌పోర్ట్‌కు పర్మిషన్ కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.50

శ్రీ కాసు వెంకట క్రిష్ణారెడ్డి : అధ్యక్షా, ధరలను అదుపులో పెట్టడానికి ధరలను తగ్గించడానికే ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది . ఇవ్వాళ 999 కౌంటర్స్ ఓపెన్ చేసి తక్కువ ధరకు అమ్మించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం వల్లే ఇప్పుడు ధరలు తగ్గు ముఖం పడుతున్నాయి . ఖచ్చితంగా ధరలు తగ్గుతాయి అధ్యక్షా.

శ్రీ డి.రాజేశ్వర్ రావు: అధ్యక్షా, సోనా మసూరి, బాపట్ల రైస్, కర్నూల్ ప్యాడీ ఇప్పటికీ రైతుల దగ్గర ఉన్నది . Last year రూ.1200/- వరకు పర్ క్వింటాల్ అమ్మడం జరిగింది . రైతుల దగ్గర ప్రొక్యూర్‌మెంటు చేశారు . ఈ సంవత్సరం రూ.800/- కూడా రావడం లేదు . రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల దగ్గర ప్యాడీ అలాగే పెట్టుకుని ఉన్నారు . కాబట్టి ప్రత్యేకంగా గవర్నమెంటు దీన్ని పర్చేజ్ చేస్తుందా?

(అంతరాయం)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: అధ్యక్షా, రైతుల దగ్గర ధాన్యం ఉన్నప్పుడేమో తక్కువ ధర ఉంటున్నది. ఈరోజు మా సభ్యుడు చెప్పినట్లుగా రూ.800/- పర్ క్వింటాల్ కాకపోయినా రూ.1000/- పర్ క్వింటాల్ పోతున్నా దాన్ని మిల్లింగ్ చేస్తే అయ్యే ఖర్చు Rs.12/- or Rs.13/- రావాలి కాని అది Rs.20/- or Rs.22/- బహిరంగ

మార్కెట్‌కు వస్తున్నది, డైరెక్టుగా మిల్లర్స్ వారు క్వింటాల్ మీద చాలా పెద్ద మొత్తంలో లాభాలు చూసుకుంటున్నారు, కాబట్టి ధరలు పెరుగుతున్నాయి. మిల్లర్స్ కూడా అసోషియేషన్స్ పెట్టుకొని వాళ్లు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తున్నది కాబట్టి దానిపైన నియంత్రణ చేయడానికి ఇప్పుడు చేస్తున్నటువంటి దాడులు చాలా నిమిత్త మాత్రంగా ఉన్నాయి, ఇంకా పెద్ద మొత్తంలో దాడులు చేయాలి, లక్షలాది క్వింటాళ్ల ధాన్యం వాళ్ల మిల్లులలో పడి ఉన్నాయి, కాబట్టి ధరలు నియంత్రణ చేయడానికి ఇప్పుడు ఉండేటటువంటి యంత్రాంగం అక్కడ ఉండేటటువంటి జిల్లాలనుంచి కాకుండా పక్క జిల్లాల నుంచి పంపించి దాడులు చేస్తే తప్ప ఈ యొక్క రేటు కంట్రోల్ కాదని నా మాటగా చెబుతున్నాను అధ్యక్షా . దీని మీద గౌరవ మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను .

శ్రీ కాసు వెంకట క్రిష్ణారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనలు తీసుకొని already we are conducting frequent raids on the millers, who are resorting to black-marketing and hoarding. అధ్యక్షా, ఏ ఒక్క మిల్లర్‌ను వదిలేది లేదు, ఏ ఒక్క మిల్లర్‌ను ఉపేక్షించేది లేదు, సామాన్య మానవునికి నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండటానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం, కాబట్టి వాటి ఫలితంగా ధరలు తగ్గు ముఖం పడుతున్నాయి. బియ్యం అనేది మన అందరికీ తినడానికి కావాలి . ఖచ్చితంగా ఆ విధమైన ప్రక్రియకు శ్రీకారం చేపడతాం అధ్యక్షా .

## ఆక్టోపస్ కార్యకలాపాలు

ప్రశ్న నెం . 40(1676)
శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని, అలాంటి ఇతర కార్యకలాపాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఆక్టోపస్ అనే విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, ఆక్టోపస్ విభాగం కోసం జరిపిన నియామకాల సంఖ్య ఎంత?
ఇ) ఆక్టోపస్ అధికారులకు శిక్షణనివ్వడానికి అధునాతన పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి )

అ ) అవునండీ
ఆ ) ప్రస్తుతం ఈ సంస్థకు 175 మంది పోలీసు సిబ్బందిని కేటాయించడమయింది . త్వరలోనే మిగతా పోస్టుల భర్తీకి ప్రయత్నాలు జరుగుతున్నాయి .
ఇ ) 2008-2009 ఆర్థిక సంవత్సరానికిగాను పరికరాల సేకరణకు ప్రభుత్వం రూ. 5,59,50,000/- ల మొత్తాన్ని కేటాయించింది . అధికారులకు శిక్షణా కార్యక్రమం జరుగుతున్నది .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమిటంటే ఉగ్రవాదం అనేది గంభీరమైన సమస్య కాబట్టి ఒకటి రెండు నిమిషాలు నాకు ఇవ్వాలి . strait గా నాదగ్గర ఇంకొక సప్లిమెంటరీ కూడా ఉంది, ఆక్టోపస్ ఎప్పటి వరకు functioning అవుతుంది, ఇది మంచి ఉద్దేశ్యంతో పెట్టారు . సీమాంతర ఉగ్రవాదం అనేది దేశ వ్యాప్తంగా చాలా సీరియస్‌గా ఉన్నది, సిబ్బంది ఇబ్బందులు ఉన్నాయి . కొన్ని మత సంస్థలు, కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు వాళ్ల functions లో జోక్యం చేసుకొని ఇంత దేశద్రోహ కార్యక్రమానికి వాళ్లు వత్తాసు పలుకుతున్నారనే కార్యక్రమాలు ఇక్కడా అక్కడా కూడా జరుగుతున్నాయి అనేది ఉన్నది . అధ్యక్షా గోకుల్ చాట్ బండార్ కాని లుంబినీ పార్క్ గాని incidents జరిగి సంవత్సరం అవుతుంది . ఇటీవల గుజరాత్‌లో జరిగిన పేలుళ్ల సందర్భంగా కూడా సోనియా గాంధీ గారి ఆదేశంతో నేను గుజరాత్ వెళ్లినప్పుడు చిన్నపిల్లలు, నిర్దోషులు చనిపోయారు . పసి కందులు కండ్లు తెరిచి పది రోజులు, పదిహేను రోజులు కూడా కాని పిల్లలు కూడా చనిపోయారు . ఇది పెద్దల సభ కాబట్టి గంభీరంగా అందరూ అప్పీల్ చేసి ఒక సూచన అనుకోండి, మళ్లీ మీరు డీటైల్డ్ డిస్‌కశన్‌కు అనుమతి ఇస్తే ఇంకొక ఫామ్‌లో వస్తాను కాని ఆక్టోపస్ అనేదాన్ని ఇంకా more effective, more functional గా చేయాలి . ఎందుకంటే దేశ వ్యాప్తంగా అభివృద్ధి కుంటుపడే పరిస్థితి ఉంది . ఎవరికి ఎక్కడి నుంచి SMS లు వస్తున్నాయో తెలియదు, దీని గురించి awareness programmes పెట్టండి . అందరం కూడా ప్రభుత్వానికి సహకరించి , పోలీసు వ్యవస్థకు భద్రతా వ్యవస్థకు సహకారం చేస్తే తప్ప ఈ యొక్క ఉగ్రవాదం మరియు ఈ యొక్క కార్యక్రమాలు చేసే దానికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది కాబట్టి కౌంటర్ ఇంటలిజెన్స్, ఇంటలిజెన్స్ విభాగం కూడా ఇంకా more effective functioning గా ఉండాలి . ప్రభుత్వ పరంగా రాజశేఖర్ రెడ్డి గారు అనేక చర్యలు తీసుకుంటున్నారు . అభినందనీయం . కాని నేను ఈ సభ ద్వారా అన్ని స్వచ్ఛంద సంస్థలను, అన్ని పార్టీలను కోరేది ఏమిటంటే దయచేసి వ్యవస్థలో ఏమైనా లోపాలు ఉంటే చెప్పండి particular case మానవ హక్కుల ఉల్లంఘన కాని ఉగ్రవాదుల వ్యవహారంలో there is no compromise . ఇది తప్పని సరిగా అందరు చేయాల్సిందిగా హోం మంత్రిగారు ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి, ఎందుకంటే సంఘటన జరిగి సంవత్సరం అయిపోయింది . నిందితుల ఊహాచిత్రాలు కూడా ఉన్నాయి కాని ఇంతవరకు పట్టుపడలేదు . ఇంకా effective గా చేసి అధికారులను కూడా బాధ్యులను చేసి ఇంకా more vigilance, more effectiveness, more awareness దేశవ్యాప్తంగా సీమాంతర వ్యవహారం, modules packing చేయడంలో ఇబ్బందులు జరుగుతున్నాయి కాబట్టి కనిపెట్టడంలో ఈ యొక్క ఆకతాయిలు జరుగుతున్నాయి కనుక దయచేసి అధ్యక్షా మంత్రి గారు పటిష్టమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను . ఆక్టోపస్ ఎప్పటి వరకు పటిష్టం చేస్తారో చెబితే బాగుంటుందనేది నా అభిప్రాయం . ఎందుకంటే ఉగ్రవాదులు కూడా చాలా అడ్వాన్సుడు టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు . దానికి కౌంటర్‌గా మీరు ఇంకా ఏం చర్యలు తీసుకుంటున్నారు. కోబ్రా నక్సలిజాన్ని దేశ వ్యాప్తంగా అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిన్ననే కాంబ్యాక్ట్ బెటాలియన్ అనే ఫోర్సును పదివేల సిబ్బందితో ఏర్పాటు చేసింది . దానితోపాటు మనది కూడా one of the best police వ్యవస్థ . ఇటీవల కొంత గ్రేహౌండ్స్ సబ్జెక్టు జరిగినా ఇంకా మెరుగైన సేవలతో ఉగ్రవాదాన్ని కౌంటర్ చేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను . ఆక్టోపస్ ఫంక్షనింగ్ ఎప్పటిలోగా అమలు చేస్తారనేది గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, OCTOPUS functioning already జరుగుతున్నది . 1600 మందిని సుమారు దీనికి సేకరించాలి . డిప్యుటేషన్ పద్ధతిలో దీన్ని సేకరిస్తున్నాం . వివిధ యూనిట్లలలో APSP, AR, Civil నూతనంగా రిక్రూట్ అయిన వాళ్లు, రిక్రూట్ అయిన వాళ్లనుండి వారియొక్క ability, merit, character and background వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని వారియొక్క విల్లింగును కూడా దృష్టిలో

పెట్టుకొని డిప్యుటేషన్‌పైన ఈ సంస్థకు అప్పజెప్పాలి . ఇప్పటి వరకు 175 మందిని అప్పచెప్పాం . సంస్థ ఫంక్షనింగ్ చేస్తోంది . కాని మీరు సూచించిన ప్రకారం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం కొరకు త్వరగా వీటిని పూర్తి చేయడంతో పాటు ఇది effective గా ఫంక్షన్ చేసి రంగంలోకి దిగాలనేది మీ యొక్క ఆత్రుత . అందుకు ప్రభుత్వం మీ సూచనను స్వీకరిస్తుంది . అందుకు తగ్గట్టుగానే మీ ప్రశ్న వచ్చే ముందే as soon as possible ఈ మొత్తాన్ని భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సెక్రటరీ గారికి నా నోట్ పంపడంతో పాటు time to time monthly review చేసి సాధ్యమైనంత త్వరగా first phase లో మూడు, నాలుగు వందల మందినైనా రిక్రూట్ చేసి వెంటనే ట్రైనింగ్ మరియు ఇతర కార్యక్రమాలు మొదలు పెట్టడానికి ప్రభుత్వం ఆదేశించింది. సత్వరం ప్రభుత్వం దీనిపైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 12.00

SRI TIRUMALA SRINIVASULU: Sir, I would like to underline whatever is said on the question of the bomb blast. In the light of the Lumbini Park Bomb blast and danger from the extremists, our response has been very lukewarm. We had two, three terrorist activities happened here. Major causalities have taken place. But, still we have not been able to alert. There is a concern among the people. There is a concern among the Police, that we have not been able to start the organization which has been thought of. The people are thinking that it is still not taken up, i.e.,OCTOPUS. We have grand name, but it has not started its functioning. That is the concern. So, what is the type of security that we can give to the people, when the functioning is not known to the people? It has only 175 people. How can you get small contingent to work? It is not possible. So I would like to impress on the Home Minister that it has to be taken up very expeditiously, it does't brook any delay and it has to be functional and we have to show some results. If we do not achieve these things, it will be very dangerous for us and we have to be ready to face a very catastrophe of tragedy in future because very recently about a week or ten days back, it is learnt that the entire Thaliban has moved into Pakistan. So, the danger is quite imminent and that our response has not been adequate. The danger is looming large. I would like to impress once again upon the Home Minister, Sir, your reply to the execution of warrants was excellent. But, this, I am not very much satisfied.

MR. CHAIRMAN: Now, the Question is over. Next Item under rule 311 regarding the breach of vagu in Khammam District.

**311 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము**

**ఖమ్మం జిల్లాలోని పాలెంవాగు ప్రాజెక్టుకు పడిన గండి గురించి**

* * *

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఖమ్మం జిల్లా, భద్రాచలం ప్రాంతం, వెంకటాపురం మండలంలోని మల్లాపురం గ్రామ సమీపంలోని పాలెంవాగు ఏదైతే వుందో అది మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వాగుకు తేది. 04.08.2008న గండిపడి మొత్తం వాగు కొట్టుకుపోవడం జరిగింది. మొత్తం పదహేను గ్రామాలకు నష్టం వాటిల్లింది. Same project 2006వ సంవత్సరంలో August, 4th న అదే స్థలంలో గండి పడడం జరిగింది. ఈ విషయాన్ని ఇప్పటికే గౌరవ ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఇప్పటికే ప్రభుత్వం జల యజ్ఞాన్ని బ్రహ్మాండంగా చేసి, ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతుంది. ఎన్నో ఆరోపణలున్ననూ, ప్రాజెక్టుల వద్దే చర్చ పెట్టినా, ఆరోపణలు బుజువు కాలేదు. ఇట్లాంటి incidentలు జరగడం వలన కాంట్రాక్టర్ అలక్ష్యం, నిర్లక్ష్యం వలన, నిర్మాణంలో నాణ్యతా లోపం కారణంగా, prima facie, మావద్దనున్న సమాచారం ప్రకారం, ఇంజనీర్లు ఇ.ఇ., డి.ఇ.ఇ. యొక్క సమన్వయలోపం వలన అక్కడ ఆ విధంగా జరిగింది. కేవలం జిల్లా కలెక్టరు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు అడ్వాన్సుగా రెండు రోజుల ముందుగానే అక్కడి నుండి ప్రజలను ఖాళీ చేయించిన మూలాన అక్కడ ప్రాణ నష్టం జరగలేదు. ఇంత ఓపెన్‌గా ఇంజనీర్ల వల్ల జరిగిన తప్పు కారణాన, అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లపై చర్య తీసుకోవడమే కాకుండా పనులు చేసినటువంటి కాంట్రాక్టరును బ్లాక్‌లిస్టులో వుంచి అరెస్టు చేయాలని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ ప్రాజెక్టు విలువ రూ. 70.00 కోట్లు. ప్రాజెక్టు వల్ల పది వేల ఎకరాలు ఇరిగేట్ అయ్యే పరిస్థితి వుంది. అక్కడి గిరిజన గ్రామాల్లో ఈ ప్రాజెక్టు ముంపునకు గురైందనే భయానక పరిస్థితి నెలకొని వుంది. గ్రామస్థులు ముందే ప్రమాదముందని సూచించినా గాని అక్కడ డి.ఇ.ఇ., ఇ.ఇ., లు అందుబాటులో లేకపోవడం వలన నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు ప్రమాదానికి గురైంది. విచారణకు వెళ్లిన ఇంజనీర్లు కూడా సరైన విధంగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంజనీర్లు, ఇంజనీర్లు పరస్పర అవగాహనకు రావడంమూలన, ప్రమాదం లూజ్ సాయిల్ వల్ల జరిగిందని, రెండు పర్యాయంలు లూజ్ సాయిల్ వల్ల జరిగిందని, construction బాగుందని, technicalities బాగుందని, third party inspection బాగుందని చెప్పి, కేవలం లూజ్ సాయిల్ వల్లనే ప్రమాదం జరిగిందని నివేదికలు ప్రభుత్వానికి ఇవ్వడం చాలా శోచనీయం. దీన్ని తీవ్రంగా పరిగణించి, గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి చర్య తీసుకోవాల్సిందిగా మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. తీసుకునేటటువంటి చర్య అందరికి ఉదాహరణగా వుండాలి. అందరికి మాడల్‌గా వుండి, అధికారుల్లో భయం భక్తులతో take it granted గా కాకుండా వుండాలని తెలియజేస్తూ, అలాగే construction లో నాణ్యత వుండాలని గౌరవ ముఖ్య మంత్రి గారు on record చెప్పడం జరిగింది. నాణ్యతా లోపం ఎక్కడైనా కనిపిస్తే ఎవరిని ఉపేక్షించబోమని అధికారులకు ముఖ్య మంత్రి గారు చెప్పడం జరిగింది. ప్రభుత్వ పరంగా మంత్రిగారు దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవల్సిందిగానూ, అలాగే తీసుకోకపోతే ఎప్పటిలోగా అధికారులపై చర్యలు తీసుకుంటారో తెలియజేయవల్సిందిగా మీ ద్వారా ఈ సందర్భంగా వచ్చినటువంటి చర్చలో తెలియజేయుచున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(భారీ నీటి పారుదల శాఖ మంత్రి): అధ్యక్షా, సభకు వివరణ పూర్తి పాఠం నాలుగు పేజీలు ఇచ్చాను. హౌస్‌లో కూడా వుంచడం జరిగింది. చదవమంటే పాఠం పూర్తిగా చదువుతాను. లేదంటే salient features గురించి చెబుతాను. పాఠం తెలుగు, ఇంగ్లీషు బాషల్లో ఇవ్వడం జరిగింది.

ఖమ్మం జిల్లా, వెంకటాపురం మండలం, మల్లాపురం గ్రామ సమీపంలో పాలెంవాగుపై పాలెంవాగు ప్రాజెక్టును నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని 2005 మార్చి లోపల నిర్మాణ సంస్థలతో ఒప్పందాలు

ఖరారైనాయి. దీని విలువ రూ. 58.465 కోట్లైతే, ఒప్పందం విలువ మాత్రం రూ. 47.9457 కోట్లు which is about (-) 17.99 %కు ఈ నిర్మాణ సంస్థ కోట్ చేసింది. తరువాత బేసిక్‌గా సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, వీళ్లిచ్చిన డిజైన్సును పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్మాణానికి అనుమతినిచ్చారు. నిర్మాణ సమయంలో పూర్తిగా నిర్మాణం కాకముందే ఇక్కడ + 136 మీటర్ల ఎత్తు గల కట్టలు కట్టాల్సిన సందర్భంలో + 126 మీటర్ల ఎత్తు వరకు కట్ట కట్టిన సమయాన వర్షాలు రావడం, వర్షపు నీరు కట్ట పైనుండి పోవడం, అది మొదటి దఫాగా 2006వ సంవత్సరంలో కోతకు గురికాబడింది. ఇది పూర్తిగా నిర్మాణ సంస్థ వర్షాకాలం లోపల పూర్తి చేయకపోవడం తరువాత దీని వల్ల కోత సంభవించింది కాబట్టి ప్రభుత్వానికి ఫైనాన్షియల్ బర్డన్ పడకుండా, నిర్మాణ సంస్థదే బాధ్యతగా గుర్తిస్తూ ఒక్క నయా పైసా అదనంగా చెల్లించకుండా మిగితా నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం నిర్మాణ సంస్థను ఆదేశించింది. ఈ ఆదేశాలతో పాటు డైరెక్టర్ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారిని తరువాత మన నిపుణులను మళ్లీ కోతకు గురైన ప్రాజెక్టు ప్రాంతానికి పంపించి, ఇంకా ఏమైనా లోపాలున్నాయా పరిశీలన చేయించమని ప్రభుత్వం ఆదేశిస్తే, నిపుణులు దాదాపు ఏడు సార్లు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి ఫైనల్‌గా ఈ ప్రాజెక్టుకు డిజైన్లు ఆమోదం పొందారు. ఈ ఆమోదం పొందిన తరువాత 25.5.2008 నుండి ఈ ప్రాజెక్టులోకి నీరు చేరడం ఆరంభమైంది. 21.7.2008 నాటికి ప్రాజెక్టు నీటి మట్టం + 126.10 మీటర్లకు చేరుకుంది. అదే స్థాయి నీటి మట్టాన్ని 2.8.2008 వరకు నిర్వహించబడింది. అయితే 3.8.2008 తేది మధ్యాహ్నం 1.00 గంటకు త్వరగా వచ్చిన వర్షాల వల్ల రిజర్వాయర్‌లో నీటి మట్టం వడి వడిగా పెరిగి 4.8.2008 తేది తెల్లవారుజాము వరకు + 131.70 మీటర్లకు చేరింది. అంటే + 136.00 మీటర్లు మట్టి డ్యాము టి.బి.ఎల్. ఏది ఏమైనా 4.8.2008వ తేదీన ప్రాజెక్టుకు పగుళ్లు ఏర్పడి, అవి చివరిగా పెద్దవై అదే రోజు ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ప్రాజెక్టుకు పెద్ద గండి పడడం సంభవించింది. ఇది ఆరు గ్రామాలలో నివసిస్తున్న సుమారు 250 మందిని రెండు రోజుల పాటు పునరావాస కేంద్రానికి తరలించి, ప్రాణ నష్టం జరుగకుండా చేయడం జరిగింది. ఇంకా ప్రాజెక్టు నిర్మాణ దశలో వున్నది. ప్రభుత్వం స్వాదీనంలోకి తీసుకోలేదు కాబట్టి దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ఎవరైతే బాధ్యులవుతారో వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తప్పనిసరిగా కసరత్తు చేస్తుంది. దీనిలో భాగంగా ప్రాథమికంగా వున్న సాంకేతికపరమైన విషయాలైన బెడ్ జాయింట్లు, హార్డ్ క్వార్ట్‌జైట్ రాక్ అవుట్ క్రాప్ వుంది. ఛానల్ 300 మీటర్ల నుండి ఛానల్ 330 మీటర్ల వరకు + 95.00 నుండి 101.00 మీటర్ల స్థాయి వరకు రాక్ అవుట్ క్రాప్ వుందని, లూజ్ రాక్ మాస్‌ను తొలగించిన తరువాత, ఓవర్ హ్యాంగ్స్‌ను తొలగించిన తరువాత, ఈ కటాఫ్ ట్రెంచ్‌ను నింపడానికి ముందు కర్టెన్ గ్రౌటింగును చేపట్టడమైన విషయాన్ని ఈ ప్రాథమిక క్షేత్ర తనిఖీ తరువాత, ఫిజికల్ బెడ్, జాయింట్లు బయటపడిన తరువాత, నీటి ద్వారా సీపేజీ ఛానల్ ఏదైతే వుందో 330 మీటర్ల వద్ద పైపింగు ఏదైతే వుందో అది కోతకు పర్యవసానంగా గండిపడడానికి కారణమై వుండవచ్చునని అనుమానించడం జరుగుతున్నది. ఇది 14 గంటల స్వల్ప కాల పరిమితిలో 5.50 మీటర్ల మేర నీటి మట్టం ఆకస్మికంగా పెరగడం ఆ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసి వుండవచ్చని తెలియుచున్నది.

మ . 12 . 10

కటాఫ్ ట్రెంచ్‌ను నింపడానికి ముందు కర్టెన్ గ్రౌటింగులను చేపట్టడమయింది . ప్రాథమిక క్షేత్ర తనిఖీ తరువాత , ఫిజికల్ బెడ్, జాయింట్లు బయటపడిన తరువాత , రాక్‌బెడ్ జాయింట్ల ద్వారా సిపేజీ ఛానల్ 330 మీ . వద్ద పైపింగ్‌కు, డౌన్‌స్ట్రీం బండ్ తదుపరి కోతకు, పర్యవసానంగా గండిపడడానికి కారణమై ఉండవచ్చునని అనుమానించడమయింది . 14 గంటల స్వల్ప కాలపరిమితిలో 5 . 50 మీ . మేర నీటిమట్టం ఆకస్మికంగా పెరగడం ఆ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసి వుండవచ్చును .

అయినప్పటికీ వైఫల్యానికి కారణాన్ని అధ్యయనం చేసి, నివారక చర్యలను సూచించడానికి గాను ఈ శాఖకు చెందనట్టి బయటి వ్యక్తులతో సవివరమైన దర్యాప్తు జరిపించడానికై స్వతంత్ర నిపుణుల కమిటీని 12 . 8 . 2008 తేదీనాటి ఐ అండ్ సిఏడి ( మధ్య తరహా సాగునీరు – 2 ) శాఖ జివో ఆర్‌టి నెం . 1044 లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది . ఈ కమిటీకి హైదరాబాదు, జెఎన్‌టియు కు చెందిన ప్రొఫెసరు ఇ సాయిబాబా రెడి అధ్యక్షులుగా వుంటారు . ఆ కమిటీ ఈ క్రింది పరిశీలనాంశాలతో ఒక నెల లోపల తమ నివేదికను సమర్పించవలసి ఉంది .

పరిశీలనాంశాలు :

1 ఈ క్రింది అంశాల పట్ల నిర్దిష్టమైన దృష్టి సారిస్తూ, మట్టి డ్యాం గండి పడడానికి గల కారణలపై విశ్లేషించి, నివేదిక సమర్పించడం .

ఎ . అరగాణి ప్రాంతం,గరిష్ట ఫ్లడ్ డిస్చార్జి, సబ్ సాయిల్ ఎక్స్‌ప్లోరేషను, లక్షణాల దర్యాప్తు ,

బి . ఫౌండేషను ట్రీట్‌మెంటు ప్లాను వంటి డిజైను విషయాలు, మట్టి డ్యాం స్లోప్‌ల స్థిరత్వం, నిర్మాణం కోసం ప్రతిపాదించిన నేలలు, ఇతర సామగ్రుల రకాలు,

సి . నిర్మాణ అంశాలు, నాణ్యత నియంత్రణ, నిర్మాణపు పద్ధతి, ఉపయోగించిన సామగ్రుల కోసం క్వాలిటీ ఎస్యూరెన్స్ ప్లాను, కార్యక్రమం, డిజైను ప్లాన్ల అమలు, డిజైనుఅవసరాల ప్రకారం ఫౌండేషను ట్రీట్‌మెంటు ప్లాన్లు .

2 ఫౌండేషను ట్రీట్‌మెంటు, ఉపయోగించబోయే నిర్మాణ సామగ్రులతో సహా రిజర్వాయరు పునర్ నిర్మాణం కోసం తగిన డిజైనును సూచించడం .

ఈ కమిటీ, 14 .8 . 2008 తేదీన సమావేశమై, 19 .8 .2008 తేదీన ప్రాజెక్టును తనిఖీ చేసింది . వివిధ విభాగాలు అంటే సెంట్రలు డిజైను ఆర్గనైజేషను, ఎపిఇఆర్‌ఎస్, థర్డ్ పార్టీ నాణ్యత నియంత్రణ, జి ఎస్ ఐ నుండి కొంత సమాచారం, నివేదికలు, వివరాలను కావాలని ఈ కమిటీ కోరింది . ఈ కమిటీ తరువాతి సమావేశం 29 .8 . 2008 తేదీ మధ్యాహ్నం 3 .99 గం . లకు జరుగబోతున్నది . ఆ కమిటీ నివేదిక అందిన మీదట, ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది .

శ్రీ పి . నాగేశ్వర రావు : అధ్యక్షా, మొన్న వరదలు వర్షాల గురించి, చర్చ జరుగుతున్న సందర్భంగా పాలెంవాగు బ్రీచ్ అయిన అంశాన్ని ప్రస్తావించాను . అప్పుడు సమాధానం చెప్పే మంత్రి గారు లేరు . సుధాకర రెడ్డిగారు 311 ద్వారా మీ అనుమతితో ఈ విషయం సభదృష్టికి తేవడానికి ప్రయత్నం చేశారు . బ్రీచ్ అయిన ప్రతి సందర్భంలో కూడా ఏవో కారణాలు వెదికి ఎక్స్‌ప్లె

యిన్ చెయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఏమంటున్నారనే మనం డబ్బులు ఇవ్వలేదు, మనకు అప్పగించలేదు. మన ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఇచ్చే ప్రజాధనం రు. 47, 50 కోట్ల పరిస్థితి భవిష్యత్తుకు వదిలివేద్దాము. అది గిరిజన ప్రాంతం, అందునా చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి దగ్గ రగా ఉంది. ఈ వాటర్ కూడా అక్కడనుండే వస్తుంది. ఒక కొండదగ్గర చిన్నపాటి ఈ ప్రాజెక్టు కట్టారు. అది కొట్టుకు పోయింది. అన్ని కోట్లు ఎందుకు శాంక్షన్ చేశారో మాకు ఆశ్చ ర్యంగా ఉంటుంది. అన్ని కోట్లు శాంక్షన్ చేసిన తరువాత, 2006 లో చీఫ్ ఇంజనీరు రెండు సార్లు విజిట్ చేసిన తరువాత, తరువాత ఆగస్టులో ప్రారంభానికి సిద్ధం చేశారు. ఇన్ని రకా లుగా సిద్ధంచేసిన ఈ ప్రాజెక్టు వరదలు వస్తే ముందే కొట్టుకుని పోవడం జరిగింది. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న సమాధానం నేను వినదలచుకోలేదు. ఆ ఇంజనీర్లను సస్పెండ్ చేస్తారు. మళ్లీ సస్పెన్షన్ రివోక్ చేస్తారు. ఆ విధంగా పెద్ద ప్రాజెక్టుల విషయంలోనే జరుగుతున్నది. ఇప్పుడు కూడా చూస్తాము. ఇపిసి సిస్టం ద్వారా మంత్రిగారు మనం డబ్బులు పే చేయలేదు. మనకు అప్పగించలేదు. ఇంత బాధ్యతారహితంగా నిర్మాణం చేసి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోకుండా మధ్యలో సంవత్సరం గడిచినా కూడా ఆ బండ్‌ను రివిట్‌మెంట్ చేయడానికి అటువంటి ఆలోచన కూడా చేయకుండా ఉంచారు. అటువంటప్పుడు తప్పకుండా కొట్టుకుని పోతుంది. రేపు మళ్లీ ఒక ప్రమాదం వస్తుంది. ఇవన్నీ ఎప్పుడో కంట్రాక్టరు మళ్లీ వసూలు చేసుకుంటారు. ఈ కాంట్రాక్టరు నష్టపడడానికి అంగీకరించరు. మంత్రిగారు ప్రామిస్ చేశారు. మీరు లక్ష కోట్లతో ప్రాజెక్టులు తీసుకుంటున్నారు. చాలాచోట్ల నాణ్యత లేని పనులు జరుగుతున్నాయి. ప్రతి కాలువ పనులలో కూడా జరుగుతున్నది. అవి కూడా కొట్టుకుని పోతున్నాయి. ఖమ్మంజిల్లాలోని బయ్యారం ప్రాజెక్టు మన గవర్నమెంట్ వచ్చిన తరువాతే రెండుసార్లు కొట్టుకుని పోయింది. మేము కోరేది పదే పదే ఇది జరుగుతుంటే మామూలు సమాధానం కాకుండా, భవిష్యత్తులో ఇవి జరగకుండా ఉండడానికి ప్రయత్నం చేయండి. ఇక మూడవసారి కూడా కొట్టుకుని పోకుండా కొంత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, పాలెంవాగు 4 ఆగస్టు నాడు కొట్టుకుని పోయింది. నేను 6 ఆగస్టు నాడు వెళ్లి చూచివచ్చాను. ఇది నా కానిస్టిట్యుయెన్సీలోనే ఉంది. ఈ వాగు పగటిపూట కొట్టుకుని పోయింది కాబట్టి మనుషులకు అపాయం జరగలేదు కానీ, రాత్రిపూట జరిగితే ఎంతో అపాయం జరిగేదని చాలామంది భావిస్తున్నారు. ఈ విధంగా రెండుసార్లు కొట్టుకుని పోయింది. ఇంతకుముందు కొట్టుకుని పోయినదానికి కూడా ప్రభుత్వం కాంట్రాక్టరుకు రు. 14 కోట్లు ఇచ్చింది. దానికి ఆడిటర్ జనరల్‌కు పోయింది. అక్కడ పరిశీలనలో ఉంది కాబట్టి దాని గురించి ప్రస్తావించదలచలేదు. అది కంట్రోలర్‌కు పోయిన సందర్భంగా దానిపై అభిప్రాయం చెప్పాలని మనవిచేస్తున్నాను. దానికి కారణాలు చెబుతున్నారు. నేను ఇంజనీర్‌ను కాను. మినిస్టరుగారు ఇంజనీరు కాబట్టి, ఎక్కువ అనుభవం ఉన్నవారు, ఆయనకు ప్రస్తుతం ఆ నాలెడ్జి ఎక్కువగా సాంపాదించుకున్నారు. సిలౌట్ లేకపోవడం వలన ఇది జరిగిందని చెబుతున్నారు. టెక్నికల్‌గా పరిశీలించి చేస్తామని అంటున్నారు. కల్యాణి డ్యాం కూడా జియోలాజికల్ వారి అను భవం దృష్టిలో పెట్టుకుని సరిగా నిర్మాణం చేసి ఉంటే బాగుండేదని నా అభిప్రాయం. సాంకేతిక లోపాల వలన కొట్టుకుని పోయిందని చెప్పేదానికంటే కాంట్రాక్టరు లోపం వలన ఏమన్నా జరిగిందా ? జరిగితే ఎవరు బాధ్యులౌతారు లాంటివి చూచి, కాంట్రాక్టరు ఏమన్నా చేయగలుగుతారా అనేది

కూడా గమనించాలి. మా వరంగల్ జిల్లాలో నయితే రామప్ప, పాకాల డ్యాంలు ఉంటే, పాకాల డ్యాం బ్లాస్టింగ్ వలన బీటలు వచ్చింది. చెరువులను కాపాడడానికి పోలీస్ విజిలింగ్ ఏర్పాటు చేసి, వారికి అప్పగించితే సరిపోతుంది. డ్యాం క్రింద ఎన్నో వేల ఎకరాలు సాగు అమతుంటుంది. బ్లాస్ట్ జరిగితే చాలా అన్యాయం జరిగితే అవకాశం ఉంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, పాలెంవాగు తెగిన రోజు ఆ పరిసర ప్రాంతాలలోనే ఉన్నాను. ఆ రోజు నాలుగవ తేదీ. ఎంతోమంది స్థానికులు సాయంత్రం నాలుగయిదు గంటల ప్రాంతంలో అక్కడ వర్షం పడుతున్న సందర్భంగా ఆ వాగు దగ్గరకు వచ్చి ఆ వాగు ఎంతవరకు నిండితే త్వరలో ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లు రాబోతున్నాయనీ, పంటలకు ఉపయోగపడు తుందనే ఆశతో చాలామంది వెళ్లి చూశారు. అదేరోజు సాయంత్రం 6 .00 గం. లకు కాంట్రా క్టరు వద్ద ఉన్న అధికారుల దృష్టికి, ప్రభుత్వాధికారుల దృష్టికి, ప్రభుత్వానికి అప్పుడు ఉన్న పరిస్థితిని తెలియజేయడం జరిగింది.

ఉ.12,20

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు స్టేట్మెంట్ ఇచ్చినప్పుడు మీరు లేరు. కనీసం చదివారా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: నేను అక్కడికి వెళ్లి చూసాను. నాణ్యతా లోపంతో కట్టారు. కట్ట తెగపోతోందని దయచేసి చర్యలు తీసుకోండని చెబితే కనీసం మానవతా దృష్టి కూడా లేకుండా అక్కడున్న అధికారులు, కాంట్రాక్టర్కి చెందిన సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకుండా హుటాహుటిన ఖాళీ చేసి వెళ్లారు. అదృష్టంకొద్దీ ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ, పోలీసు సిబ్బంది వారు ఆ ప్రాజెక్ట్ని నిరంతరం పరిశీలన చేస్తూ గంటగంటకూ మధ్య రాత్రి నాడు దాదాపు 10 గ్రామాలను అక్కడ ఖాళీ చేయించి ప్రక్కన తీసుకువచ్చారు. వారు తీసుకుని వచ్చిన తరువాత తెల్లవారు 4 గంటలకు తెగిన గండి వల్ల 10 గ్రామాల ప్రజలు రక్షింపబడ్డారు. పొరపాటున వారు వదిలి ఉంటే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం ఒక మాయని మచ్చగా మిగిలి ఉండేది. కేవలం కాంట్రాక్టర్ తప్పుడు పనుల వల్ల నాణ్యతా లోపం వల్ల, టెక్నికల్గా అతను తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అత్యంత బాధాకరమైన సంఘటనగా ఖమ్మం జిల్లాలో జలయజ్ఞం చరిత్రలో మాయని మచ్చగా ఇది మిగిలిపోయింది. ఈ సంవత్సరం ఈ ప్రాజెక్ట్ నుండి తప్పనిసరిగా నీరు రావాలని, గత నెలలోనే ముఖ్యమంత్రిగారితో ప్రారంభించబడి అక్కడున్న రైతాంగానికి నీరు అందించాలనే లక్ష్యంతో పూర్తి చేసారు. ఇ.పి.సి., ప్రాజెక్ట్ వల్ల ప్రభుత్వానికి పెద్దగా నష్టం జరుగదని ఈ ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదని పూర్తి అయి ప్రభుత్వానికి అప్పచెప్పేవరకూ కాంట్రాక్టర్ది బాధ్యత కాబట్టి ప్రభుత్వానికి పెద్ద నష్టం లేదని అనుకోవచ్చు కానీ అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగం అంతా ఈ సంవత్సరం నుండి ఆ ప్రాజెక్ట్ ద్వారా నీరు పారితే పంటలను పండించుకోవాలనే ఆశతో ప్రభుత్వం చేస్తున్న జలయజ్ఞంతో కలలు కంటున్నారు. ఒక సంవత్సర కాలం వెనుకకు పోయాము. ఇది చాలా తీరని నష్టంగా నేను భావిస్తున్నాను. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో దీనిని కట్టారు. కాబట్టి అది కూడా ప్రమాదకరమైన సంఘటగా భావిస్తున్నాను. దయచేసి ఈ విధంగా ప్రభుత్వ లక్ష్యాలను చిత్తశుద్ధిని తూట్లు పొడుస్తూ కాంట్రాక్టర్లు నిర్లక్ష్య వైఖరితో వ్యవహారిస్తున్నారు కాబట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. తమ ద్వారా ప్రభుత్వానికి, రిక్వెస్ట్ చేసేదేమిటంటే, తప్పకుండా ఈ కాంట్రాక్టర్ని, ఆ ప్రాజెక్ట్ని నిరంతరం పర్యవేక్షణ

చేయవలసిన అధికారులను ఇ.ఇ. నుండి సి.ఇ., వరకు పర్యవేక్షించే అధికార యంత్రాంగాన్ని, క్వాలిటి కంట్రోల్, అందరి మీద అవసరమయితే క్రిమినల్ చర్య పెట్టి కఠినమయిన చర్యలు తీసుకొని ప్రభుత్వానికి, ప్రజలకు మంచి పేరు తెచ్చుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః గౌరవనీయులు నాగేశ్వరరావు, చుక్కా రామయ్య, భట్టి విక్రమార్కగారు దీని మీద స్పందించి కొన్ని ప్రశ్నలతోబాటు సమాధానం ప్రభుత్వం నుండి రాబట్టడానికి వారి సూచనలు చేశారు. వారు చూసినది చెప్పారు. కాంట్రాక్టర్‌ది బాధ్యతఅని మాత్రం, డబ్బులు పే చేయలేదని మాట్లాడినంత మాత్రాన ప్రభుత్వం త న బాధ్యత నుండి తప్పించుకోలేదని గౌరవ పెద్దలకు మనవిచేస్తున్నాను. ఇది చాలా సీరియస్ విషయమనేది ప్రభుత్వం గమనించడంతోబాటు పునరావృత్తం కాకుండా చేయడానికి చేసే ప్రయత్నాలలో ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. ఆ దిశలో ఇండిపెండెంట్ కమిటి అపాయింట్ చేయడంలో ప్రయత్నం జరిగింది. ఇది బాధ్యతారాహిత్యం అనే ముందు నాణ్యత విషయంలోకానీ తెగిపోవడానికి దీనికి గల కారణాలను పూర్తి స్థాయిలో అన్వేషించిన తరువాత ఎవరు బాధ్యులనేది తప్పకుండా గుర్తించి చర్యలు తీసుకుంటామని మొదటే సమాధానంలో చెప్పాను. అందులో ఏ మాత్రమూ ఉపేక్షించేది లేదు. ప్రభుత్వానికి ఎవరి మీద చర్యలు తీసుకోకుండా ఉండే విషయం ఉండదని స్పష్టంగా చెబుతున్నాను. ఇక్కడ ఒక విషయం పరిశీలించాలి. ఇది దూర ప్రాంతమయిన ప్రాంతమని మొదట డిజైన్ ఏదయితే ఉందో గేటెడ్ స్పిల్‌వేని అమర్చి నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని రద్దు చేసి ఎర్త్‌బండ్ పూర్తిగా చేసి డిజైన్‌ని ప్రాజెక్ట్ ప్రారంభం ముందే ఇది నిర్ణయించిన తరువాత భూగర్భ శాఖకు సంబంధించిన నిపుణులు, డిజైన్లు చేసిన నిపవుణులు, వారు ఇచ్చిన సూచనల మేరకు ఈ నిర్మాణం కొనసాగించబడిందనే విషయం సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా నాణ్యత విషయంలో లోపం ఉందా, లేదా పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తరువాత తప్పకుండా ఎవరు బాధ్యులయితే వారి మీద చర్యలు తీసుకుంటే మాకు ఏ మాత్రమూ ఇబ్బంది లేదు.

శ్రీ పి. సుధాకరరెడ్డిః ప్రైమా ఫేసి టెక్నికాలిటీస్ ఓ.కె. దర్యాప్తు జరుగుతుంది. ఇంత మంది చెబుతున్నాము. అక్కడ తప్పు జరిగింది. వెంటనే చర్య తీసుకున్నామా? ఈ సభలో ఒక యాక్షన్ అంటూ ఎక్స్‌పెక్ట్ చేసాము. ఎందుకు పెట్టామంటే సభా సమయం చూసుకుని పెట్టాము. క్రైమ్ యొక్క సీరియస్‌నెస్ అటువంటివి వాస్తవానికి చట్టం అనుకూలిస్తే, ఎవరయినా తప్పు చేసి ఉంటే, వారిని అక్కడే ఉరి తీసి వారి విగ్రహాన్ని పెడితే రాష్ట్రం మొత్తం ఉదాహరణగా ఉంటుంది. తప్పు చేస్తే అటువంటిది జరుగుతుందని తెలుస్తుంది. కేసు యొక్క సీరియస్‌నెస్‌ని తీసుకోవాలి. తప్పకుండా చర్య తీసుకుంటారనే నమ్మకం నాకు ఉంది. కాలయాపన ఎందుకు? వారిని సస్పెన్షన్‌లో పెట్టమనండి. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టమనండి. తరువాత రికవరి చేయమనండి. అరెస్ట్ చేయమనండి. మనకు యాక్షన్ కావాలి. అరెస్ట్ చేయమనండి. ఫస్ట్ ఫేజ్‌లో ముందుగా చేయమనండి. యాక్షన్ ఇప్పటి వరకూ జరగలేదు. అదే గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః వారి డిమాండ్, ఆవేదన, కన్‌సర్న్ మేము అర్థం చేసుకున్నాము. ఈ మాట ఈ పూట కాదు. ఇంతకుముందు ప్రత్యక్షంగా నాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడారు. కానీ ప్రభుత్వం ఏ చర్య తీసుకోబోయేముందు అయినా నిర్ధారణ చేసే అవసరం ఉందని గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోయే అవకాశం, అవసరం ఉండదని స్పష్టంగా చెబుతున్నాను. ఇందులో కొన్ని లోపాలు నిపుణుల కమిటికి వెళతాయి. సాధారణంగా మనం నమ్ముకునే విషయాల మీద మన కంటి చూపుతో చూసే విషయాలకు తేడా ఉంది, కాబట్టి దీనిని పూర్తి స్థాయిలో

నిర్ధారించమని, నిపుణు లు చెప్పే విషయాలకు తేడా ఉంది కాబట్టి దీనిని పూర్తి స్థాయిలో నిర్ధారించమనీ, అది కూడా 30 రోజుల్లో ఈ రిపోర్ట్ ఇవ్వమని వీరిని కోరడం జరిగింది. రిపోర్ట్ ఇచ్చిన తరువాత తప్పకుండా చేస్తాము. ఇక్కడ కొన్ని సందర్భాలలో కొన్ని ప్రత్యేకతలు కనబడుతున్నాయి. మేము సమర్థించడానికి అసలేకాదని మొద లే చెబుతున్నాను. వీరు చూసింది వీరు చెప్పారు. నిపుణులు చూసింది నిపుణులు చెబుతున్నారు. నాకు రిపోర్ట్‌లో గత ప్రాజెక్ట్‌లో ఇక్కడ ఏమి కనిపించిందో తమ దృష్టికి తెస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే, 4.8.06న , 4.8.08న ఆ రోజు, ఈ రోజు రెండు రోజులు ఉదయం 6 గంటలకు అది కూడా ఎక్కడ లీకేజ్ అయి బ్రీచ్ అయిందో అక్కడే లీకేజ్‌అయి బ్రీచ్ కావడం ఒక ఇన్సిడెంటల్. గుండ్లవాగు రెండవది, ప్రక్కనే 20 కి.మీ దూరంలో గుండ్లవాగు ఖమ్మంలో ఉంది. 1977లో ప్రారంభించి 1979లో పూర్తి చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకూ 29 సంవత్సరాల కాలంలో పూర్తి స్థాయిలో నీటిని నింపుకునే అవకాశం రాలేదు. ఈ సంవత్సరం మాత్రమే నీటిని నిలుపుకొన్నది. ఒక ప్రాజెక్ట్ కట్టిన తరువాత 29 సంవత్సరాలు నీరు లీకేజ్ అయి కట్ట కొట్టుకుపోలేదు. క్రింద నుండి పోతున్నాయి. క్రింద మూడు కి.మీ.ల దూరంలో నీరు లీక్ అవుతోంది. ఆ నీటిని అడ్డుకోవడానికి ఈ కట్టలో ఏమి ప్రాబ్లమ్ ఉందో? భూగర్భంలో ఏమవుతుందోనని 29 సంవత్సరాల నుండి మూడు సార్లు నిపుణులు పోయిన తరువాత కూడా ఇది 110 మీటర్ల స్థాయి వరకూ ఈ ఊటలు ఆగిపోబడ్డాయి కానీ, 110 మీటర్ల నుండి 116 మీటర్ల వరకూ అంటే, ఈ రోజు వరకూ అరికట్టబడలేదు. నేను సమర్థించడానికి చెప్పడం లేదు. ఉన్న విషయాలను చెబుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్యః పాకాల చెఱువుకి కూడా ఒక ఊట ఉంది. అది నిపుణులకు కూడా కారణం దొరకలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః వారు చెప్పిన రెండు విషయాలు కన్‌ఫార్మ్ చేయాలి. రు.4 కోట్లు కాంట్రాక్టర్‌కు ఇచ్చినట్లు ఆడిటర్ జనరల్ రిపోర్ట్‌లో వ్రాసినట్లు సెలవిచ్చారు. ఇందులో వాస్తవం లేదు. ఒక రూపాయి కూడా కాంట్రాక్టర్‌కి ఇవ్వలేదు. ఇవ్వనంత మాత్రాన ఇవ్వలేదని చెప్పుకోవడానికి మేము ఉత్సాహంగా ఉన్న మాట కాదు. ఆడిటర్ జనరల్ లేకుంటే కాంట్రాక్టర్ పేమెంట్ ఎక్కడా లేదనే విషయం వారి దృష్టికి తెస్తున్నాను.

( పత్రికలలో వచ్చిందని శ్రీ చుక్కా రామయ్య అనసాగారు )

మా బాధ అంతా అదే. పత్రికలలో వచ్చినదంతా తీసుకొని మాట్లాడుతూ ఉంటే, మేము రోజూ సమాధానం చెప్పలేక ఇబ్బంది పడుతున్నాము. అదే వచ్చింది.

మ.12.30

శ్రీ చుక్కా రామయ్య : మాకు పత్రికలే ఆధారం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రభుత్వపరంగా అది వాస్తవం కాదని మీ దృష్టికి తెస్తున్నాను. మీ ఇన్ఫర్మేషను మీకు ఉండవచ్చు. కాదని అనడం లేదు. పత్రికలలో వచ్చే వార్తలకు సమాధానం చెప్పడానికే కొంత కాలయాపన జరుగుతోంది. అది గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వ రికార్డుల ప్రకారం చెప్పేదానిని స్వీకరించండి. దానిలో ఇప్పటికి కూడా లీకేజీలు ఉన్నాయి. అందుకే, 7 సార్లు సందర్శించి, 3 ఎక్స్‌పర్టు కమిటీలను వేసేక కూడా పూర్తి స్థాయిలో అరికట్టబడలేదు. ఇప్పుడు లీకవుతున్న నీటిని కూడా ప్రధాన కాలువ లోకి మళ్లించి, నీళ్లి స్తున్నాం తప్ప ఆ పని ఇప్పుడు చేయడం లేదు. అంతమాత్రాన ఇది భూగర్భ శాస్త్రానికి సంబంధించిందేనని

నేను ఇతమిద్ధంగా చెప్పలేదు. విచారణ జరిగేక బాధ్యులైన వారిపై మీరు చెప్పినట్లు ఎటువంటి అరమరికలూ లేకుండా చర్యలు తీసుకుంటాం. ఈ రోజు సాయంత్రం కూడా మీటింగు ఉంది.

మరొక విషయం. ఇటువంటి ప్రమాదాలు ఏర్పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మేజర్ ప్రాజెక్టులే కాకుండా మధ్య, చిన్న తరహా ప్రాజెక్టులకు కూడా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి అనుమతి తీసుకున్న తర్వాతనే ప్రాజెక్టు డిజైన్ గాని, నిర్మాణం గాని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దేశంలో చిన్న నీటి వనరులకు, మధ్య తరహా ప్రాజెక్టులకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి అనుమతి, సర్టిఫికేషను అవసరమని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మిగతా రాష్ట్రాలలో ఇది లేదు. ఎక్కడైనా వారికి అనుమానం వచ్చినపుడు మాత్రమే చూసేవారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాము. ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదు. త్వరలోనే ఈ కార్యక్రమంపై పూర్తి స్థాయి రిపోర్టు కూడా ఇస్తాము.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : గుండ్లవాగు ప్రాజెక్టు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో జరిగింది. ఓకే. దీని విషయంలో మాత్రం ప్రైమాఫేసీ ఎవిడెన్సు ఉంది. రూ.70 కోట్లు ప్రాజెక్టు డిజైన్ చేసినపుడు టెక్నికాలిటీస్, రిపోర్ట్సు ఉంటాయి. ఎట్టి పరిస్థితులలో కాంట్రాక్టరు మీద, ఇంజినీర్సు మీద యాక్షను తీసుకోవాలి. వారి నిర్లక్ష్యం కనిపిస్తోంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, శ్రీకృష్ణదేవరాయలు కాలంలో వేసిన మట్టి గట్టులు కూడా ఇప్పటికీ తెగ లేదు. మీ టైములో సిమెంటు కట్టలు తెగిపోతున్నాయి. కొంచెం జాగ్రత్తగా పరిశీలన చేయాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈవేళ సాయంత్రం 3 గంటలకు మీటింగు ఉంది. నిపుణులంతా కూర్చుంటున్నారు. వాళ్ల రిపోర్టు ఆధారంగా చర్యలు తప్పకుండా తీసుకుంటాము. ఆగస్టు 14వ తేదీన కమిటీ ఏర్పాటు చేశాము. 30 రోజుల లోపు రిపోర్టు ఇవ్వమన్నాం. రెండు సార్లు సమావేశమయ్యారు. వారికి కావలసిన సమాచారం అందించారు. రిపోర్టు వచ్చేక ఎవరినీ ఉపేక్షించకుండా తప్పనిసరిగా ఇంజినీర్లయినా, కాంట్రాక్టర్లు అయినా ఎవరైనా సరే వారి మీద చర్యలు తీసుకుంటాము. ఇది పునరావృతం కాకుండా ఉండటానికి సాంకేతిక పరమైన అంశాలను టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో పెడతామని సభ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ రెడ్డిగారి వెంకట రామారెడ్డి : జియోలాజికల్ సర్వే వారి క్లియరెన్సు లేకుండా రెవిన్యూ క్లియరెన్సు లేకుండా ప్రాజెక్టులు కట్టడం జరుగుతోందా? జరగదు.

MR.CHAIRMAN : Papers are deemed to have been laid on the Table of the House.

### సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the Amendments to the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Rules, 1992 issued in G.O. Ms .No. 46, Law © Department, Dt. 11.04.2008 as required under Section 24 (2) of the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund Act, 1992.

2. A copy of the 35th Annual Report of Andhra Pradesh State Trading Corporation Limited for the year 2004-2005, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

3. A copy of the 32nd Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2006-2007, as required under Section 619-A of the Indian Companies Act, 1956.,

MR. CHAIRMAN : Now tea-break for 15 minutes.

The House adjourned at 12.35 p.m.,for tea break for 15 minutes..

మ.12.50

( టీ విరామానంతరం సభ 12.58ని. లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

ప్రకటన

శాసన సభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లుల గురించి

MR.CHAIRMAN: I have received the following message from the Hon'ble Speaker, Legislative Assembly:

"In accordance with the Rule 123 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 28th August, 2008 and signed by me:

1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2008 (L.A. Bill No. 23 of 2008) (As passed by the A.P. Legislative Assembly)

2. The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2008 (L.A. Bill No. 24 of 2008) (As passed by the A.P. Legislative Assembly)

3. The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2008 (L.A. Bill No. 25 of 2008) (As passed by the A.P. Legislative Assembly)

Now Short Discussion on School Education, Scholarships and other Welfare measures.

**లఘు చర్చ**

**పాఠశాల విద్య, ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ చర్యల గురించి**

**(కొనసాగింపు)**

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, రెండు నిమిషాలు మాట్లాడతాను.

మ. 1.00

ఈ రోజు చాలా విషయాలు మాట్లాడాలి చాలా మంది డ్రాపౌట్స్ వున్నారు. ఒకటవ తరగతిలో 100 మంది ప్రవేశిస్తే 10 వ తరగతి చేరేసరికి 37 మంది మాత్రమే అక్కడికి రీచ్ కాగలుగుతున్నారు. మరియు పాఠశాలల మరమ్మత్తు, అధ్యాపకుల నియామకం, సర్వ శిక్షా అభియాన్‌లో విద్యా వాలంటీర్సును నియమించవలసిన అవసరం చాలా సమస్యలు ఉన్నాయి. వాటినన్నింటినీ పరిష్కరించే దిశలో ప్రభుత్వం పయనిస్తున్నది, మౌలికమైన ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేస్తున్నది. అయితే,ప్రధానమైన విషయమేమిటంటే ఉపాధ్యాయుల పాత్ర. నేను రెండే రెండు విషయాలను గురించి మాట్లాడతాను.

అధ్యాపకుల మీద చాలా బరువు బాధ్యతలు వున్నాయి. ఈ దేశానికి ఉపయోగపడేటువంటి పౌరులను, మేధావులను విజ్ఞానవంతులను తయారు చేసేటువంటి బాధ్యత అధ్యాపకుల మీద వుందని నేను ఈ సభకు మనవి చేస్తున్నాను. ఇక్కడున్న వారంతా కూడా మేధావులు, విజ్ఞాన వంతులు, గొప్ప వారని నేను అభిప్రాయ పడుతున్నాను. మేం అందరం ఇక్కడ వున్నటువంటి వారు మీతో సహా మూడూ బై నాలుగు వంతులు వీధి బడులలో ఇసుకలో కూర్చుని ఓనమాలు రుద్దబెట్టించుకుని ఈ స్థాయికి వచ్చినటువంటి వారం అన్న విషయం నిర్వివాదాంశమైనది. అటువంటి పరిస్థితులలో అధ్యాపకులు పోషించవలసిన పాత్ర చాలా ఎక్కువగా వుంది అధ్యక్షా.

ఇక్కడ నేను ఒక చిన్న ఉదాహరణ మాత్రమే ఇస్తాను. నేను మహా కవి సరస్వతీ పుత్ర, పద్మశ్రీ డాక్టరు పుట్టపర్తి నారాయణా చార్యుల వారి శిష్యుడను. అటువంటి అధ్యాపకులున్నప్పుడే మన వంటి విద్యార్థులు భవిష్యత్తులో తయారయ్యే అవకాశం వచ్చింది. నేను ఒక విషయం చెబుతాను. మా నారాయణా చార్యుల గారి గురించి తప్పకుండా ఇక్కడ చెప్పవలసిన అవసరం వుంది.

ఒకసారి మేం జిల్లేళ్లమూడి అమ్మవారి వద్దకు మా గురువు గారు నారాయణా చార్యుల గారితో వెళ్లడం జరిగింది. అమ్మవారు అప్పుడు ఆయనను ఈ విధంగా అడిగారు. నారాయణా చార్యులు గారూ , మీకు సొంత ఇల్లు వుందా అని అడిగారు. అప్పుడు వారు లేదమ్మా అని చెప్పారు. అయితే అప్పుడు అమ్మ వారు ' ' 'అయితే మీరు ఏం సంపాదించుకున్నట్లు?' అని వృద్ధాప్యంలో మీకెలాగు అని అంటే , మా గురువు గారు పైకి చూపించారు. మీరు సంపాదించుకున్న ఆస్తి ఏమిటి అంటే, వారు మా వైపు చూపించారు. ' నా ఆస్తి వీళ్లమ్మా, నేను వీళ్లను సంపాదించుకున్నాను అని ' చెప్పారు. అంటే ఆయన మాకు సరస్వతిని ప్రదానం చేశారు. మాకు విద్యను ప్రసాదించారు. విద్యా భిక్ష పెట్టారు. అలా విద్యా భిక్ష పెట్టే వారు అధ్యాపకులు. వాళ్లు ఖచ్చితంగా వున్నప్పుడు భావి పౌరులు మహోన్నత మైన స్థాయికి ఎదుగుతారని నా అభిప్రాయం నాలో వుందని తెలుపుతూ, ఒకే ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తాను. క్రమశిక్షణ, రసజ్ఞత అన్నది చాలా అవసరం . అది కేవలం అధ్యాపకుల దగ్గర నుంచి వస్తుంది. ఎలా అంటే , మీరు నన్ను షార్ట్ చేసుకోమన్నారు. అందువల్ల ఒకే ఒక పద్యం చెప్పి ముగిస్తాను.

5 వ తరగతిలో నేను చదువుకున్న పద్యం అది.

**' ' చదువది ఎంత గల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న ఆ చదువది**

నిరర్థకంబు గుణ సయుతులెవ్వరు మెచ్చరెచ్చటన్
పదునుగ మంచి కూర నలపాకము చేసిన నైన నందు నింపొదవెడు
యుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

అధ్యక్షా, ఎంత గొప్ప మేధావి అయినా, విద్యావంతుడు అయినా, ఎంత గొప్ప విజ్ఞాని అయినా, ఇంచుక రసజ్ఞత లోపిస్తే అంటే కొంచెం క్రమశికణ లోపిస్తే ఆ చదువంతా నిరర్థకమని ప్రాజ్ఞులు చెప్పారు. వినయం, విధేయత ,రసజ్ఞత లేనప్పుడు ఆ విద్య నిరర్థకమని ప్రాజ్ఞులు వక్కాణించారు కాబట్టి ఈ క్రమశిక్షణ విషయంలో కూడా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించాలని నేను అభ్యర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు విద్యా రంగాన్ని రాజశేఖర రెడ్డి గారు చాలా డబ్బు వెచ్చించి ఎవరూ ఊహించని విధంగా ముందుకు తీసుకు వెళుతున్న మాట వాస్తవం . అయితే అందులో ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు అనేకం వున్నాయి. ఒక కోటి 35 లక్షల మంది విద్యార్థులు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైయివేటు పాఠశాలలో చదువుకుంటున్నారు. సుమారు మూడున్నర లక్షల మంది ఉపాధ్యాయులు విద్యా వాలంటీర్సుతో సహా పని చేస్తున్నారు.

దీనిలో మనం హైయ్యర్ ఎడ్యుకేషన్ తీసుకుంటే చాలా డిగ్రీ కాలేజీలలో లెక్చరర్సు పోస్టులు ఖాళీ వున్నాయి. ప్రిన్సిపల్స్ పోస్టులు దాదాపు 90 శాతం ఖాళీలున్నాయి. ఒత్తిడి తీసుకువస్తే, మొన్న డిగ్రీ కాలేజీల లెక్చరర్సుకు పదోన్నతులు కల్పించి చాలా మటుకు ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది.

అలాగే జూనియర్ కాలేజీలలో జూనియర్ లెక్చరర్సు పోస్టులు చాలా ఖాళీలున్నాయి. సుమారు 4 వేల మంది స్కూలు అసిస్టెంట్సు దఫదఫాలుగా ప్రమోషన్ ద్వారా జూనియర్ కాలేజీలకు జూనియర్ లెక్చరర్సుగా వెళ్లవలసి వుంది. కాని ఏకీకృత సర్వీసు రూల్సు లేకపోవడం మూలంగా ఇంతవరకూ 3 సంవత్సరాల నుంచి ప్రమోషన్సు వర్తింప జేయడం లేదు. తద్వారా ఇక్కడ స్కూలు అసిస్టెంట్సుకు ప్రమోషన్సు రావడం లేదు. అక్కడ జూనియర్ కాలేజీల లెక్చరర్సు పోస్టులు భర్తీ కావడం లేదు. రెండు వైపులా నష్టం జరుగుతోందన్న విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను.

అలాగే చాలా కాలేజీలలో మౌలిక సదుపాయాలు కల్పించ వలసిన అవసరం ఎంతైనా వుంది. బెల్లంపల్లి జూనియర్ కాలేజీలో నేను స్వయంగా చూడటం జరిగింది. అక్కడ నీటి సరఫరా సరిగా లేకపోవడం మూలంగా మెయిన్టెనెన్సు సరిగా జరగడం లేదు.

ఈ రాష్ట్రంలో మహిళా టీచర్సు, లెక్చరర్సు పెద్ద సంఖ్యలో నియామకం జరుగుతోంది. మహిళలకు కాలేజీలలో, స్కూల్సులో టాయిలెట్సు వంటివి లేక చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోందనే విషయాన్ని నేను తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. తర్వాత ఏకీకృత సర్వీసులు కాకపోవడం వల్ల చాలా పోస్టులు భర్తీ చేయబడక పోవడంతో, ఈ రోజు విద్యారంగం తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. గౌ. ముఖ్యమంత్రి రాజ శేఖర రెడ్డి గారు , విద్యా మంత్రి దామోదరం రాజనరసింహ గారు విద్యా ప్రమాణాలను పెంచాలని ఎంతో ఉన్నతంగా కృషి చేయాలని తపన పడుతున్నప్పటికీ చాలా పోస్టులు ఇంకా భర్తీ కాకుండా మిగిలి వున్నాయి .

హెడ్మాస్టరు పోస్టులో , హెడ్మాస్టరు ఉండటం లేదు. ఎమ్.ఇ.ఓ పోస్టులో అతను ఉండటం లేదు. డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు పోస్టులో డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు ఉండటం లేదు. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసరు పోస్టులో డి ఇ ఓ పని చేయడం లేదు. చాలా వ్యత్యాసంగా నడుస్తున్నది. ఇది యథార్థమైన విషయం . చాలా వరకు అన్ని ఈ విధంగానే నడుస్తున్నాయి. దానికి కారణం ఏకీకృత సర్వీసు రూల్సు లేకపోవడమే కారణమని మీ దృష్టికి తెస్తున్నాను. 93 శాతం వున్న పంచాయతీ రాజ్ టీచర్సు, 7 శాతం వున్న గవర్నమెంటు టీచర్సు రాజ్యాంగంలో వున్న లొసుగులను ఉపయోగించుకుని విద్యా రంగాన్ని అతలాకుతలం చేస్తున్నది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్‌గా తీసుకుని ఏకీకృత సర్వీసు రూల్సు తీసుకు రావాలన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు స్కూల్సుకు బీదల పిల్లలు వస్తారు. మరి విద్యా రంగం బ్రతికి బట్ట కట్టాలంటే మన స్కూల్సులో చదువు బాగా సదుపాయాలు కల్పించబడాలి. డబ్బున్న వాళ్ల పిల్లలు కార్పొరేట్ స్కూల్సుకు, పబ్లిక్ స్కూల్సుకు, ప్రైవేటు స్కూల్సుకు రకరకాల స్కూల్సుకు వెళ్ల గలుగుతారు. ఈ జిల్లాపరిషత్తు, మండల పరిష్తతు స్కూల్సులో పేద ప్రజల పిల్లలే చదువుకునేందుకు రావడం జరుగుతుంది. మరి అక్కడ వారికి విద్యా బోధన సరిగా జరగాలంటే అన్ని టీచర్ పోస్టులు భర్తీ చేయబడి, అందరు టీచర్సు వుండాలి. అప్పుడే విద్య బాగా వారికి చెప్పడానికి , వారు చదువు కోవడానికి సాధ్యపడుతుంది. అలా జరగాలంటే మనకు ఏకీకృత సర్వీసు రూల్సు రావలసిన అవసరం వుంది. ముఖ్య మంత్రి గారు ఓ.ఎస్.డిగా వీర భద్ర రెడ్డి గారిని నియమించడం జరిగింది. ఆయనకు సర్వీసు రూల్సు చాలా బాగా తెలుసు. గతంలో కూడా వారు ఉపాధ్యాయ సంఘాలతో, టీచర్ ఎమ్మెల్సీలతో కలిసి , వారిని సంప్రదించి సర్వీసు రూల్సును రూపొందించడంలో కీలక పాత్ర వహించారు. ఈ మధ్యన వార్తా పత్రికలలో వారు రాజీనామా చేసినట్లుగా మేం చూడటం జరిగింది. విద్యా శాఖా కార్యదర్శిగారు ఆయన సేవలను వినియోగించుకో వలసిన అవసరం వుందని తమ దృష్టికి తెస్తున్నాను.

ముఖ్యంగా విద్యా శాఖ నుంచి ప్రమోషన్సు లేవని బాధ పడుతున్న హెడ్మాస్టర్సుకు ప్రమోషన్సు ఇవ్వకుండా డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు పోస్టులను డయట్ లెక్చరర్సుకు ఇవ్వడం , డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసరు పోస్టును సీనియర్ గెజిటెడ్ హెడ్మాస్టరుకు ఇవ్వకుండా , డయిట్ ప్రిన్సిపాల్సుకు ఇవ్వడం విద్యా ప్రమాణాలను దెబ్బతీసే విధంగా వుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. కాబట్టి ఖచ్చితంగా మొదటి సీనియారిటీలో వున్న సీనియర్ ప్రధాన ఉపాధ్యాయులకు డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరుగానో, డిఇఓగానో ఇస్తే చాలా బ్రహ్మాండంగా పని చేయడానికి అవకాశం వుంటుంది.

ఎ గ్రూపు , బి గ్రూపు అని సర్వీసు రూల్సులో డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు మాకు, అసిస్టెంటు డైరెక్టర్లు, డైరెక్టరేటులో (డిఇఓలో) క్లర్కులుగా పనిచేసే వారికి అని ఒక ఒప్పందం జరిగి ఆ విధంగా సర్వీసు రూల్సు వచ్చాయి. దానితో డయట్ లెక్చరెర్సుకు డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా రాకుండా, వారికి ప్రత్యేకంగా ఛానెల్ ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ కూడా, ఆ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ ఇంకా డయట్ లెక్చరర్సుగా, డయట్ ప్రిన్సిపాల్స్‌గా వారికి ప్రొమోషన్సు ఇస్తూ మెమో ఇవ్వడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఒక హెడ్మాస్టరు డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా గాని, ఒక డి.ఇ.ఓ గా గానీ ప్రమోషన్ ఇవ్వడానికి అవకాశం కల్పించబడటం లేదు. ఆ విధంగా వారిచ్చిన మెమోలో వుంది. ఆ విధంగా హెడ్మాస్టర్సుకు

ప్రమోషన్స్ రాక పోవడంతో వారు బాధపడడం జరుగుతోంది. కనీసం ఎఫ్.ఎ.సి గా కూడా పని చేయకుండా రిటైర్ అవుతున్నారనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

ను.1.10

ఇకపోతే, ముఖ్యంగా విద్యా వాలంటీర్లను, స్పెషల్ విద్యా వాలంటీర్లను రకరకాలుగా నోరు తిరగని, నోటితో చెప్పలేని పేర్లతో రక రకాలుగా అపాయింట్ చేస్తున్నాము. పార్ట్ టైం లెక్చరర్లని, కాంట్రాక్టు లెక్చరర్లని, రకరకాలుగా అపాయింట్ చేస్తున్నాము. అధ్యక్షా, వ్యాపారం ఎక్కడైనా చేయాలి గాని, విద్యలో వ్యాపారం చేయకూడదు. తక్కువ జీతం పెట్టి, ఎక్కువ శ్రమ తీసుకుందామనే ఆలోచన సరైంది కాదనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అర్హతగల టీచరు చదువు చెబితే, ఎన్నో రకాలుగా విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. సమాజం మంచిగా అవుతుంది. అర్హత లేని వాళ్లను తీసుకువచ్చి నువ్వు ఏదైనా పేరు పెట్టు, విద్యావాలంటీరను, స్పెషల్ విద్యా వాలంటీరను, కాంట్రాక్టు లెక్చరర్ అను , పార్ట్‌టైం లెక్చరర్ అను ఏదో రకంగా తీసుకువచ్చి, జీతం తక్కువ ఇచ్చి చదువు చెప్పిస్తే, పిల్లలకు న్యాయం జరగదనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇందులో చాలా మంది ఉపాధ్యాయుల యొక్క వేతనాలు, కేంద్ర ప్రభుత్వం పంపిస్తే, ఒక టీచరుకు ఇచ్చేలా పంపించిన జీతం, ఇద్దరు టీచర్లకు జీతాలిచ్చి సుమారు రు.372 వరకు మన ఖజానాలో వేసుకుంటున్నాం. ఇది వాస్తవమా కాదా అనేది ఒకసారి చెకప్ చేయించండి. కాబట్టి అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారా అయినా, రెగ్యులర్ టీచర్లను నియమించాలి . ఈ రోజు చాలా మంది మార్కెట్‌లో బి.ఇడి. చేసిన వాళ్లు వున్నారు. డి.ఎస్.సి.లో 54 వేల మంది ఉపాధ్యాయులను అపాయింట్ చేయడానికి పట్టుబట్టి విద్యాశాఖమంత్రి గారు కృషి చేస్తున్నారు. ఆర్థిక శాఖ ఒప్పుకోనప్పటికీ కూడా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నేను దాన్ని అభినందిస్తున్నాను. మరి ఈ విధంగా విద్యా వాలంటీర్లు, పార్ట్ టైమ్ లెక్చెరర్స్, కాంట్రాక్టు టీచర్లు, అప్రెంటిస్ టీచర్లు అనే విధానం తీసివేసి, వాళ్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. విద్యా రంగంలో సర్వసమస్యలకు మూలం, అప్రెంటిస్‌షిప్ విధానం. ఈ అప్రెంటిస్‌షిప్ విధానం అమలుచేయాలనే ఆలోచన ఎవరికొచ్చిందో గాని, మన విద్యా రంగాన్ని కుదిపేస్తోందనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఒక్కొక్క సమయంలో అపాయింట్ అయిన అప్రంటీస్ టీచర్లుకు ఒక్కొక్క రకమైన సమస్యలున్నాయి. సుమారు 1994 లో అపాయింట్ అయిన అప్రంటీస్ టీచర్లకు పాత పెన్షన్ విధానముంటుంది. 1998 లో అపాయింట్ అయిన అప్రంటీస్ టీచరుకు సర్వీసురూల్స్‌లో ఆయనకు స్థానముండదు. 2002-2003 లో అపాయింట్ అయిన అప్రంటీస్‌షిప్ టీచరుకు పాత పెన్షన్ విధానం వుండదు. ఆయన జీతములోనే డబ్బు కట్ చేసి, ఆయనకు పెన్షనిచ్చే విధానం. అంటే, అప్రంటీస్‌షిప్ విధానం అందరికీ అప్రంటీస్‌షిప్ విధానమే. కానీ, ఒక్కొక్క సంవత్సరంలో అపాయింట్ అయిన టీచరుకు ఒక్కొక్క రకమైన సమస్యలు సృష్టించడం వల్ల, విద్యారంగంలో ఈ రోజు సుమారు అప్రంటీస్ ద్వారా అపాయింట్ అయినవాళ్లు సుమారు రెండు లక్షల యాభై వేల మంది ఉపాధ్యాయులు, 1994 నుంచి విద్యారంగంలో అపాయింట్ అయిన వాళ్లు పెన్షన్లు లేక, ప్రమోషన్ రాక, రెగ్యులరైజేషన్ కాక, అనేక రకాలుగా ఇబ్బందిపడి వాళ్లు చదువు మీద, బోజనం మీద దృష్టిని నిమగ్నం చేయలేకపోతున్నారనే విషయాన్ని తమరి దృష్టికి

తీసుకువస్తున్నాము. దానివల్ల కేవలం విద్యాప్రమాణాలు తగ్గడమే కాదు. రానున్న సమాజానికి కూడా తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదముందనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాదు, మరి భాషాపండితులకు 330 జి.ఓ. ఇచ్చి, గ్రేడ్-1 అర్హతలు గ్రేడ్ -11 వాళ్లకు వుంటే, అప్‌గ్రేడ్ చేయమని ఇచ్చాము. దానిని మనం అమలు చేయడం లేదు. కోర్టులో వాళ్లు ఛాలెంజ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అవన్నీ ప్రక్కనపెట్టి ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ను గౌరవించవలసిందిగా కోరుతున్నాను. మరి ఎయిడెడ్ టీచర్లకు జీతాలు లేక, మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్లు లేక మూడు నెలలకు, నాలుగు నెలలకు జీతాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎన్నోసార్లు మాతో చెప్పారు. ఇచ్చే జీతం ప్రతినెలా మొదటి తేదీన ఇవ్వండయ్యా, మనకు ఏం ఇబ్బందున్నది, మనకేం మిగలాలని లేదు కదా, ఎందుకు ఈ విధంగా మీరు చేస్తున్నారు అని మా ముందే ఫైనాన్స్ వాళ్లకు చెప్పినా కూడా ఎయిడెడ్ టీచర్లుకు న్యాయం జరగడం లేదు. మూడు నెలలకు, నాలుగు నెలలకు జీతాలు వస్తున్నాయి. ఆర్థిక శాఖ ఒప్పుకుని, 010 ద్వారా జీతాలిచ్చే విధంగా, ఉత్తర్వులిస్తే ప్రతినెలా కచ్చితంగా జీతం రావడానికి అవకాశం వుంటుందనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రోజు సర్వశిక్షా అభియాన్ పథకానికి, రాజీవ్ విద్యా మిషన్ అని పేరు మార్చారు. చాలా చక్కగా వుంది. ఎందుకో మాకు అర్థం కావడం లేదు. అనవసరమైన ట్రైనింగ్‌లిచ్చి, ఇచ్చిన ట్రైనింగ్‌లే ఇచ్చి, టి.ఏ, డి.ఏలు ఇస్తున్నారు. టి.ఏ, డి.ఏ.లలో కూడా ముందిచ్చిన వాళ్లకు ఒకరకంగాను, తరువాత ఇచ్చిన వాళ్లకు ఒకరకంగాను ఇస్తున్నారు . చాలాచిన్న చిన్న సమస్యలకు పెద్ద ఎత్తున విద్యారంగం అతలాకుతలమౌతున్నదనే విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకొక విషయమేమంటే, సర్వశిక్షా అభియాన్‌లో, రాజీవ్ విద్యా మిషన్ అని ఏదైతే పెట్టారో, దాని ప్రాజెక్టు ఆఫీసర్లుగా ఇతర డిపార్టుమెంట్ల వాళ్లను పెట్టారు. సెరికల్చర్, వెటర్నరీ, అగ్రికల్చర్, రెవిన్యూ డిపార్టుమెంట్ల నుండి వచ్చిన వాళ్లు ఏం చేస్తారు? వాళ్లకు బోధన గురించి ఏం తెలుసు? బిఈడీ చేసారా? డిఈడీ చేసారా? వాళ్లకు ఏం విద్యార్హతలున్నాయని చెప్పి, వాళ్లను తీసుకువచ్చి జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్లగా పెడితే, టీచర్లకు ఎట్లా వాళ్లు బోధన నేర్పుతారు? టీచర్లను ఎట్లా వాళ్లు ఇన్‌స్పెక్షన్ చేస్తారు? టీచర్లకు ఎట్లా డబ్బులు మంజూరు చేస్తారు? మేము ఉపాధ్యాయ సంఘాల నాయకులుగా, ఎమ్మెల్సీలుగా అప్పుడున్నటువంటి విద్యాశాఖ మంత్రి గారిని కోరితే, ఇది లాస్ట్ ఈ ఎనిమిది మందిని దయచేసి ఒప్పుకోండి అన్నారు. ఆ రోజు సెక్రటరీ, డైరెక్టర్ అందరున్నారు. మీరు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇక వేరే డిపార్టుమెంట్ వాళ్లను అపాయింట్ చేయము అని చెప్పిన ప్రభుత్వం. మళ్లీ అదే కంటిన్యూషన్‌గా 14 మందిని ఇతర డిపార్ట్‌మెంట్ వాళ్లను అపాయింట్ చేసారు. ఎడ్యుకేషన్‌లో గొడ్డుపోయారా? మా దగ్గర అధికారులు లేరా? చదువుకున్న వారు లేరా? మరి, ఆ విధంగా ఇతర డిపార్టుమెంట్‌ల వాళ్లను తీసుకువచ్చి ప్రాజెక్టు ఆఫీసర్లుగా వేయడం అవమానకరమని మేము భావిస్తున్నాం. ఇప్పటికైనా సరే, దయచేసి వాళ్లను రీపాట్రియేట్ చేసి, డిపార్టుమెంట్ వాళ్లను ప్రాజెక్టు ఆఫీసర్లుగా చేస్తే, ఖచ్చితంగా రాజీవ్ విద్యామిషన్ చక్కబడుతుంది, అందులో అక్రమాలు జరగడానికి కూడా అవకాశం వుండదు.

ఈ రోజు వరకు అధ్యక్షా.. మీరు నమ్మితే నమ్మండి లేకపోతే లేదు... రాజీవ్ విద్యా మిషన్ గురించి ఒక్క చిన్న విమర్శ కూడా టీవీ ఇంటర్వ్యూల ద్వారా చెయ్యలేదు. ఏదన్నా డిపార్ట్‌మెంట్‌కు సబంధించిన సమస్య వుంటే సంబంధిత అధికారులతో లోపల మాట్లాడానే తప్ప, డిపార్టుమెంటు గురించి చెడుగా బయట మాట్లాడకూడదనే ఉద్దేశంతో, నేను ఇంతవరకు మాట్లాడలేదు. అయినా, ప్రాజెక్టు ఆఫీసర్లుగా ఇతర

డిపార్టుమెంట్ల నుంచి కుప్పలు కుప్పలుగా తీసుకువచ్చి అపాయింట్ చేస్తున్నారు. ఆ విధానం మార్చుకోవాల్సిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేకాదు, మధ్యాహ్న భోజన పథకం విషయంలో వంటశాలలు హెడ్‌మాస్టర్ రూము పక్కనే కొన్ని వుంటే, అటు నాలుగు గదులు, ఇటు రెండు గదుల మధ్యన వంటశాలలు వున్నాయి. చాలా పాఠశాలల్లో ఇదే వుందో లేదా చూడండి. కాబట్టి ఇప్పటికైనా సరే, వంటశాలలను ఒక మూలకు షెడ్‌వేయడమో, లేకపోతే ఇటుకలు పెట్టి రేకులు వేయడమో, లేకపోతే పర్మనెంట్‌గా రూము కట్టడమో జరిగితే బాగుంటుంది. ఎందుకంటే ఇది ఒక్కరోజుతో పొయ్యేది కాదు. సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి. మధ్యాహ్న భోజనం వల్ల ఒక్క సంవత్సరంలో సుమారు పది లక్షల మంది విద్యార్థుల హాజరుశాతం పెరిగిందంటే, మధ్యాహ్న భోజన పథకం ఎంతగా, విద్యార్థులనూ, తల్లిదండ్రులనూ ఆకర్షిస్తుందో దాని బట్టి తెలుస్తుందనేది తమరి ద్వారా అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకోసం, కచ్చితంగా పర్మినెంట్ బేసిస్ మీద వంటశాలకు గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మించాలని కోరుతున్నాము. అదేవిధంగా వంట చేసేవారిని కూడా పర్మినెంట్‌గా నియమిస్తే బాగుంటుందనే విషయాన్ని కూడా తమరి దృష్టికి తెస్తున్నాను.

అంతేకాదు డ్రాపౌట్స్ చాలా మంది ఉంటున్నారు. 100 మంది మొదటి తరగతిలో చేరితే, 10వ తరగతికి వచ్చేసరిగి 30 మంది పిల్లలు మాత్రమే పరీక్షలు రాస్తున్నారు. సుమారు 70 శాతం డ్రాపౌట్స్ ఉంటున్నారు. ఇంత శాతం ఎందుకు డ్రాపౌట్స్ ఉంటున్నారు? తల్లిదండ్రులను ఏవిధంగా ఎడ్యుకేట్ చేస్తున్నాము, అన్న విషయాలపై కచ్చితంగా చర్యలు చేపట్టాలి.

ఒక వైపు అందరికీ విద్య అంటున్నాము, మరోవైపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్కూల్స్ మూసేసి, 6,7 తరగతులను తీసేయాలని ఆదేశిస్తున్నాము. మనది మనమే కాంట్రరీ అవుతున్నాము. అందరికీ విద్య అన్నప్పుడు, ప్రతి గ్రామంలో స్కూల్ ఉండాలి. 6,7 తరగతులను రెండు కిలోమీటర్ల దూరంలో నుంచి తీసేస్తే, అక్కడ 6,7 తరగతులు చదివే పిల్లలు స్కూలు మానేసి, ఖచ్చితంగా పనులకు వెళ్లపోతారు, వారి తల్లిదండ్రులకు సహాయపడతారు. చైల్డ్ లేబర్‌గా మారతారు. ఈ విషయాన్ని, ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది.

సక్సెస్ స్కూల్స్‌ను మేము ఆహ్వానిస్తున్నాము. సిబియస్‌సి సిలబస్‌లో కూడా ఇంగ్లీషు మీడియాన్ని మొట్టమొదట మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని పిఆర్‌డి తరపున ప్రకటన చేశాము. ఈ రోజు కూడా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ కచ్చితంగా ఉండాల్సిందే, తల్లిదండ్రులు కోరుతున్నారు. దానికి ఆహ్వానం పలకాలని చెప్పి, మా సంఘం తరపున మేము కూడా సమర్థించి, ఆహ్వానించడం జరిగింది. ఇప్పటికి కూడా డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నిర్ణయం, శ్రీ సి.దామోదర రాజనరసింహ గారి నిర్ణయాన్ని మేము సమర్థిస్తున్నాము. సిబియస్‌సిలో ఏదైతే సెంట్రల్ సిలబస్ ఉందో, స్టేట్ సిలబస్‌ని కూడా అందులో ఉంచాలని మేము కోరుతున్నాము.

మ. 1. 20

రాష్ట్ర ప్రజల యొక్క సంస్కృతి సంప్రదాయాలు ఇక్కడున్న భౌగోళిక పరిస్థితులు ఈ రాష్ట్రంలో పుట్టినటువంటి పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉంది . కాబట్టి దయచేసి సెంట్రల్ సిలబస్‌ను గౌరవిస్తూనే

మన స్టేట్ సిలబస్‌ను కూడా ఇన్‌కార్పోరేట్ చేసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి ఆ పద్దతిలో కొంత అవకాశం ఇస్తే బ్రహ్మాండంగా ఆ స్కీం సక్సెస్ అవుతుందనే ఉద్దేశ్యాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను .

ఇక కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం అని చెప్పి ఇవ్వడం జరిగింది . దీన్ని సెకండ్ షిఫ్ట్‌లోనైనా అన్ని స్కూల్స్‌కు వర్తింపజేస్తే బాగుంటుంది. ఎందుకంటే కంప్యూటర్ ఉన్న స్కూల్ స్టూడెంటుకు కంప్యూటర్ లేని స్కూల్ స్టూడెంట్‌కు నాలెడ్జ్‌లో చాలా తేడా ఉంటుంది . కాబట్టి కంప్యూటర్ తప్పనిసరిగా అవసరం . అందువల్ల ఆ పద్దతిలో సెకండ్ షిఫ్ట్‌లో అయినా మిగతా స్కూల్స్‌కన్నింటికి వర్తింపజేస్తే రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం పేరు చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేస్తూ అడ్మినిస్ట్రేషన్ చాలా భారమైపోతోంది, ప్రతి జిల్లాకు ఇద్దరు DEO లను వేసి ఒక DEO ను అడ్మినిస్ట్రేషన్‌కు, మిగతా ఎడ్యుకేషన్ నడిపించే భాగాన్ని ఇంకొక DEO కు పెడితే బ్రహ్మాండమైన ఫలితాలు వస్తాయని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . రాజశేఖర్ రెడ్డి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు బడ్జెట్ పెట్టడం దాన్ని డెవలప్ చేస్తున్న దాంట్లో అతిశయోక్తి లేనే లేదు . ఇందులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేస్తే బ్రహ్మాండమైన ఫలితాలు వస్తాయని చెప్పి మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, ఈ సెషన్‌లో విద్య మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మరియు మిగిలిన సభ్యులందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. కొన్ని ముఖ్య విషయాలు మనం దృష్టిలో పెట్టుకోవాలి . ఈ రోజు ఉన్నంత సంక్షోభంలో విద్యా రంగం గత ఇరవై ఏళ్లుగా ఎప్పుడూ లేదనే విషయాన్ని సభ్యులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది . ఒక వైపున ఎక్కువ డబ్బు ఖర్చు పెడుతున్నారు, కొత్త కొత్త స్కీంలు పెడుతున్నారు అదే సమయంలో కార్పోరేట్ విద్య పెరుగుతుంది కాని గవర్నమెంటు విద్య సంక్షోభంలో ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే మన దేశంలో 2001 సెన్సస్ ప్రకారం లిట్రసీ యావరేజ్‌గా 60.47 ఉంది, మరి ఇతర రాష్ట్రాల కంటే మనం ఎందుకు తక్కువ ఉన్నాం అనేది ఈ సందర్భంగా గుర్తు పెట్టుకోవాలి . అలాగే మన రాష్ట్రంలో కూడా 13 జిల్లాలలో స్టేట్ యావరేజ్ కంటే తక్కువ ఉన్నాం . తెలంగాణలో ఆరు జిల్లాలు, ఆంధ్రలో ఏడు జిల్లాలు 60.47 కంటే కూడా తక్కువగా ఉన్నదనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి . దీనికి కారణం ఏమిటంటే బడ్జెట్ మాత్రం చూడటానికి ముచ్చటగా ఉంటుంది, ఖర్చు పెట్టేది మాత్రం చాలా తక్కువగా ఉంటుంది . గవర్నమెంటు ఇచ్చిన లెక్కల ప్రకారమే last year మనకు కేటాయించిన Plan Expenditure (Budget) లో Rs.1297 కోట్ల రూపాయలు ఎస్టిమేషన్ వేసి దాంట్లో ఖర్చు పెట్టిన దాంట్లో రూ.497 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు . అంటే చూపడానికి మాత్రం బడ్జెట్ ఎస్టిమేషన్‌లో చూపుతున్నారు, ఖర్చు మాత్రం తక్కువ పెడుతున్నారు, దీన్ని మీరు అర్థం చేసుకోవాలంటే రిటైర్ అయిన టీచర్లు వాళ్ల పోస్టులన్నీ Grant-in-Aid బడ్జెట్‌లో ఆమోదిస్తారు, విద్యా వాలంటీర్లను వేస్తే డబ్బు ఎంత ఆదా అవుతుందో మీరు అర్థం చేసుకోవచ్చు . 70,000 మంది విద్యా వాలంటీర్లను వేశారని అందరు ముచ్చట పడ్డారు, 70,000 విద్యా వాలంటరీ పోస్టులు రిటైర్ అయి ఖాళీగా ఉన్న టీచర్లను వేశారా లేక అదనంగా Late N.T Rama Rao గారు వేసినట్లుగా సెపరేట్‌గా వేశారా అని చూస్తే ఎన్ని రిటైర్ అయిన ఖాళీలు వేశారో D.S.C 2006 లో కలిపారు, D.S.C. - 2008 వస్తుంది, ఎందుకు ముహూర్తం పెట్టలేదో కాని రెగ్యులర్‌గా ప్రతి సంవత్సరం మే నెలలో D.S.C జరపాలని అంతకు ముందే నిర్ణయం జరిగింది . దాన్ని ఎప్పుడూ వాయిదా వేసుకుంటూ వస్తున్నారు . గవర్నమెంటుకు కమిట్‌మెంటు ఉన్నట్లైతే ఉన్న ఖాళీలనే ప్రకటించండి మళ్లీ ఎక్కువ ఖాళీలు ఉంటే తర్వాత చేసుకోవడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తూ ఇక drop-out విషయంలో ఎంత భయంకరంగా ఉందంటే SCలు 28.82 ప్రైమరీలో డ్రాప్ అవుట్ అయితే STలు 46%

డ్రాప్ అవుట్‌లు ఉన్నారు . ఓవర్ ఆల్‌గా చూసుకున్నా కూడా STలు 82% 10th పాస్ అయ్యేసరికి డ్రాప్ అవుతున్నారు.

మరి ఆశ్రమ పాఠశాలలు పెట్టామంటున్నారు, మేం చాలా చేశామంటున్నారు, స్కాలర్‌షిప్‌లు ఇచ్చామంటున్నారు. ఇంత డ్రాప్ అవుట్ రావడానికి ప్రధానమైన కారణం ఏమిటి అనేది మీరు గమనించవలసిన అవసరం ఉంది . ఈ రోజు మాకు ఇచ్చినటువంటి నోట్‌లో కొన్ని ముఖ్యమైన అంశాలు ఉన్నాయి . వాటిలో చాలా ముఖ్యమైనది Aided Educational Institutions సంబంధించిన ఒక మాట కూడా ఉపయోగించారు. మన రాష్ట్రంలో గవర్నమెంటు తర్వాత పంచాయత్‌రాజ్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంటు సేవలు చేస్తున్నప్పటికీ వాటికి రిక్రూట్‌మెంటు మన ద్వారానే జరిగింది, రూల్స్ మన ద్వారానే జరిగాయి, జీతం మనమే ఇస్తున్నాం, కాని 250 ఖాళీలు ఉన్నాయి . 2002 లో ఒకసారి అకస్మాత్తుగా బ్యాన్ పెట్టారు . బ్యాన్ పెట్టిన తర్వాత 2002 లో అనుమతి ఇచ్చారు . ఈ మధ్యలో 250 మంది అపాయింట్ అయితే వాళ్లకు ఇంత వరకు పర్మీషన్ ఇవ్వలేదు . ఎయిడెడ్ స్కూల్స్ ఒకప్పుడు గవర్నమెంటుతో సమానంగా సేవలు చేస్తే వాళ్ల సర్వీసును వాడుకోవాలంటే ఖాళీలను భర్తీ చేయడానికి పర్మీషన్ తీసుకుంటాం, ప్రమోషన్స్ ఇవ్వడానికి పర్మిషన్ తీసుకుంటాం అంటే ఎయిడెడ్ స్కూల్స్‌లో పిల్లలు ఎట్లా చేరుతారు . ఫీజులు మాత్రం వసూలు చేసి ఆ స్కూల్స్‌ను మారుస్తున్నారు . తమాషా ఏమిటంటే అధ్యక్షా ఇందులో 44 మందికి మాత్రమే ప్రత్యేకంగా మే నెలలో పర్మీషన్ ఇచ్చారు . 44 మంది ఏం పుణ్యం చేసుకున్నారు, ఈ 250 మంది ఏం పాపం చేశారు? ఒకటే విధానం పెట్టుకోవాలి . బ్యాన్‌కు ముందున్న వారిని అందరినీ రెగ్యులర్ చేస్తామంటే అందరినీ ఆమోదించు కాని పైరవీలు చేసుకునే వారికి ఒక రకంగా, పైరవీ లేనివారికి ఒక రకంగా డిస్క్రిమినేషన్ కరెక్ట్ కాదు . ఈ 250 మంది పది సంవత్సరాల క్రితం అపాయింట్ అయి వట్టిగనే పిల్లలకు చదువు చెబుతున్నారు . వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని చెప్పి నేను మిమ్మల్ని కోరుచున్నాను.

ఇకపోతే ఉమ్మడి సర్వీసెస్ ప్రస్తావన గురించి నోట్‌లో వివరణ చాలా చక్కగా ఇచ్చారు . ఉమ్మడి సర్వీస్ రూల్స్ లేకపోవడానికి ఎవరు కారణం? రెండు సంవత్సరాల నుంచి మన ప్రభుత్వం ప్రతిపాదన పొందుతుంది, తిరిగొస్తుంది, మళ్లీ పొందుతుంది మళ్లీ తిరిగొస్తుంది . వాళ్లు ఏం క్వొరీలు వేస్తున్నారో మొదటిసారే తెలిసినప్పుడు రిప్లై సరిగా ఉంటే ఇన్నిసార్లు ఎందుకు తిరిగి వస్తుందండీ . మంత్రిగారు మరియు మేము కలిసి ఒకసారి ఢిల్లీ వెళ్లాం, ముఖ్యమంత్రిగారు అయితే కనీసం ఇరవై సార్లు ఢిల్లీ వెళ్లి ఉంటారు, కేంద్ర మంత్రి శ్రీమతి పురంధేశ్వరి గారు కూడా ప్రధాన మంత్రి గారితో అనేక పర్యాయాలు చెప్పి ఉంటారు . దీనికంతటికీ ఒకటే కారణం - మనకు ఉండే అధికారులలో రెండు రకాల భావాలున్నాయి . వాళ్లకు ఉమ్మడి సర్వీసెస్ ఇష్టం లేదు కాని గవర్నమెంటు చెబుతుంది కనుక రిప్లై రాస్తున్నారు, శకుని పాత్ర వహిస్తున్నారు . సెంట్రల్ గవర్నమెంటుకు ఏం అనుమానాలు ఉన్నాయో ఆ అనుమానాలు కరెక్టుగా రాయకుండా కొంచెం మెలిక పెట్టి రాయడం , ఆ మెలికకు అనుగుణంగా వేరే వాళ్లు పైరవీ చేయడం వల్ల రావడం లేదు . ఇది రాష్ట్ర ప్రభుత్వానికి చాలెంజ్‌గా తీసుకోవలసిన అంశం, పరువు పోయే అంశం . కాబట్టి ఇప్పటికైనా విద్యా శాఖ మంత్రి గారు ఈ విషయమై చర్యలు చేపట్టాలి .

మిస్టర్ ఛైర్మన్: రామిరెడ్డి గారు ఈ విషయం నేను ఢిల్లీలో ఉన్నప్పుడు నా దృష్టికి కూడా వచ్చింది . సెంట్రల్ మినిస్టర్ పురంధేశ్వరి గారు కూడా మాట్లాడారు . మోహన్‌రెడ్డి గారు చెప్పారు అని చెప్పిన తర్వాత I have contacted the concerned Secretary also and I was told that the relevant file has gone to the highest office of the President of India.

శ్రీ దాచూరి రామిరెడ్డిః సార్, ఏకీకృత సర్వీసులకు సంబంధించిన ఫైల్ రాష్ట్రపతి దగ్గరికి వెళ్లినప్పుడు మేము మరియు చుక్కా రామయ్య గారు వెళ్లాం . అమ్మా కొంచెం తొందరగా చేయమని చెప్పాం , చేస్తామని చెప్పారు కాని ఆ ఫైల్ చూస్తే దాంట్లో అనేక రకాలైన లొసుగులు ఉన్నాయని గమనించి ఈ లొసుగులు సరిచేయమని పంపించారు . కనీసం ఇన్ని సార్లు తిరిగిన తర్వాత ఇప్పుడైనా ఆ లొసుగులు ఏమిటంటే ఒక పక్కనేమో పంచాయతీరాజ్ క్యాడర్‌ను లోకలైజ్ చేయడానికి పర్మీషన్ ఇవ్వమని ఒక దగ్గర రాస్తారు, ఇంకొక దగ్గర ఏం రాస్తారంటే అసలు లోకలైజేషన్‌ను రద్దు చేసి ఉమ్మడి క్యాడర్ చేయడానికి పర్మీషన్ ఇస్తారు. అసలు లోకల్ క్యాడర్‌ను రద్దు ఎట్లా చేస్తారు, క్వర్రీ ఎట్లా వేస్తారు ? అది పెద్ద కామన్‌సెన్సు పాయింట్ క్వర్రీ . మాకు ఆ ఫైల్ పంపించమనండి, ఏమేం తప్పులు ఉన్నాయో మేం చెబుతాం . ఇప్పటికైనా అడ్వకేట్ జనరల్ ఒపీనియన్, రిటైర్డ్ జడ్జి యొక్క ఒపీనియన్ తీసుకొని ప్రాపర్‌గా పంపిస్తే ఒక నెల రోజులలో పరిష్కారం అవుతుంది . మొత్తం ప్రైమరీ లెవల్‌లో ఉండే సంక్షోభం అంతా పోతుంది కాబట్టి ఎడ్యుకేషన్ మినిష్టర్ గారు సోమవారంనాడే మీటింగ్ పెట్టి అవసరమైతే లా డిపార్టుమెంటు ఒపీనియన్ తీసుకొని ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నాను .

ముఖ్యమైన విషయం విద్యా వాలంటీర్లకు సంబంధించి G.O.No.103 ఇచ్చారు, దాంట్లో staff pattern నిర్ణయించారు . నూరు మందికంటే తక్కువ ఉన్నటువంటి పిల్లలకు మినిమం ఇద్దరు సెకండరీ గ్రేడ్ టీచర్లు ఉండాలని నిర్ణయించారు . కాని మొన్న ఇచ్చినటువంటి విద్యా వాలంటీర్ల జి.ఓ లో నలభై మందికంటే తక్కువ ఉంటే ఒక టీచర్ కాని వాలంటీర్లు కావాలని అన్నారు . స్పష్టంగా staff pattern లో సెకండ్ గ్రేడ్ టీచర్లు కావాలంటే వీళ్లు మాత్రం విద్యా వాలంటీర్లైనా పరవా లేదు, సెకండ్ గ్రేడ్ టీచర్లు అయినా పరవాలేదు అనేది మీరు పెట్టుకున్న ప్రమాణాలకు విరుద్ధం . అధ్యక్షా, మీ జిల్లాలో కూడా మీరు చూసి ఉంటారు . 1985 తర్వాత upgrade అయినటువంటి జిల్లా పరిషత్ హైస్కూళ్లకు ఇంత వరకు Head Master పోస్టులు కాని staff pattern ప్రకారం సబ్జెక్ట్ టీచర్లు కాని నియమించలేదు . ఒక్క టీచర్‌తో స్కూల్ నడుస్తోంది, ఇద్దరు టీచర్లతో స్కూల్ నడుస్తోంది . విద్యా వాలంటీర్లను అక్టోబర్ నెలలో వేసి మార్చి నెలలో తీసి వేస్తారు . జిల్లా పరిషత్ స్కూళ్లలో ఎట్లా ప్రమాణాలు ఉంటాయి? అందువల్ల మీరు ఎంత డబ్బు ఖర్చు పెట్టినా లాభం లేదు . ఉదాహరణకు ఇప్పుడు రూ.20,000/- పెట్టి గేదెను కొంటాం, కాని రూ.3/- ఇచ్చి పలుగు కొనడానికి చాతకాకపోతే ఆ గేదె వేరే వాళ్లకు పాలు ఇచ్చి వస్తుంది . మనం ఇంత డబ్బు ఖర్చు పెట్టినా ప్రాపర్‌గా ఎక్కడ ఖర్చు పెట్టాలో అక్కడ ఖర్చు పెట్టకుండా చేసినందువల్ల మనకు అనుకున్న విధంగా results రాలేదు, లిట్రసీ పెరుగలేదు, ప్రైవేట్ మోజు పెరిగిపోతోంది . కాబట్టి ఇప్పటికైనా దయచేసి మొత్తం గవర్నమెంటు స్కూల్స్ అప్‌గ్రేడేషన్ జరిగితే staff pattern ప్రకారం అదనపు పోస్టులు ఇవ్వమని అడుగడం లేదు, staff pattern ప్రకారం ఇవ్వండి . CBSC సిలబస్ గురించి ఇంగ్లీష్ మీడియం కావాలని మోహన్‌రెడ్డి గారు చెప్పారు . ఆ విధానాన్ని చుక్కా రామయ్య గారు చెబుతారు . ఇంగ్లీష్ మీడియంకు వ్యతిరేకం కాదు కాని ప్రాపర్ ప్రిపరేషన్స్ లేకుండా హడావిడిగా అంత పెద్ద పని చేయడం వల్ల పెద్ద నష్టం వచ్చింది . ఇప్పటి వరకు 1100 మంది పిల్లలను చేరుస్తున్నారు . సెంట్రల్ గవర్నమెంటు ఈ రోజుకు కూడా CBSC success schools కు guidelines ఇవ్వలేదు .

మ. 1.30

గవర్నమెంటు స్కూల్ upgradation జరిగితే staff pattern ప్రకారం పోస్టులను ఇవ్వండి, అదనంగా మంజూరు చేయమని అడగడం లేదు. సి.బి.యస్.ఇ. గురించి శ్రీ బి. మోహన్ రెడ్డి గారు

మాట్లాడారు. ఇంగ్లీషు మీడియం కావాలని చెప్పారు. మా విధానాన్ని నిన్న పెద్దలు, శ్రీ చుక్కా రామయ్య గారు మాట్లాడారు. ఇంగ్లీషు మీడియంకు వ్యతిరేకంగా కాదు గాని, proper preparation లేకుండా తొందర, తొందరగా అంత పెద్ద పనిచేయడం వలన నష్టం వచ్చింది. ఇంత వరకు 1100 మంది పిల్లలను చేరుస్తున్నారు. Central Government ఈ రోజు వరకు కూడా సి.బి.యస్.ఇ. కి సంబంధించి సక్సెస్ స్కూళ్లకు గైడ్ లైన్స్ ఇవ్వలేదు. State Government ఈ రోజు వరకు కూడా సక్సెస్ స్కూళ్లకు గైడ్ లైన్స్ ఇవ్వలేదు. Executive Orders, phoneల ద్వారా, యస్.యం.యస్.ల ద్వారా పోతున్నాయి. నేను అడిగేదేమిటంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి గైడ్ లైన్స్ ప్రతిని సభ ముందు వుంచగలరా. నేను సమాచార హక్కు చట్టం ప్రకారం డిపార్టుమెంటు వారిని అడిగితే, వారు లేదని సమాధానం చెప్పారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా గైడ్ లైన్స్ ఇచ్చిందా అని అడిగితే సమాధానం లేదు. ఏమి గైడ్ లైన్స్ లేకుండా, ఓరల్‌గా ఇన్ని కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేషన్ ఎట్లా సాధ్యమౌతుందో ఆలోచించాల్సినటువంటి అవసరముంది. అన్నిటికంటే ముఖ్యమైన ఒక ప్రమాదకరమైన విషయమేమిటంటే ఒక రాష్ట్రంలో ఒకే సిలబస్ వుండాలి. ఒకే రాష్ట్రంలో రెండు సిలబస్‌లు వుండడం అంటూ వుండదు. సి.బి.యస్.ఇ. సిలబస్ బాగుంటే అన్ని రాష్ట్రాలలో సి.బి. యస్.ఇ.నే పెట్టాలి. లేదా సి.బి.యస్.ఇ. కాకుండా స్టేట్ సిలబస్ బాగుంటే అందరికి స్టేట్ సిలబస్‌నే పెట్టాలి. 50 ఏళ్ల నుంచి అద్భుతంగా వున్నటువంటి స్టేట్ సిలబస్‌ను మార్చడం ఏమి బాగోలేదు. స్టేట్ సిలబస్‌నందు కూడా ఇంగ్లీషు మీడియం పెట్టే అవకాశం వుంది. నారాయణ కోచింగ్, చైతన్య కోచింగ్ లాంటి విద్యా సంస్థలన్ని కూడా స్టేట్ సిలబస్ నందు విద్యా బోధన చేసి మంచి ర్యాంకులు సాధించగల్గుతున్నారని తెలియజేయుచున్నాను. పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు ఐ.ఐ.టి.లో కోచింగ్ స్టేట్ సిలబస్‌లోనే ఇస్తున్నారు. అందులో ఏమి ఇబ్బందులు వున్నాయో నాకర్థం కావడం లేదు. సి.బి.యస్.ఇ. సిలబస్‌లోనే విద్యా బోధన వుండాలనేది ఏమి లేదు. ఇంగ్లీషు మీడియం వేరు, సి.బి.యస్.ఇ. సిలబస్ వేరు. దాన్ని సభ్యులు గమనించవల్సినటువంటి అవసరముందని నేను కోరుతున్నాను. రేపు రాబోయే పరిస్థితి ఏమిటంటే, సి.బి.యస్.ఇ. సిలబస్ ద్వారా వాళ్లు హైస్కూల్‌లో వుంటారు. పదవ తరగతి చదివిన వాళ్లు ఇంటర్మీడియేట్‌కు పోతారు. అంటే అనివార్యంగా రెండు రకాలైన విధానాలు కొనసాగడానికి పద్ధతి వుంది. ఇది మంచి పద్ధతి కాదని తెలియజేయుచున్నాను. రాజకీయ నిర్ణయంతో ఏదో ఒకటి ఒకే విధానాన్ని కొనసాగించినట్లయితే బాగుంటుందని, తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం పెట్టండి గానీ, సి.బి.యస్.ఇ. సిలబస్‌ను ప్రవేశపెట్టి విద్యార్థులను ఇబ్బందుల పాలు చేయొద్దని చెప్పి ఈ సందర్భంగా నేను మీకు తెలియజేస్తూ, చివరగా ఈ విధానంలో 50 ఏళ్ల నాడు మనకున్నటువంటి డి.ఇ.ఓ. ల సంఖ్య, యం.ఇ.ఓ.ల సంఖ్య, అటు డైరెక్టరేట్ సంఖ్యలో మార్పు లేదు. స్కూళ్లు పెరిగాయి. విద్యార్థులు పెరిగారు. పరిపాలన సమస్యలు వచ్చినాయి. కావున దాని స్ట్రక్చర్‌ను పెంచాల్సినటువంటి అవసరం వుంది. యం.ఇ.ఓ. పోస్టు పెట్టారు, నాన్ టీచింగ్ సిబ్బంది లేరు. మండలంలో వాళ్లు ఏ విధంగా పనిచేస్తారు. హైస్కూళ్లను ఏర్పాటు చేశారు కానీ వాచ్‌మెన్ లేక స్కూళ్లల్లో దొంగతనాలు జరిగి ఫర్నిచర్,టి.వి.లు, కంప్యూటర్స్ దొంగిలించుకుని పోతున్నారు, తలుపులు, కిటికీలను పగులగొడుతున్నారు. మా గ్రామంలో వున్న స్కూలు నందు వాచ్ మెన్ లేకపోవడం కారణాన, దొంగతనాలు జరిగి స్కూలుకు సంబంధించిన ఆస్తినంతా దొంగిలించుకుని పోయారు. అందుకని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న స్కూళ్లను సక్రమంగా నడిపించినట్లయితే బాగుంటుంది. విద్య విధానంలో పునాది గట్టిగా వుంటే అంతా సవ్యంగా వుంటుంది. అందుకని ప్రైమరి ఎడ్యుకేషన్ ను గట్టి గాచేయాలని, అవసరమైతే ఈ డిబెట్ చాలకపోతే, ఇంకొకసారి డిబెట్ పెట్టుకోనైనా సరే ఆలోచించి, ఏమి చేస్తే విద్యా రంగం రాష్ట్రంలో బాగుపడుతుందనే దానిపై సమగ్రంగా పరిశీలించి మంచి చర్యలు తీసుకుని ప్రభుత్వం విద్యా రంగాన్ని బాగు చేయాలని చెప్పి నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, విద్యకు సంబంధించి రెండు విభాగాలుగా విభజించి నిన్న, ఈ రోజు సభ్యులు మాట్లాడడం జరిగింది. కొంత మంది ప్రతి నిధులు విద్యలో వున్నటువంటి స్టాఫ్ ఎవరైతే వున్నారో అక్కడ వున్నటువంటి పరిస్థితులపైన ఒక వైపు, ఉపాధ్యాయుల విషయాలపై మరొకవైపున మాట్లాడడం జరిగింది. రెండవ ప్రక్క పెద్దలు, శ్రీ చుక్కా రామయ్య గారు మాట్లాడుతూ అసలు విద్యా విధానంలో వున్నటువంటి లోపాలు, వాటిని ఏ రకంగా సరిచేసుకోవాలి, విద్య ఏ రకంగా జరగాలి, భవిష్యత్తు ఎట్లా వుండాలనేటటువంటి వాటిపై వారి అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది. ఈ రెండు విషయాలు రాష్ట్రానికి చాలా ఉపయోగకరం. అందులో ఎటువంటి అనుమానాలకు తావు లేదు. కానీ ఎంత చూసినా కూడా ఒక major constraint, దీన్ని మనం ఇటు విద్యకు గాని, ఆరోగ్యానికి గాని అంగీకరించాల్సినటువంటి అవసరముంది. మన రాష్ట్రానికి సంబంధించి ముఖ్యంగా మనం విద్యకు ఖర్చు పెట్టాల్సినంత ఖర్చు పెట్టలేక పోతున్నాం. దానికి గల కారణం ఏమంటే ఆర్థిక వనరులు మనకు కోరుకున్నంతగా లేకపోవడం వలన విద్యకు మనం ఖర్చు పెట్టలేకపోతున్నటువంటి పరిస్థితి. గౌరవ ముఖ్యమంత్రిగారికైనా సరే లేదా సంబంధిత మంత్రికైనా సరే న్యాయంగా చూస్తే ప్రభుత్వానికి భారీగా విద్యపై ఖర్చు పెట్టాలనే ఆలోచన వుంది. కానీ అది సాధ్యమయ్యే పరిస్థితి కాదు కాబట్టి వున్నదాన్ని సర్దుకుని ఏ రకంగా బెటర్ చేసుకోగల్గుతామనే దానిపై వారు ముందుకు వెళ్లుతున్నారు. దానిని నేను అభినందిస్తూ, ఈ సందర్భంగా సభకు రెండు, మూడు విషయాలను తెలియజేయాలని అనుకుంటున్నాను. ఈ మధ్య పాఠశాలల్లో ఇంగ్లీషు చెప్పాలని చెప్పారు. ఆ ఇంగ్లీషు గురించి నాకు చాలా అనుభవం వున్నది. చిన్న తనంలో నాకు ఇంగ్లీషు గ్రామర్ అసలు వచ్చేది కాదు. ఆ విషయంలో పంతులు గారు దెబ్బలు కూడా కొట్టేవారు. ఆ విషయాలను గుర్తుచేసుకున్నట్లయితే ఇప్పటికి కూడా ఒళ్లంత గగ్గురుపాటు కల్గుతుంది. కాబట్టి ఆ రకంగా కాకుండా, ఎంత వరకు ఇంగ్లీషు గ్రామర్ అవసరమో, మినిమమ్ ఇంగ్లీషు, గ్రామర్ వుంటే సరిపోతుంది. షేక్స్పియర్, మిల్టన్ లాంటి వాళ్లు ఉపయోగించే పెద్ద పెద్ద పదాలు వాడకుండా, చిన్న పదాలు వుండే గ్రామర్‌ను ఎలిమెంటరి స్కూళ్లల్లో, హైస్కూల్స్‌లో ఇంగ్లీషును accept చేసినట్లయితే దాని వల్ల ప్రయోజనం వుండి, వారి మీద వత్తిడి లేకుండా భవిష్యత్తును వారు తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగకరంగా వుంటుందని నేను సభకు మనవి చేస్తున్నాను. రెండవది స్కూళ్ల విషయానికి వస్తే, స్కూళ్లను ఒకచోటు నుండి మరొక చోటుకు మార్చడం, తక్కువ స్ట్రెంత్ వున్న చోటు నుండి స్ట్రెంత్ పెంచేందుకు వేరే చోటుకు తీసుకురావడం జరిగింది. గతంలో నాకున్న అనుభవాన్ని ఈ హౌస్ ముందుంచాలని అనుకుంటున్నాను. రెండు, మూడు సంవత్సరాలుగా ఒక దళితుడు అతని గ్రామంలో ప్రత్యేకంగా ఒక ఎలిమెంటరి స్కూలు వేరే కావాలని అడగడం జరిగింది. నాకసలు అర్థం కాలేదు. గ్రామంలో అతని ఇంటికి కేవలం వంద గజాల దూరంలో ఎలిమెంటరీ స్కూల్ వుంది. నేను దాన్ని అర్థం చేసుకోలేక పోయాను. అనుకోకుండా ఒకసారి ఏదో పనిమీద ఆ గ్రామానికి పోయి, అతని ఇంటిలో కూర్చున్నాను. కూర్చున్న సమయంలో మరల ఎలిమెంటరి స్కూల్ గురించి అతను మాట్లాడాడు. ఈ విషయాన్ని మంత్రి గారు కొంత పరిశీలన చేసుకోవల్సి వుందని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. ఆ దళితుడు చెప్పినటువంటి మాట ఏదైతే వుందో, నేను ఇన్ని సంవత్సరాల రాజకీయ అనుభవముండి, అతని ఇంటికి వెళ్లినా కూడా నాకు ఆ జ్ఞానం లేకుండా పోయింది. అతను చెప్పిన మాటలు ఏమిటంటే ఒక వంద గజాల దూరంలోనే ఎలిమెంటరీ స్కూల్ వున్న మాట నిజం. గ్రామంలో ఆ ఎలిమెంటరీ స్కూల్ ఒక్కటే వుంది. అందులో గ్రామంలోని చాలా పెద్ద కుటుంబీకులు విద్యను అభ్యసిస్తుంటారు. చాలా మంది పిల్లలు మంచిగా స్నానం చేసి, మంచి దుస్తులు వేసుకుని స్కూలుకు వస్తుంటారు. అనేక రకాల పుస్తకాలతో అన్ని హంగులతో స్కూలుకు వచ్చి బల్లపై కూర్చుంటారు. కానీ మా బిడ్డకు సరిగ్గా బట్టలు వుండవు. రోజు స్నానం చేయడు. లేకపోతే ఇంకో విధంగా పిల్లవాడు వుంటాడు. కానీ, అట్లాంటి వాడిని తీసుకెళ్లి ఆ స్కూల్‌లో ఆ కుటుంబీకుల మధ్య కూర్చొబెట్టడం

సాధ్యమయ్యే పనేనా అని, ఒక వేళ బలవంతంగా పిల్లవాడ్ని కూర్చొబెడితే, వాడు వెంటనే అక్కడ కూర్చోలేక ఇంటికి తిరుగుముఖం పడుతున్నాడని ఆతను చెప్పడం జరిగింది. దానికి గల కారణమేమిటంటే సామాజిక సమానత్వం (social equality) అక్కడ లేనందు వలన దాన్ని సాదించుకోవడానికి మనకు అనేక సంవత్సరాలు పడుతున్నందువల్ల అతను చెప్పినటువంటి మాట వలన నిజంగా ఆరోజు నాకు కళ్లు తెరిపించింది. దీన్ని ఏ రకంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో మేము కలెక్టరు గారి దృష్టికి తీసుకెళ్లగా, వారితో మాట్లాడుతూ, ఇది సాంఘీక సమస్య. లేకపోతే ఆది దళితవాడ, అక్కడ నివాసముండే సాలీలు వీరందరూ కూడా పిల్లలను చదువుకోవడానికి పంపే అవకాశం లేకుండా పోతుంది, వాళ్లు చదువులకు దూరమౌతున్నారని కోరి తగిన విధంగా మీరు ఏ విధంగానైనా సహాయం చేయాలని కోరగా, వారు ఎలిమెంటరీ స్కూలు కావాలి కదా అని అడగడం జరిగింది. ఎలిమెంటరీ స్కూల్ కొరకు మేమే స్థలమిచ్చి, షెడ్డు కూడా వేస్తామని కలెక్టరు గారితో చెప్పడం జరిగింది. స్థానిక దళితులే భూమిచ్చి, షెడ్డు వేసి, స్వయంగా వాళ్లే పాఠశాలను నిర్మించుకోవడం జరిగింది. అంటే ఇక్కడ మనం విద్యను ముందుకు తీసుకువెళ్లేటప్పుడు సమాజంలో వున్నటువంటి అసమానతలు ఏవైతే వున్నాయో ఇవి ప్రతి నిత్యం కొట్టినట్టు, తిట్టినట్టు కనబడుతూనే వున్నాయి. ముఖ్యంగా నాకు కొట్టినట్టు కనబడుతుంది.

మ . 1 . 40

ముఖ్యంగా నాకు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నది . ఇవి చెప్పడానికి అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నాను . ఈ విషయాలు చెప్పడానికి కూడా చేతులు వణుకుతుంటాయి . నన్ను చాలామంది మోసం చేశారు . ఇక్కడున్న ఉపాధ్యాయులు గవర్నమెంట్ స్కూల్స్ గురించి మాట్లాడారు . చుక్కా రామయ్యగారూ కూడా మాట్లాడారు . నాకు ఎటువంటి అభ్యంతరం లేదు . నేను ఒక విషయాన్ని వారి ముందుకు తేవలసిన అవసరం ఉంది . కాన్వెంట్స్‌కు సంబంధించి అసలు మీకు చెబితే కూడా నమ్మలేని సత్యాలు ఉన్నాయి . కొన్ని వేలమందిని స్కూల్స్‌లోనే ఉంచి చదివించుకుంటున్నారు . రు . 50 వేల నుండి రు . 1 లక్ష పైచిలుకు వరకు ఎసి కాన్వెంట్స్‌లో చదివించే దశ ఉన్నది . లేనివాడి పరిస్థితి ఏమిటి ? ఇక్కడ ఉపాధ్యాయ ప్రతినిధులు ఉన్నారు . వారు గవర్నమెంట్‌ను నిలదీస్తున్నారు . మాకు అభ్యంతరం లేదు . గవర్నమెంట్‌ను ఇంకా కావాలని అడగండి . ఈ కాన్వెంట్స్ ఏదయితే ప్రతి మండలానికి ఒకటి, ప్రతి టౌన్‌కు 20 నుండి 25 వరకు ఉన్నాయి . లక్షల ఎకరాల భూమి కాన్వెంట్స్‌కు పోతున్నది . వాటిలో అసలు ఏమి జరుగుతున్నదనే విషయం ఈ టీచర్ కౌన్సిలర్స్ చూశారా అని అడుగుతున్నాను . మిమ్ములను నిందించడానికి మాత్రం కాదు . ప్రతిచోట రిజర్వేషన్స్ కావాలని మీరు అతని మీద సోషల్ ఆబ్లిగేషన్ చేశారా ? వందల కోట్లు దండుకుని, ప్రకటనలకు రోజుకు లక్షల రూపాయలు ఇస్తూ, నెలల తరబడి ప్రకటనలు గుప్పించుతూనే ఉంటారు . టివిలలో యాడ్స్ వస్తుంటాయి . అటువంటి స్కూల్స్ వారు కనీసం 15, 20 శాతం వరకు పేదవాళ్లను కనీస పరిజ్ఞానం కలవారిని మీమీద బాధ్యత పెట్టుకుని, భోజనం పెట్టి, హాస్టలలో ఉంచి కనీసం 10 వ తరగతి వరకు చదివించే పరిస్థితి లేదా అని అడుగుతున్నాను . ఇది ఎమోషనల్ విషయం ఈ రాష్ట్రంలో 1 కోటి 35 లక్షల మంది పిల్లలు ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఉన్నారని చెబుతున్నారు . ఈ స్కూల్ అన్నీ కూడా రిజిస్టర్డ్ స్కూల్స్ అని చెబుతున్నారే, కానీ అక్కడ ఒక డ్రిల్ టీచరుగానీ, క్రాఫ్ట్స్ టీచరుగానీ ఉండరు . ఒకరు బెత్తం పుచ్చుకుని పౌల్ట్రీఫాంలో వాళ్ల పెట్టినట్లుగా పెట్టి , పరీక్షలు రాగానే , అసలు స్కూల్స్‌లో చేర్చుకునేప్పుడే,

గ్రామాలలో ఎవరికయితే మంచి మార్కులు వచ్చాయో తెలుసుకుని, అవి ఇంత పర్సంటేజ్ వచ్చాయని, ఆ లెక్కలు కూడా విచిత్రంగా ఉంటాయి, 100 లోపల ఫలానా ర్యాంకు వచ్చిందని పిచ్చి పిచ్చి రాతలు రాస్తుంటే, అవి చదువుతుంటే ఈ డబ్బు ఎక్కడనుండి వస్తుంది, ఏ సమాజం నుండి వస్తుంది, ఎవరిని దోచుకుంటున్నారు అని అడిగే అవకాశం ఏ రోజూ రాదా ? ఎవరినీ అడగలేమా ? ఒక లక్షమంది విద్యార్థులను వారు భరించి వారికి భవిష్యత్తు ఇవ్వలేరా అని అడుగుతున్నాను . నేను మోసపోయాను అనడానకి కారణం ఉంది . సిద్ధార్థ కరస్పాండెంట్ సుబ్బారావుగారు బ్రతికివుండే రోజులలో 1981 లో నేను మంత్రిగా వున్నపుడు జివో తేవాలని అడిగాను . సిద్ధార్థ కాన్వెంట్ వారు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కట్టుకుని, ఒక పేదవాడికి సీటు ఇవ్వడానికి సిద్ధంగా లేనపుడు, మీమీద గవర్నమెంట్ వారు జివో తెచ్చి 14, 20 శాతం పేద విద్యార్థులకు అవకాశం వచ్చే విధంగా ఆబ్లిగేషన్ ఎందుకు పెట్టకూడదు అని అడిగితే, అధ్యక్షా, దయచేసి నాకు కొంత అవకాశం ఇవ్వండి . కొంచెం అవకాశం ఇచ్చే బదులు అసలు ఇవ్వకపోయినా బాగుండేది . దయచేసి నేను చెప్పే విషయం వినండి . సుబ్బారావుగారిని అడిగితే, అపుడు భవనం వెంకట్రాంగారు ఉన్నపుడు చెప్పాడు . మీరు జివో రూపంలో రావద్దు . మా కాన్వెంట్స్ సంఘం వారందరం కలిసి ఒక పర్సంటేజ్ నిర్ణయం చేసి పేదవారికి అన్ని వసతులతో విద్యను చెబుతామని చెప్పడం జరిగింది . ఆ విషయం నేను ఎన్నిసార్లు గుర్తుచేసినప్పటికీ కూడా తప్పించుకుంటూ వచ్చారు . దీనిపై గవర్నమెంట్ ముందుకు రావలసిన అవసరం ఉంది . ప్రైవేటు కాన్వెంట్స్ మీద సోషల్ ఆబ్లిగేషన్ పెట్టకపోతే మరొక సమాజాన్ని దోచుకునే పరిస్థితి వస్తుంది . సంఘం రెండుగా చీలిపోయే పరిస్థితి వస్తుంది . ఇది కూడా విద్యద్వారానే వస్తుంది అని మనవిచేస్తున్నాను . విప్లవాలకు కారణాలు విద్యాలయాలే అవుతాయని మనవిచేస్తున్నాను . ఖచ్చితంగా ఈ కాన్వెంట్స్ ఇన్‌కంట్యాక్స్ కూడా కడుతున్నారా లేదా తెలియని పరిస్థితిలో వాళ్ల ఇచ్చే యాడ్స్ చూస్తుంటే భయంకరమైన సమాజం నిర్మాణం అవుతోంది . ఈ విషయంలో మంత్రిగారు ముందుకు రావలసిన అవసరం ఉంది . టైం లేదు కాబట్టి ఇంకా రెండు మూడు విషయాలు మనవిచేస్తున్నాను .

MR. CHAIRMAN: There are many speakers. There is no time also..

SRI PALADUGU VENKAT RAO : I am begging you Kindly bare with me.
14 మందికి మీరు ఎలాగూ ఇవ్వలేరు . ఇచ్చినవాడిని ఎందుకు పాడుచేస్తారు ?

మిస్టర్ ఛైర్మన్ ః అందరికీ అనుభవాలు ఉన్నాయి . మీరు సూచనలు చేయవచ్చు . We will consider them.

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అధ్యక్షా, ఇప్పుడు నా అనుభవం ఇంకొకరికి ఉందని నేను ఎట్లా అంటాను ? సార్, మీరు మినిస్టరు అనే పదంతో నా నోరు నొక్కేస్తున్నారు . అదెప్పుడో మాజీ ఐపోయింది . ఎప్పుడో పాతది ఐపోయింది . విడిచేసిన చొక్కా, దానిని గురించి ఆలోచించి మమ్ములను ఇబ్బందికి గురి చేయవద్దు . స్కూల్స్‌లో ఎన్విరాన్‌మెంట్ గురించి మాట్లాడుతున్నాను . బిడ్డ పుట్టిన తరువాత ఆ ఎన్విరాన్‌మెంట్ ఇస్తామని మనం మధ్యాహ్న భోజన పథకం పెడుతున్నాము . వారిని తెచ్చి స్కూల్స్‌లో చేర్పిస్తున్నాము . ఎన్విరానమెంట్ విషయంలో ప్రపంచ శాస్త్రజ్ఞులు చెప్పేది ఒకటే అది బిడ్డ పుట్టిన తరువాత ఇచ్చేది కాదు, వారిని తయారు చేసుకోడానికి పనికివచ్చేది కాదు . తల్లి

గర్భంలోనే ఎన్విరాన్‌మెంట్ ఉంది . అది బాగా ఉంటేనే బిడ్డ బయటకు వచ్చి ఆరోగ్యంగా ముందుకు రావడానికి అవకాశం ఉందని చెప్పి, మధ్యాహ్న భోజనపథకం ఏదయితే పెడుతున్నారో, మిగిలిన ఐసిడిఎస్ కార్యక్రమాలు ఏదయితే ఉన్నాయో దానిని మ్యాచ్ చేసుకుని, ఆ పేదవారి బిడ్డలు ఎవరైతే ఉన్నారో వారు మన చేతుల్లోకి వచ్చేట్లు, వారిని మళ్లీ స్కూల్స్‌కు తీసుకుని వెళ్లేట్లు మన దగ్గర రివల్యూషనరీ కార్యక్రమం మన దగ్గర లేకపోతే, అనేక దేశాలను సవాలు చేసుకుని మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది . ఈ రకమైన పాసివ్ మార్గాలలో మీరు చేయలేరని హ్యూమన్ రిసోర్సెస్ సవాలు చేస్తుంది . పేద దేశాలు సవాలు చేస్తున్నాయి . విద్యలో మనం విప్లవాత్మకమైన మార్పులు చేయలేకపోతే, మనం మ్యాన్‌డేటరీగా చేయలేకపోతే లిటరసీ లేకుండా డెమొక్రసీ అనేది అంధత్వం వంటిది . అందుకే మనవిచేస్తున్నాను . అనేక విషయాలు చెప్పాల్సి ఉన్నాకూడా మీ మాటకోసం కూర్చుంటున్నాను .

శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఎడ్యుకేషన్ మీద గత బడ్జెట్ సమావేశాలలో కూడా చర్చించడం జరిగింది . ముఖ్యంగా చాలామంది సహచరులు మాట్లాడారు . ఇంతకుముందు వారిని నేను పాయింటవుట్ చేయడం కాదుగానీ ప్రభుత్వ విద్యారంగం గత 20 సవత్సరాలుగా రోజురోజుకు క్షీణిస్తున్న అంశాన్ని , నేటికి చాలా క్రిందిస్థాయి దశలోకి వెళ్లిందనే విషయం వాస్తవం . దీనిని అందరూ గ్రహించవలసి ఉంది . బడ్జెట్ మాత్రం విపరీతంగా ఇస్తున్నాము . అంటే కొఠారీ చెప్పినా యశ్‌పాల్ చెప్పినా వారు చెప్పిన అంశాలను మనం పరిగణనలోకి తీసుకోకపోయినా, మన గ్రంథాలయాలలో భద్రంగా వుంచినా, తగిన శాతం అంటే 6 శాతం కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రం నుండి 30 శాతం నిధులు విద్యకు కేటయించాలని అనేక సందర్భాలలో విద్యావేత్తలు చెప్పారు . అంత శాతం ఇవ్వలేకపోయినా కూడా మనకున్న వనరుల మేరకు బడ్జెట్ ఎలాట్ చేస్తున్నారు , అందుకు పాలకపక్షానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను .

ఎంత చదువులు చదివి ఎన్ని నేర్చినగాని హీనుడవగుణంబు మానలేడు ఆ హీనత్వాన్ని పోగొట్టేదే విద్య, ఆ హీనత్వం లేకుండా చేయగలిగేదే విద్య, అలాంటి విద్యకోసం మనం చేస్తున్న కృషిలో ప్రభుత్వపరంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం చేయాలి . ఉపాధ్యాయులు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు చేయాలి . తల్లిదండ్రులు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు చేయాలి, సమాజపరంగా చేయాల్సిన బాధ్యత సమాజం చేయాలి .

మ.1.50

ఎవరి పని వారు చేయకుండా ఇతరులను నిందించడం అనేది సభ్యత కాదని నా అభిప్రాయం. ఆ నేపథ్యంలో ప్రభుత్వం పాత్ర ప్రభుత్వం చేయాలి. ప్రభుత్వం పాత్రలో ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పినట్లు చాలా అంశాలు ఉన్నాయి. అవన్నీ ఇక్కడ నేను చదవదలచుకోలేదు. ఆ హీనత్వాన్ని పోగొట్టే విద్య కోసం మనందరం కృషి చేయాలి అందుకు ప్రభుత్వం ఆ వైపు ఆలోచించాలని కోరుతున్నాను. పుట్టపర్తి నారాయణరాజుగారి శిష్యులు షేక్ హుస్సేన్‌గారు ఒకమంచి విషయం చెప్పారు. హీన స్థితికి మారిన ఈ విద్యా వ్యవస్థను కాపాడడానికి మేధావులు అంతా ఆలోచన చేయాలి. '' సారపు ధర్మమునన్ విమల సత్యం, బొంకుచే పారము పొందలేక చెడబారినదైన వ్యవస్థ, దక్షులు ఎవ్వారు ఉపేక్ష చేసినా , మనందరం దక్షులమని అనుకొని

మనలను ఇక్కడకు పంపించారు. అది వారల చేతకుకాని , వారలకే నష్టం కలిగిస్తుందని, ధర్మ నిష్టారకమయ్యేను, సత్య శుభదాయకమయ్యేను, దైవముండడు. మరి ఆ దైవాన్ని నమ్మిన ప్రభుత్వం....

మిస్టర్ ఛైర్మన్: కడప జిల్లాలో ఇంత మంది పండితులున్నారని ఇప్పుడే తెలుస్తోంది. మాడుగుల నాగఫణి శర్మ,మొదలైనవారున్నారు...

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: తమరు కామెంట్ చేస్తున్నారు.

( అంతరాయం )

నేను కథలు చెప్పడం లేదు. కథలు వారుచెబుతున్నారు. మేము వాస్తవాలు చెబుతున్నాము. ఎయిడెడ్ వ్యవస్థలో చదువు చెప్పాము. జీత భత్యాలు నెల నెల రాని సమయంలో చదువు చెప్పాము. ఈరోజు నేను అడుగుతున్నది. ఎయిడెడ్ వ్యవస్థని ఏమిచేయదలచుకున్నారు? కాంగ్రెస్ ప్రభుత్వం గత 30 సంవత్సరాలు పరిపాలన చేసిన తరువాత, మరొక ప్రభుత్వం 15 సంవత్సరాలు పరిపాలన చేసిన తరువాత ఒక్కటే అడుగుతున్నాను. ఎయిడెడ్ వ్యవస్థకి కారకాలు ఎవరు? మనమే తగినంతగా ప్రభుత్వ పాఠశాలలను బీద, బడుగు వర్గాల ప్రజలకు అందించలేని స్థితిలో కొన్ని సంస్థలకు, కొన్ని వ్యక్తులకు ఎయిడెడ్ పాఠశాలలు పెట్టుకోమని గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చాము. ఇంతకుముందే పెద్దలు పాఠశాలల గురించి చెప్పడం జరిగింది. కాన్వెంట్ల పరిస్థితి ఎయిడెడ్ పాఠశాలల పరిస్థితి వేరు. 6,000 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఆక్ట్ పెట్టిన దాని మీద ఇప్పటివరకూ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దాని మీద ఆక్ట్ పెట్టినా, దాని మీద హైకోర్ట్ మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినా ప్రభుత్వం చెల్లించకపోవడం బాధాకరమైన విషయం. ఇప్పటికయినా ఎయిడెడ్ వ్యవస్థని బాగు చేయడం కోసం ఆ పోస్టులు భర్తీ చేస్తే అందులో బడుగు, బలహీనవర్గాలవారి బిడ్డలకి మంచి విద్యను అందించే అవకాశం ఉంది. ఉపాధ్యాయుల గురించి చాలా గొప్పగా చెబుతున్నాము. దీనిలో కూడా కొంత మంది సరిగ్గా చెప్పలేదని, సరిగ్గా బడికి వెళ్లలేదని ఇంగ్లీష్ భాష మీద వ్యామోహం ఉందని మాట్లాడవచ్చుకానీ, ఉపాధ్యాయ వృత్తిని కించపరచే విదంగా ఎప్పుడూ సమాజంలో చెప్పే అవసరం లేదు. వారిని మంచిగా మలచుకోవాలి. ఎప్పుడయినా పొరపాట్లు ఉండవచ్చు. ఉపాధ్యాయులను బాగా ఆలోచన చేయవలసినది, ఆచరించవలసినది, చిత్త శుద్ధితో చేయవలసినది ఏమిటంటే, తనకు తాను డ్యూటీ సరిగ్గా చేస్తే ఎదుటివారిని నిలదీసే మనస్తత్వాన్ని కలిగినవాడే, ఈరోజు విద్యార్థులను మంచి దేశ పౌరులుగా తయారుచేసె అవకాశం ఉంది. ఆ విధమయిన అభిప్రాయంతో ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధి కోసం మాట్లాడాలికానీ జీతభత్యాల కోసం మాట్లాడరాదు. జీతభత్యాలను ప్రధాన అంశంగా తీసుకొన్నప్పుడు మాత్రమే ఆత్మ ఘోషించే పరిస్థితి ఉంది కాబట్టి తప్పకుండా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు ఉపాధ్యాయ వృత్తిని గౌరవించి, మంచి సమాజానికి తోడ్పడాలి. మన ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయాలి ఉపాధ్యాయులను తప్పు పట్టడం కాదు. తప్పు ఉంటే సరిదిద్దే పద్ధతిలో ప్రభుత్వం కార్యాచరణాత్మక కార్యక్రమం తీసుకొనవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రితో అనేక సందర్భాల్లో సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల 3,000 మంది టీచర్స్‌కి ప్రమోషన్ లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఇలా మూడు లక్షల మంది టీచర్స్ ఆవేదనతో ఉన్నారని అంటే, ఆయన స్పందించారు. ఛైర్మన్‌గారూ స్పందించారు. విద్యా మంత్రిగారు స్పందిస్తున్నారు. ఇక్కడ వచ్చిన ఇబ్బంది తెలియదుకానీ, వారు వేసిన కొర్రీలు ఉన్నాయి. ఎన్ని సార్లు కేంద్ర ప్రభుత్వం కొర్రీలు వేస్తుందో? మళ్లీ రిప్లై, రిప్లై ప్రాపర్‌గా పంపకపోవడంవల్ల ఈ రోజు మళ్లీ కొర్రీస్‌తో ఫైల్ రావడం జరిగింది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. కానీ కొంత మంది దీనికి అనుకూలంగా లేరు. విద్యా శాఖ ఉన్నతాధికారులు దీనికి అనుకూలంగా లేరు. ఇది

వాస్తవం. కాబట్టి రామిరెడ్డిగారు ప్రస్తావించారు. విద్యా మంత్రి తక్షణం ఫైల్‌ని వారి వద్దకు తెప్పించుకొని ఎంఎల్‌సి.,లతో సమావేశం ఏర్పాటు చేసి అందులో లొసుగులు ఏమిటని చర్చించమనండి. పద్ధతి ప్రకారంగా ఫైల్ పంపిస్తే బాగా ఉంటుంది. ఫైల్ విద్యా మంత్రి సమక్షంలో పెట్టుకొని ఈ ఎంఎల్‌సిలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేసి మరొకసారి తిరిగి రాకుండా సర్వీస్ రూల్స్ సాధించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న విషయం ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రైవేట్ స్కూల్స్ గురించి చెప్పారు. చాలా మంచి పాయింట్. అక్కడ రిజర్వేషన్ సిస్టం పెట్టాలి. కట్టమంచి రామలింగారెడ్డిగారి పేరు అందరూ వినే ఉంటారు. ఎక్స్ ఎంఎల్‌సీగా వారు పని చేశారు. ఆయన ఒక మంచి విద్యావేత్తగా , అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు. స్కూల్స్ పెట్టారు. ఆంధ్ర యూనివర్సిటి వి.సిగా పని చేశారు. వారికి కూడా ఇవే సామాజిక అంశాలు ఎదురయ్యాయి. హరిజనుడు ఈ స్కూల్స్‌లో ఎలా చదువుకుంటారని కొందరు వాదించడం జరిగింది. అసలు విద్య ఉద్ధేశ్యం ఏమిటి? హరిజనులు, గిరిజనులుఅని రకరకాల పేర్లు ఎందుకు వచ్చాయి? విద్య అందరికి సమానం కాదా. పుట్టిన ప్రతీ వాడికి విద్య పొందే హక్కు కల్పించవలసిన అవసరం ఉంది. ఆ విధమయిన పద్ధతిలో తీర్చిదిద్దాలి. ఇన్ని రకాల పాఠశాలలు ఎందుకు? విద్యామంత్రిగారు ఒకటే ఆలోచించాలి. ప్రభుత్వ విద్య, ప్రైవేట్ విద్య ఎందుకు? ప్రభుత్వ విద్యలో అన్నీ వస్తాయి. ఎయిడెడ్, మున్సిపల్, ఆశ్రమ, రెసిడెన్షియల్, సక్సెస్ పాఠశాలలు, ప్రభుత్వం ద్వారా జీతభత్యాలు పొందేవారు ప్రభుత్వ విద్య కిందకు వస్తారు. ఆ విధమైన సిస్టం అడాప్ట్ చేయమనండి. ప్రైవేట్ జీతభత్యాలు ఇవ్వవలసిన అవసరం లేదు. కేవలం గుర్తింపు మాత్రమే ఇస్తాము. అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ మనకు ఉండాలి, ఆ పద్ధతిలో చేస్తే ఖచ్చితంగా ఈ సామాజిక అంశం చొప్పించి వారికి రికగ్నిషన్ ఇచ్చినప్పుడు ఈ పర్సంటేజ్ ప్రకారంగా విద్యార్థులను తప్పకుండా చేర్చుకోవాలని నిబంధన పెట్టాలి. అటువంటి అంశాలు మనం తీసుకురావలసి ఉంటుంది. పి.వి. నరసిరిహారావుగారిని ఈసందర్భంగా అనుకోవాలి. ఆయనకు నేను ఒక లేఖ అప్పుడు వ్రాసాను. ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి గురించి వ్రాయడం జరిగింది. పాఠశాలలలో, ఆశ్రమ పాఠశాలలో కాన్సెప్ట్ స్కూల్స్ గురించి మాట్లాడేటప్పుడు అక్కడ ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి ఎలా ఉందో ఒక్కసారి పరిశీలించాలని కోరుతున్నాను. ఇక్కడ 1:40, 1:55 అంటారు, టీచర్స్‌లేరు. సర్వ శిక్షా అభియాన్ సందర్భంగా, ఉత్తర్వు నెం:86 ఇచ్చి 40 మందికి ఒక టీచర్‌ని ఇవ్వమన్నారు. 40 మంది విద్యార్థులు ఉన్న ఎలిమెంటరీ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకూ 19 సబ్జక్ట్స్ చెప్పడానికి ఒక టీచర్ సరిపోతారా? దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను.

మ.2.00

19 సబ్జెక్ట్సు ఉన్నాయి. 1 నుంచి 5 వ తరగతి వరకు, ఒక్కొక్కసారి 5-6 మంది ఉన్నప్పటికీ. ఇద్దరు టీచర్సు సిస్టం తీసుకురండి. సింగిల్ టీచర్ సిస్టం ఎప్పుడో రద్దు చేశారు. ఇద్దరు టీచర్స్ సిస్టం తీసుకువస్తే ప్రాథమిక విద్యాభివృద్ధి అయ్యే అవకాశం ఉంటుంది. అతి భయంకరమైనది, గత నాలుగేళ్ల నుంచి నేను చూస్తున్నాను. ప్రభుత్వానికి తెలుసో తెలియదో నా దృష్టికి వచ్చింది కాబట్టి చెప్పాలి. సర్వశిక్షా అభియాన్ పేరును రాజీవ్ విద్యా మిషన్‌గా పేరు మార్చారు. 39,850 పోస్టులను సర్వశిక్షా అభియాన్ కింద నింపుకోడానికి కేంద్ర ప్రభుత్వం అను మతించింది, 75% గ్రాంటుతో. 25% గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం దానికి కలిపి పోస్టులు ఫిలప్ చేయాలి. నాలు గేళ్ల నుంచి పోస్టులు ఫిలప్ చేయలేదు. విద్యావాలంటీర్ల ద్వారా నడుపుతున్నారు. విద్యామంత్రి గారు ఆలో చించాలి. విద్యావాలంటీర్ల ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అనుకోవడం ఆచరణ సాధ్యం కాని విషయం. రెగ్యులర్ టీచర్ సిస్టంను ఎడాప్టు చేయాలని మనవి చేస్తున్నాను.

అప్రంటీస్ విధానం మీద విద్యా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ఒక అగ్రిమెంటు ఇచ్చారు ఉపాధ్యాయ సంఘాలకు. ఈ విధానమే తప్పు. దీనిని రద్దు చేస్తాం. వారికి 2 నోషనల్ ఇంక్రిమెంట్సు ఇస్తాము. వారిని రెగ్యులర్ పేస్కేల్సుపై అపాయింట్ చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఆ సమావేశంలో విద్యామంత్రి గారున్నారు. 2 నోషనల్ ఇంక్రిమెంట్సు ఇస్తాం అన్నదానిని పక్కన బెట్టి, ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ పెన్షన్ కలపమంటే, అధికారులు బాధ పడినా నేను ఏమీ అనుకోను గానీ, ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట, మా దగ్గర రికార్డు కూడా ఉంది, దానిని కూడా కాదని ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటుకు మాత్రం జీవో ఇచ్చి, పెన్షన్‌కు లేకుండా చేయడం వల్ల ఈ రోజు 2002-03 అప్రంటీస్ టీచర్సు ఎంత మనోవేదనకు గురయ్యారో. మోహనరెడ్డి గారు చెప్పారు. అప్రంటీస్ విధానం వల్ల విద్యా విలువలు పడిపోతున్నాయి. ఉపాధ్యాయుడు మానసికంగా, ఆర్థికంగా బాగున్నపుడు మాత్రమే మెరుగవుతాయన్న విషయం మనం గుర్తించాలి. అందువల్ల వారికి మనోవేదన, ఆర్థిక ఇబ్బంది కలిగించవద్దు.

స్కూల్సులో సౌకర్యాల గురించి కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేశారు. మానవతాదృక్పథంతో ఆలోచించాల్సింది, పిల్లల మీద బడ్జెట్ పెడుతున్నాం. ఎవరిమీద పెట్టుబడి పెడుతున్నాం? పిల్లల అభివృద్ధి కోసం పెడుతున్నాం. విద్యార్థులు భావి దేశ పౌరులు కనుక వారి మీద ఖర్చు చేస్తున్నాం గాని, దీనిని పెట్టుబడిగా చూడకూడదన్నది నా అభిప్రాయం. ఏదో ఫ్యాక్టరీ మీద పెట్టుబడి పెడితే లాభం వస్తుంది అనే ధోరణిలో చూడకూడదు.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, గవర్నమెంటుకేం తెలియదని మీరనుకుంటున్నారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అందరికీ అన్నీ తెలుసు అనుకోవడం నాకు నచ్చదు. సముద్రంలో నీటి చుక్క మనకు తెలిసింది అనుకోవాలి. మధ్యాహ్న భోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం 737 మండలాలకు సంబంధించి ఆర్థికంగా వెనుకబడిన మండలాల గురించి ఇచ్చారు. ముఖ్యమంత్రి గారికి నేరుగా మొర పెట్టుకున్నాం. 8వ తరగతి కాదు, 10వ తరగతి వరకూ పెట్టమన్నాం. ఇంతవరకూ అమలుకు నోచుకోలేదు. డ్రాపవుట్స్ నివారించడానికి మధ్యాహ్న భోజన పథకం ఇమీడియెట్‌గా ప్రారంభించాలి. ప్రైమ్ మినిస్టరు రాలేదు, కేంద్ర మంత్రి రాలేదు అని చెప్పడం మంచిది కాదు. ఆగస్టు 15 దాటి పోయింది. అక్టోబరు వస్తోంది. డ్రాపవుట్స్‌ను అరికట్టాలంటే ఖచ్చితంగా మధ్యాహ్న భోజన పథకం ఇమీడియెట్‌గా ప్రారంభించాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

MR.CHAIRMAN : I will not allow the mike.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి :(మైకు లేదు) హాస్టల్సులో బోగస్ ఎన్‌రోల్‌మెంటు జరుగుతోంది. బోగస్ ఎన్‌రోల్‌మెంటును అరికట్టవలసినదని మనవి చేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

MR.CHAIRMAN : We will continue it on Monday. Now the House is adjourned to meet again on Monday at 10.00 a.m.

Then the House adjourned .

The House was adjourned at 2.05 pm. to meet again at 10.00 A.M on Monday the 1st September, 2008.

-----ఫి